RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




హైదరాబాద్ | 15 నవంబర్ 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:140

# జూబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ హవా

## నవీన్ యాదవ్ ఘన విజయం



హైదరాబాద్, నవంబర్ 14, హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రెండో స్థానంలో నిలవగా.. బీజేపీ డిపాజిట్ కోల్పోయింది. కౌంటింగ్ ప్రారంభంలో హోరాహోరీ పోరు తప్పదని అనిపించిన.. రెండో రౌండ్ నుంచి పూర్తిగా కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా మారింది. బీఆర్ఎస్ బలంగా ఉన్న ప్రాంతాల్లో కూడా నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించి విజయం సాధించారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు గెలుపు సంబరాలు మె?దలుపెట్టాయి. హైదరాబాద్ జూబ్లీహిల్స్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరింది. ఉప ఎన్నికలో హస్తం పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించారు. నవీన్ యాదవ్‌కు 98,988 ఓట్లు రాగా.. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత 74259 ఓట్లతో రెండో స్థానంతో సరిపెట్టుకున్నారు. బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డి 17061 ఓట్లతో డిపాటిజ్ కోల్పోయారు. కౌంటింగ్ ప్రారంభంలో పోటీ అత్యంత హోరాహోరీగా సాగుతుందని అందరూ భావించినప్పటికీ.. రెండో రౌండ్ నుంచి ఫలితం అనూహ్యంగా కాంగ్రెస్ వైపు ఏకపక్షంగా మారింది. మొదట జరిగిన పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ కేవలం నాలుగు ఓట్ల స్వల్ప ఆధిక్యం మాత్రమే కనబరిచింది. కీలకమైన షేక్‌పేట్ ప్రాంతానికి సంబంధించిన తొలి ఈవీఎం కౌంటింగ్‌లో కూడా కాంగ్రెస్ ఆశించిన భారీ మెజార్టీ రాలేదు. దీంతో పోరు చివరి వరకు నువ్వా-నేనా అన్నట్లు కొనసాగుతుందని.. బీఆర్ఎస్ గట్టి పోటీ ఇస్తుందని భావించారు. అయితే.. రెండో రౌండ్ పూర్తి అయిన తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. తొలి రౌండ్‌లో 47 ఓట్ల స్వల్ప ఆధిక్యం కనబరిచిన నవీన్ యాదవ్.. ఆ తర్వాత ఏ రౌండ్‌లోనూ వెనుదిరిగి చూడలేదు. ప్రతి రౌండ్‌లోనూ దూసుకెళ్లిపోయారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ బలంగా ఉన్నా, ఎక్కువ ఓట్లు వస్తాయని అంచనా వేసిన ప్రాంతాల్లోనూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శించారు. దీంతో ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్‌కు మూడువేలకు పైగా ఓట్ల మెజార్టీ సాధిస్తూ వెళ్లారు. ఆరో రౌండ్‌లో మె?త్తం మెజార్టీ 15 వేలు దాటగా.. ఎనిమిదో రౌండ్‌కు మెజార్టీ 20 వేల మార్క్ క్రాస్ అయింది. దీంతో నవీన్ గెలుపు ఖాయమైంది. జూబ్లీహిల్స్ విజయంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. మంత్రులు, ఎమ్మెల్యేలు స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేశారు.

రౌండ్ల వారీగా ఫలితాలు..

మొదటి రౌండ్: నవీన్ యాదవ్ (కాంగ్రెస్): 8,911; మాగంటి సునీత (బీఆర్ఎస్) 8,864; దీపక్ రెడ్డి (బీజేపీ): 2167

రెండో రౌండ్: నవీన్ యాదవ్ 9,691; మాగంటి సునీత 8,609; దీపక్ రెడ్డి 3475

మూడో రౌండ్: నవీన్ యాదవ్ 11,082; మాగంటి సునీత 8,082; దీపక్ రెడ్డి: 3,475

నాలుగో రౌండ్: నవీన్ యాదవ్ 9,567; మాగంటి సునీత 6,020; దీపక్ రెడ్డి 1935

ఐదో రౌండ్: నవీన్ యాదవ్ 12,283; మాగంటి సునీత 8985; దీపక్ రెడ్డి: 1,273

ఆరో రౌండ్: నవీన్ యాదవ్ 9553; మాగంటి సునీత 6615; దీపక్ రెడ్డి: 1666

ఏడో రౌండ్: నవీన్ యాదవ్ 9939; మాగంటి సునీత 5939; దీపక్ రెడ్డి: 1688

ఎనిమిదో రౌండ్: నవీన్ యాదవ్ 9293; మాగంటి సునీత 7418; దీపక్ రెడ్డి: 2105

తొమ్మిదో రౌండ్: నవీన్ యాదవ్ 11793; మాగంటి సునీత 9544; దీపక్ రెడ్డి: 1688

పదో రౌండ్: నవీన్ యాదవ్ 7561; మాగంటి సునీత 6753; దీపక్ రెడ్డి: 713

తొమ్మిదో రౌండ్: కాంగ్రెస్ గెలుపు ఖాయం..!

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయానికి దగ్గరైంది. తొమ్మిదో రౌండ్‌లో 2,117 ఓట్ల మెజార్టీ సాధించింది. మె?త్తంగా తొమ్మిది రౌండ్లు పూర్తయ్యే సరికి.. 23, 162 ఓట్ల మెజార్టీ సాధించింది. మరో రౌండ్ మాత్రమే కౌంటింగ్ మిలిగి ఉండగా.. నవీన్ యాదవ్ విజయం ఖాయమైంది. దీంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాల్లో మునిగిపోయాయి. బాణాసంచా, స్వీట్లు పంచుకొని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఎనిమిదో రౌండ్: కాంగ్రెస్ పార్టీకి 20 వేలు దాటిన మెజార్టీ

ఎనిమిదో రౌండ్‌లో కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన ఆధిక్యాన్ని సంపాదించింది. ఈ రౌండ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ 1875 ఓట్ల మెజార్టీ సాధించారు. దీంతో మె?త్తం మెజార్టీ 20 వేల మార్క్ దాటింది. ప్రస్తుతం 21,495 ఓట్లతో నవీన్ లీడ్‌లో ఉండగా.. మరో రెండు రౌండ్ల కౌంటింగ్ మిగిలి ఉంది.

ఏడో రౌండ్: దూసుకెళ్తున్న నవీన్ యాదవ్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ దూసుకెళ్తున్నాడు. ఏడో రౌండ్‌లో భారీ మెజార్టీ సాధించారు. ఈ రౌండ్‌లో ఏకంగా 4 వేలకు పైగా మెజార్టీ సాధించారు. మె?త్తంగా ఏడు రౌండ్లు ముగిసే సరికి నవీన్ యాదవ్ 19 వేలకు పైగా మెజార్టీ సాధించారు.

ఓడిపోతామని మాకు ముందే తెలుసు: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు

జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కౌంటింగ్‌లో కాంగ్రెస్ విజయం వైపు దూసుకెళ్తుండగా.. బీఆర్ఎస్ రెండో స్థానంలో ఉంది. ఇక బీజేపీ పార్టీ దరదాపుల్లోనూ లేకుండా పోయింది. ఆరు రౌండ్ల కౌంటింగ్ పూర్తయ్యే సరికి డిపాజిట్ కూడా కష్టమనే స్థాయికి పడిపోయింది. ఈ నేపథ్యంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. తాము ఈ ఎన్నికల్లో గెలవమని ముందే తెలుసుననిఆయన వ్యాఖ్యానించారు. కేవలం తమ పార్టీ ప్రాతినిధ్యం వహించడానికే పోటీ చేసిందని, గెలుపు లక్ష్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ఇక ఓటమి ఖాయం కావటంతో అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి కౌంటింగ్ కేంద్రం నుంచి వెళ్లిపోయారు.

ఓట్ల లెక్కింపు ప్రారంభం

ఈవీఎం ఓట్ల లెక్కింపు ప్రారంమైంది. ముందుగా షేక్‌పేట్ డివిజన్ ఓట్ల లెక్కింపు కొనసాగుతోంది. ఒక్కో రౌండ్‌కు 30 నిమిషాలు పట్టే ఛాన్స్ ఉంది. ఇక పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కాంగ్రెస్ ఆధిక్యం సాధించగా...బీఆర్ఎస్ రెండో స్థానానికి పరిమితమైంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు 39 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతకు 36 ఓట్లు, బీజేపీ అభ్యర్థి దీపక్ రెడ్డికి 10 ఓట్లు వచ్చాయి.

పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కాంగ్రెస్ ఆధిక్యం

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితాల కౌంటింగ్ కొనసాగుతోంది. ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. మె?త్తం 109 పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు గాను 103 ఓట్లు పోలయ్యాయి. పోస్టల్ బ్యాలెట్ ఓట్లలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ముందంజలో ఉన్నారు.

ఇక ఇటీవల జరిగిన పోలింగ్ అనంతరం విడుదలైన ఎగ్జిట్ పోల్స్ అంచనాలు భిన్నంగా ఉన్నాయి. మెజార్టీ పోల్స్ కాంగ్రెస్ విజయాన్ని సూచిస్తుండగా.. మరికొన్ని బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపాయి. దీంతో రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా 2009లో ఏర్పడింది. 2009లో కాంగ్రెస్ నుంచి విష్ణువర్ధన్ రెడ్డి గెలుపొందగా, తెలంగాణ ఏర్పడిన తరువాత 2014 నుంచి మాగంటి గోపినాథ్ వరుసగా మూడుసార్లు విజయం సాధించారు. ఆయన మరణంతో అనివార్యమైంది ఈ ఉపఎన్నిక.ం

## కేసీఆర్ గురించి అందుకే మాట్లాడను: జూబ్లీహిల్స్ ఫలితంపై రేవంత్ రెడ్డి స్పందన

**ఈ గెలుపు తమ బాధ్యతను మరింతగా పెంచిందన్న రేవంత్ రెడ్డి**

**కేసీఆర్ రాజకీయాల్లో క్రియాశీలకంగా లేనందువల్ల ఆయన గురించి మాట్లాడబోనన్న రేవంత్**

**కేటీఆర్‌కు అహంకారం పోలేదని, హరీశ్ రావు అసహనం తగ్గించుకోవాలని సూచన**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ఫలితంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు తమ బాధ్యతను మరింతగా పెంచిందని అన్నారు. రెండేళ్లు పూర్తి చేసుకున్న తమ పాలనకు ప్రజలు ఆమోదం తెలిపారని పేర్కొన్నారు.

కేసీఆర్ క్రియాశీలకంగా లేరు

రాజకీయాల్లో కేసీఆర్ క్రియాశీలకంగా లేనందున తాను ఆయన గురించి మాట్లాడనని స్పష్టం చేశారు. ఆరోగ్యం అంతంత మాత్రంగా ఉన్న నాయకుడిని విమర్శించడం భావ్యం కాదని అన్నారు. అయితే కేటీఆర్‌కు అహంకారం పోలేదని, హరీశ్ రావు అసహనం తగ్గించుకోవాలని హితవు పలికారు.

వారి తీరు మారకుంటే ప్రజలు ఎలా అంగీకరిస్తారన్న విషయం అర్థం చేసుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలపై కూడా రేవంత్ రెడ్డి స్పందించారు. మంత్రుల అభిప్రాయాలను తీసుకుని స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.



జూబ్లీహీల్స్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన నవీన్‌కూమార్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు కేఎస్ ఆనంద్‌రావ్

ప్రజాబలం

15 నవంబర్ 2025 శనివారం

# మోడీకి తిరుగులేదు....

బీహార్ ఎన్నికలలో బీజేపీ కూటమి అధికారం దిశగా పయనిస్తుంది. నిజంగా అనేక రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీహార్ విజయం బీజేపీ కూటమికి ఇది మంచి బూస్ట్ ఇచ్చినట్లే. త్వరలోనే ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ మూడు రాష్ట్రాల్లోనూ పాజిటివ్ వేవ్ తో వెళ్లాలంటే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అలయన్స్ గెలవడం ముఖ్యం. అది సాధించినట్లయింది. ఏకపక్షంగా బీహార్ ఓటర్లు బీజేపీ కూటమికి పట్టం కట్టారు. అందుకే 243 అసెంబ్లీ నియోజకవర్గాలున్న బీహార్ అసెంబ్లీలో దాదాపు రెండు వందల అసెంబ్లీ స్థానాలకు దగ్గరగా బీజేపీ కూటమి వెళ్లడం అంటే వన్ సైడ్ అనే చెప్పాలి. అందుకే ఇది వన్ సైడ్ వార్ అని స్పష్టంగా చెప్పాలి. నిజానికి బీహార్ లో మోదీ, నితీష్ కుమార్ అంటే నమో కాంబినేషన్ బాగా వర్క్ అవుట్ అయింది. ఎన్డీఏ కూటమి ఇచ్చిన హామీలు కూడా బాగా పనిచేశాయి. నితీష్ కుమార్ కు ముఖ్యంగా మహిళల ఓట్లు అనుకూలంగా ఏకపక్షంగా పడినట్లు కనిపిస్తుంది. నితీష్ కుమార్ ప్రభుత్వం మద్యపాన నిషేధం అమలు చేయడంతో అనేక కుటుంబాలు ఆనందంగా ఉన్నాయి. అలాగే ఎన్నికల నోటిఫికేషన్ కు ముందు నితీష్ కుమార్ పది వేల రూపాయలు మహిళల ఖాతాల్లో జమ చేయడం కూడా కూటమికి కలిసి వచ్చింది. సీమాంచల్ లో ఆర్జేడీకి పట్టుంది. అలాంటి ప్రాంతంలోనూ బీజేపీ, జేడీయూలు గెలవడమంటే ప్రజలు ఇక ఎన్డీఏ కూటమికి తిరుగులేని విజయాన్ని అందించడానికి సిద్ధమయినట్లు కనిపించింది. ఇక ఎన్డీఏ కూటమి తొలి నుంచి ఒక పద్ధతి ప్రకారం వెళుతుంది. సీట్ల సర్దుబాటులోనూ ఎలాంటి అలకలు, ఇబ్బందులు లేకుండా చూసుకోగలిగింది. ముఖ్యమంత్రి అభ్యర్థిగా నితీష్ కుమార్ ను ప్రకటించింది. అదే సమయంలో అన్ని సామాజికవర్గాల నేతలను దగ్గరకు తీసుకుని ఓటర్లకు దగ్గరయ్యే ప్రయత్నం ఎన్డీఏ కూటమి చేసింది. ఇక పోల్ మేనేజ్ మెంట్ విషయంలో కానీ, ప్రచారంలో కానీ బీజేపీ కూటమి మహా ఘట్ బంధన్ కంటే ముందంజలో ఉంది. ఆర్జేడీ వస్తే అవినీతి హెచ్చుమీరిపోతుందన్న బీజేపీ అందులోనూ మోదీ పదే పదే చేసిన ప్రచారం ప్రజల్లోకి చొచ్చుకు వెళ్లింది. అన్నీ కలిసి బీజేపీ కూటమిని కలసి వచ్చినట్లే కనిపిస్తుంది. ఇక మోదీకి తిరుగులేదు. వరసగా ఒక్కొక్క రాష్ట్రంలో కాంగ్రెస్ ను దానికి మద్దతిచ్చే పార్టీలను ఖతం చేస్తూ పోతుంది, బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి అధికారం చేజిక్కించుకుంది. అయితే మహాకూటమికి ఈ ఎన్నికల్లో పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ ఎన్నికల్లో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించే అవకాశం ఉంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జాతీయ పార్టీలకు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలకు కొన్ని ముఖ్యమైన పాఠాలు నేర్పించాయి. భవిష్యత్తులో వీటిని విస్మరిస్తే ఏ పార్టీకైనా నష్టం వాటిల్లే అవకాశం ఉందని, ఇప్పుడు బిహార్‌లో మహాకూటమికి ఎదురైన పరిస్థితే వారికి రానుంది. ఓటర్లు ఇకపై పెద్ద, ఆకర్షణీయమైన నినాదాలకు ఓటు వేయరని రాజకీయ పార్టీలు అర్థం చేసుకోవాలి. వారికి వాస్తవికమైన, అమలు చేయగలిగే వాగ్దానాలు కావాలి. నేతల నుంచి విశ్వసనీయత కోరుకుంటున్నారు. మహాకూటమి నాయకుడు తేజస్వి యాదవ్ 'ప్రతి ఇంటికి ప్రభుత్వ ఉద్యోగం', 'మహిళలకు సంవత్సరానికి 30 వేల రూపాయలు' ఇస్తానని చేసిన వాగ్దానం అమలుకాదని రాష్ట్ర ఓటర్లు గుర్తించారు. ఈ వాగ్దానాలు అమలు సాధ్యం కానివి. ఈ వాగ్దానాలకు అయ్యే ఖర్చు బిహార్ బడ్జెట్‌తో సమానమని ప్రజలు గుర్తించారు. రాజకీయ పార్టీలు రాజ్యాంగబద్ధమైన, ఎన్నికలు నిర్వహించే సంస్థ అయిన ఈసీపై పదేపదే ప్రశ్నలు సంధించకూడదు. ఎన్నికల ప్రక్రియపై ఆరోపణలు చేయడం ప్రజలలో నమ్మకాన్ని పెంచడానికి బదులుగా ప్రతికూలతను కలిగిస్తుంది. మహాకూటమి నేతలు ఎన్నికల సమయంలో ప్రజల సమస్యలపై దృష్టిపెట్టడానికి బదులుగా ఈసీపై ఆరోపణలు చేశారు. కనుక విద్య, ఆరోగ్యం, ఉపాధి, మౌలిక సదుపాయాలు వంటి ప్రజా ప్రయోజన సమస్యలపై దృష్టి సారించే పార్టీలకు ప్రాధాన్యత ఇస్తామని బిహార్ ప్రజలు స్పష్టం చేశారు.ఎన్నికలకు ముందు ప్రజలను ఆకట్టుకునే పెద్ద ప్రకటనలు లేదా ఎన్నికల బహుమతులు (ఉచిత సౌకర్యాలు) ప్రకటించడం ఓట్లు రాబట్టేందుకు దోహదం చేస్తాయని నిరూపించాయి. ఈ ప్రకటనలు తరచుగా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజలకు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ఉపశమనం కలిగిస్తాయి. దాంతో ఓటర్లు ఆ పార్టీ వైపు మొగ్గు చూపుతారు. ఇది దీర్ఘకాలిక అభివృద్ధికి సరైనది కాకపోయినా, తమకు ఎంతో కొంత మేలు జరుగుతుందని ప్రజలు భావించడంతో ప్రయోజనం పొందవచ్చు. బిహార్ ఎన్నికలు, అంతకుముందు జరిగిన ఎన్నికలలో ఒక ముఖ్యమైన సామాజిక మార్పు కనిపిస్తోంది. మహిళలు ఇప్పుడు పెద్ద సంఖ్యలో ఓట్లు వేస్తున్నారు. ఈ ఎన్నికల్లో ఇది ఒక నిర్ణయాత్మకమైన సైలెంట్ ఓటింగ్ గా మారింది. ఈ ఎన్నికల్లో దాదాపు 71 శాతం మంది మహిళలు ఓటు హక్కును వినియోగించుకున్నారు. దాంతో రాజకీయ పార్టీలు మహిళల భద్రత, సాధికారత, మహిళల సమస్యలపై ఫోకస్ చేయాలి. మహిళల ప్రయోజనాలను కాపాడటంలో ఎవరు ముందుంటారో, ఆ పార్టీ విజయం సాధిస్తుంది. వారికి గొప్ప విజయం లభిస్తుంది.బిహార్ ఓటర్లు రాష్ట్రంలో, కేంద్రంలో ఒకే రాజకీయ పార్టీ లేదా కూటమి ప్రభుత్వం కావాలని కోరుకుంటున్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో వేర్వేరు పార్టీల ప్రభుత్వాలు ఉంటే వివాదాస్పద పరిస్థితులు ఏర్పడతాయి. రాష్ట్ర అభివృద్ధి పనులకు అవాంఛిత అడ్డంకులు ఏర్పడతాయని ప్రజలు భావించారు. అంటే డబుల్ ఇంజిన్ సర్కార్ పాలసీకి మొగ్గు చూపారు. అప్పుడే రాష్ట్రానికి నిధులు వచ్చి, స్థిరంగా పాలన సాగుతుందని చూపించారు.

# పొలం బాట పట్టిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

**రఘునాథపాలెం మండలం రజబ్ అలీ నగర్ లో పొలాలు సందర్శించిన మంత్రి తుమ్మల**

**పామాయిల్ సాగు చేయాలని రైతులకు సూచన**





**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాబలం)**పత్తి మొక్కజొన్న సాగుకు బదులు పామాయిల్ సాగుతో రైతులకు లాభాలు వస్తాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి రఘునాథపాలెం మండలంలో శుక్రవారం పర్యటన సందర్భంగామార్గమధ్యలో రజబ్ అలీ నగర్ గ్రామం లోని పొలాలను సందర్శించారు. బాణోత్ వీరన్న విజయ లకు చెందిన పొలం వద్దకు వెళ్లి ఏ పంట వేస్తున్నది, గతంలో ఎంత దిగుబడి వచ్చింది అడిగి తెలుసుకున్నారు పత్తి మొక్కజొన్నల పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి రైతులకు వివరించారు. మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు పొలం వద్ద ఆగి పామాయిల్ సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలం లాభాలు ఉంటాయని వివరించారు మొక్కలు, డ్రిప్ పరికరాలు, ఎరువులు సబ్సిడీ సాయం అందిస్తామని పామాయిల్ సాగు తో రైతులకు మహర్దశ పడుతుందని మంత్రి వెల్లడించారు. అకాలవర్షాలు, రాళ్ళవానలు, చీడపీడలు, కోతులు, అడవి పందులతో ఇబ్బందులు ఉండవని, మందులు, ఖర్చులు తక్కువని అన్నారు. మంచి డిమాండ్ ఉందని, పండిన పంట మార్కెటింగ్ కి ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. గ్రామాల్లో నేతలు, ఉద్యాన శాఖ అధికారులు పామాయిల్ సాగు ప్రోత్సహించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్ ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# ఈ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ కనీసం పదేళ్లు అధికారంలో కొనసాగడం తథ్యం

## టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్ నవంబర్ 14 జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి, సంక్షేమానికి పట్టం కట్టారని టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ఈ గెలుపుతో కాంగ్రెస్ పార్టీ కనీసం పదేళ్లు అధికారంలో కొనసాగడం తథ్యం మన్నారు.ఈ గెలుపు కష్టపడిన ప్రతి కార్యకర్తకు అంకితం అని.. అన్నారు. నిజామాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సమావేశం అయ్యారు. జూబ్లీహిల్స్ తీర్పుతో ప్రజలు బిఆర్ఎస్ కు సెలవు చెప్పారని, రాష్ట్రంలో బిఆర్ఎస్ కు చోటు లేదని మరోసారి రుజువైందని తెలియజేశారు. రానున్న రోజుల్లోనూ ప్రజల ఆంక్షాలకు అనుగుణంగా ప్రజాపాలన జరుగుతుందని, నవీన్ యాదవ్ ను గెలిపించిన ఘనత.. సిఎం, మంత్రులు, ప్రతి కాంగ్రెస్ కార్యకర్తది అని..కొనియాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వంద సీట్లు సాధించడం ఖయామని, కాంగ్రెస్ పార్టీ కనీసం పదేళ్లు అధికారంలో కొనసాగడం తథ్యం అని మహేష్ గౌడ్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పనితీరు పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని హర్షం వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డికి పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జూబ్లీహిల్స్ విజయం జిహెచ్ఎంసి ఎన్నికలకు నాంది అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ముందు నుండి పని చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ని అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన గోషామహల్ కాంగ్రెస్ నాయకులు

# జూబ్లీహిల్స్ ఫలితంపై రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**కాంగ్రెస్ తమ అభ్యర్థిని గెలిపించుకోవడానికి కృషి చేసిందన్న రాజాసింగ్**

**బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని ఆరోపణ**

**ఈ ఓటమిపై బీజేపీ నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్న**

**కాంగ్రెస్ నాయకులను చూసి బీజేపీ నాయకులు నేర్చుకోవాలని సూచన**

**కిషన్ రెడ్డి, సంజయ్, లక్ష్మణ్‌లు బీజేపీ భ్రష్టుపట్టిస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ స్పందించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఆయన తీవ్ర విమర్శలు చేశారు. ఫలితాల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థిని గెలిపించుకునేందుకు కృషి చేస్తే, బీజేపీ నేతలు మాత్రం తమ అభ్యర్థిని ఓడించేందుకు పనిచేశారని సంచలన ఆరోపణలు చేశారు.

కాంగ్రెస్ నాయకులంతా ఏకతాటిపైకి వచ్చి నవీన్ యాదవ్ గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారని ఆయన అన్నారు. కానీ బీజేపీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డిని ఓడించేందుకే కొందరు బీజేపీ నాయకులు పనిచేశారని ఆరోపించారు. అందుకే కనీసం డిపాజిట్ కూడా దక్కలేదని అన్నారు. దీనిపై బీజేపీ రాష్ట్ర నాయకులు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు.

కాంగ్రెస్ రాష్ట్ర నాయకులను చూసి బీజేపీ నాయకులు చాలా నేర్చుకోవాలని సూచించారు. రాష్ట్ర బీజేపీ నేతలు ఇలాగే వ్యవహరిస్తే రానున్న జీహెచ్ఎంసీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో భంగపాటు తప్పదని హెచ్చరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీజేపీ ఓటమికి బాధ్యులెవరో చెప్పాలని డిమాండ్ చేశారు.

బీజేపీని కిషన్ రెడ్డి, బండి సంజయ్, లక్ష్మణ్ పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. వీరి కారణంగా పార్టీ అధికారంలోకి రావడం లేదని, పైగా పార్టీ కోసం పనిచేసిన వారిని ఎదగనీయడం లేదని ఆరోపించారు. తాను ప్రత్యేకంగా ఎవరినీ లక్ష్యంగా చేసుకోవడం లేదని, కానీ పార్టీ పరిస్థితి చూసి బాధతో ఈ మాటలు మాట్లాడుతున్నానని అన్నారు.

# తెరుచుకున్న డాక్‌యార్డ్ బ్రిడ్జి

విశాఖపట్టణం, నవంబర్ 14, విశాఖపట్నం ఇండస్ట్రియల్ ఏరియా వాసులకు శుభవార్త. 15 నెలల తర్వాత డాక్‌యార్డ్ బ్రిడ్జి తెరుచుకుంది. భారీ వాహనాలు మినహా అన్ని వాహనాలకు అనుమతి లభించింది. దీనితో ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించే ఇబ్బందులు తొలగిపోయాయి. రూ.30 కోట్లతో నిర్మించిన ఈ వంతెన, సముద్రంపై 330 మీటర్ల పొడవుతో, ప్రత్యేక పెయింట్లతో సురక్షితంగా ఉంది. ఇటీవల బ్రిడ్జిపై ట్రయల్ రన్ కూడా నిర్వహించారు.. అనంతరం వాహనాలను అనుమతిస్తున్నారు.విశాఖపట్నంలో ఇండస్ట్రియల్ ఏరియా వాసులకు శుభవార్త. వంతెన నిర్మాణం కారణంగా 15 నెలలుగా మూసివేసిన మార్గం ఇవాళ తెరుచుకుంది. డాక్‌యార్డ్ బ్రిడ్జిపై పోర్టు అధికారులు అన్ని రకాల వాహనాలకు (భారీ వాహనాలు మినహా) అనుమతి ఇచ్చారు. ఈ వంతెన మూసివేత వల్ల పారిశ్రామిక ప్రాంతాల్లోని ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాల్సి రావడం వల్ల సమయం, డబ్బు వృథా అయ్యేవి. ఇప్పుడు రహదారి తెరుచుకోవడంతో ఈ సమస్యలు తొలగిపోనున్నాయి. అయితే భారీ వాహనాలకు మాత్రం అనుమతి లేదు. మిగిలిన అన్ని రకాల వాహనాలు ఈ మార్గాన్ని ఉపయోగించుకోవచ్చు. ఈ నిర్ణయం వల్ల స్థానిక ప్రజల ప్రయాణం సులభతరం అవుతుంది.సుమారు 15 నెలల పాటు ఈ రోడ్డు మూసివేయగా.. వంతెన నిర్మాణ పనులు పూర్తవడంతోనే దీనిని తిరిగి ప్రారంభించారు. నేవల్ డాక్‌యార్డ్ వంతెనపై మంగళవారం రాత్రి 9.30 గంటల నుంచి ద్విచక్ర వాహనాలు, కార్ల రాకపోకలను ప్రయోగాత్మకంగా అనుమతించారు. ఈ వంతెన మరమ్మతుల కారణంగా గత ఏడాది ఆగస్టు 1 నుంచి వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. ఇది గాజువాక, సింధియా, పారిశ్రామిక ప్రాంతాలతో పాటు నగరానికి అనుసంధానమయ్యే ముఖ్యమైన మార్గం. ప్రతిరోజూ వేలాది వాహనాలు ఈ వంతెనపై రాకపోకలు సాగిస్తాయి. వంతెన ప్రారంభోత్సవం పలుమార్లు వాయిదా పడుతూ వచ్చింది. ఎట్టకేలకు ప్రారంభమైంది.

ఈ బ్రిడ్జిని పనుల్ని విశాఖపట్నం పశ్చిమం ఎమ్మెల్యే గణబాబు పరిశీలించారు.. ఈ క్రమంలో బ్రిడ్జిపై లోడ్ టెస్ట్ ప్రక్రియను మూడు రోజుల పాటూ నిర్వహించారు. అనంతరం పెయింటింగ్ పనులు పూర్తి చేసి మంగళవారం రాత్రి ట్రయల్ రన్ నిర్వహించి బుధవారం అందుబాటులోకి తెచ్చారు. నేటి నుంచి పూర్తిస్థాయిలో ప్రయాణాలకు అనుమతిస్తున్నారు.ఆగస్టు 1, 2024న వంతెనను మూసివేశారు. ఈ వంతెన నిర్మాణం కోసం ఆగస్టు 1, 2024 నుంచి పనులు మొదలయ్యాయి. తొమ్మిది నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా, అనుకోని అడ్డంకుల వల్ల ఆలస్యం జరిగింది. ఈ ప్రాజెక్టుకు రూ.30 కోట్ల ఖర్చు అయింది. గుజరాత్‌కు చెందిన హార్డ్‌వేర్ టూల్స్ అండ్ మిషనరీ ప్రాజెక్ట్స్ అనే సంస్థ ఈ నిర్మాణాన్ని పూర్తి చేసింది. వంతెన ప్రారంభానికి ముందు, ఈ నెల 10, 11 తేదీలలో నిపుణులు వంతెనపై లోడింగ్ ట్రయల్ రన్ నిర్వహించారు. వంతెన పటిష్టంగా ఉందని నిర్ధారించుకున్నాకే, ప్రారంభానికి అనుమతి ఇచ్చారు. ఈ పరీక్షల ఫలితాల ఆధారంగా, పోర్టు అధికారులు బుధవారం వంతెనను ప్రజల వినియోగం కోసం తెరుస్తున్నట్లు అధికారికంగా తెలిపారు.సముద్రంపై నిర్మించిన వంతెన 330 మీటర్ల పొడవు, 10.5 మీటర్ల వెడల్పుతో ఉంది. ఈ వంతెన నిర్మాణంలో ఎలక్ట్రో మాగ్నిటెక్ బేరింగులను ఉపయోగించారు. ఇవి ఈ బ్రిడ్జి మరింత బలంగా, సురక్షితంగా ఉండేలా చేస్తాయి. ఈ బ్రిడ్జి సముద్రం పైన ఉండటం వల్ల, గాలిలో ఉండే ఉప్పు కణాల ప్రభావం వంతెన నిర్మాణ సామగ్రిపై పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. అందుకే, విదేశాల నుంచి తెప్పించిన ప్రత్యేకమైన పెయింట్లను ఇనుముకు వేశారు. రాత్రి వేళల్లో వాహనాలు, ప్రజలు సులభంగా ప్రయాణించడానికి వీలుగా వంతెనపై 15 విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. దీంతో చీకటి పడినా రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.అంతేకాకుండా, ప్రజలు నడుచుకుంటూ వెళ్లడానికి వీలుగా ప్రత్యేకంగా ఫుట్‌పాత్‌ను నిర్మించారు. ఈ ఫుట్‌పాత్ కిందనే విద్యుత్ కేబుల్స్ వేయడానికి అవసరమైన ట్రాక్‌లను కూడా సిద్ధం చేశారు. ఈ బ్రిడ్జి పై నుంచి ఇండస్ట్రియల్ ఏరియా ప్రజలు ఎస్‌ఆర్ కంపెనీ మీదుగా కాన్వెంట్ వంతెనకు వెళ్లొచ్చు. అయితే వాహనాలు తిరిగి వచ్చేటప్పుడు జ్ఞానాపురం దాటిన అనంతరం రామ్మూర్తిపంతులు పేట మీదుగా డాక్‌యార్డు క్వార్టర్స్ మార్గంలో బ్రిడ్జిపైకి వస్తారు. అక్కడి నుంచి ఇండస్ట్రియల్ ఏరియాకు చేరుకోవచ్చు. ఈ బ్రిడ్జి అందుబాటులోకి రావడంతో దాదాపు ఆరు కిలోమీటర్ల దూరం కూడా తగ్గనుంది.

# పాత జిల్లాల్లోనే కలపడం, మండలాల్లో మార్పులపై ఫోకస్

ఒంగోలు, నవంబర్ 14, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జిల్లాల పునర్వ్యవస్థీకరణపై దృష్టి సారించింది. అద్దంకి నియోజకవర్గాన్ని బాపట్ల జిల్లా నుంచి వేరు చేసి, తిరిగి ప్రకాశం జిల్లాలో కలపడానికి కసరత్తు మొదలైంది. మార్కాపురం జిల్లా ఏర్పాటు, కందుకూరును ప్రకాశంలో కలపడం వంటి అంశాలపై కూడా ప్రభుత్వ యంత్రాంగం చురుగ్గా పనిచేస్తోంది. ప్రజల విజ్ఞప్తులకు అనుగుణంగా ఈ మార్పులు దిశగా అడుగులుపడుతున్నాయి. త్వరలోనే దీనిపై పూర్తిస్థాయిలో క్లారిటీ రానుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటు, ఆయా నియోజకవర్గాలను మళ్లీ పాత జిల్లాల్లోనే కలపడం, మండలాల్లో మార్పులపై ఫోకస్ పెట్టింది. ఇప్పటికే మంత్రులతో కమిటీని కూడా ఏర్పాటు చేశారు. తాజాగా ఓ కొత్త జిల్లా ఏర్పాటుతో పాటుగా రెండు నియోజకవర్గాలను మళ్లీ పాత జిల్లాలోకే కలిపే దిశగా అడుగులు పడుతున్నాయి. ఏపీ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రాతినిధ్యం వహిస్తున్న అద్దంకి నియోజకవర్గాన్ని తిరిగి ప్రకాశం జిల్లాలో చేర్చే ప్రక్రియ మొదలైంది. బాపట్ల జిల్లా నుంచి అద్దంకిని వేరు చేసి ప్రకాశంలో కలపడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సీసీఎల్‌ఏ జయలక్ష్మి, కలెక్టర్ వినోద్‌కుమార్‌ను ఆదేశించారు.అమరావతి నుంచి సీసీఎల్‌ఏ జయలక్ష్మి, కార్యదర్శి వెంకటమురళి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అద్దంకి ప్రాంత సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించి, సమగ్ర నివేదికను రెండు రోజుల్లో పంపాలని బాపట్ల కలెక్టర్‌కు సూచనలు అందాయి. ప్రస్తుతం బాపట్ల జిల్లా సరిహద్దులు, అద్దంకిని వేరు చేసే అంశంపై సాధ్యాసాధ్యాలను వివరిస్తూ నివేదికను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు రెండు రోజుల్లో సమగ్ర నివేదికను బాపట్ల కలెక్టర్ సమర్పించాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో కొత్త జిల్లాల ఏర్పాటు జరిగింది. 2022 ఏప్రిల్ 4న ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అద్దంకి, పర్చూరు, చీరాల నియోజకవర్గాలను.. అలాగే ఉమ్మడి గుంటూరు జిల్లాలోని వేమూరు, రేపల్లె, బాపట్ల నియోజవర్గాలను కలిపి బాపట్ల జిల్లాగా ఏర్పాటు చేశారు.

బాపట్ల లోక్‌సభ స్థానం పరిధిలో ఉన్న సంతనూతల పాడు నియోజకవర్గాన్ని మాత్రం ప్రకాశం జిల్లాలోనే కొనసాగించారు. అయితే అద్దంకి నియోజకవర్గంలో నారా లోకేశ్ యువగళం పాదయాత్ర జరిగిన సమయంలో ఆ ప్రాంత ప్రజలు తమ సమస్యను చెప్పుకున్నారు. జిల్లా కేంద్రం బాపట్ల తమకు 70 కి.మీ. దూరంలో ఉందని.. అద్దంకి నుంచి బాపట్ల వెళ్లాలంటే ఇబ్బందిగా ఉందన్నారు. అద్దంకిని మళ్లీ ప్రకాశం జిల్లాలో కలపాలని కోరారు. తమకు ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలు దగ్గరగా ఉంటుందన్నారు. అద్దంకి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా ఈ అంశంపై హామీ ఇచ్చారు.. ఇప్పుడు ఆ దిశగా అడుగులు పడుతున్నాయి.మరోవైపు మార్కాపురం జిల్లా ఏర్పాటుకు సంబంధించి ప్రకాశం కలెక్టర్ రాజాబాబుకు.. అలాగే కందుకూరు, అద్దంకి నియోజకవర్గాలను తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపేందుకు అవసరమైన నివేదికను ఇవ్వాలని నెల్లూరు, బాపట్ల కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు, జేసీలు, ఇతర ముఖ్య రెవెన్యూ అధికారులతో సీసీఎల్‌ఏ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఈ విషయమై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు అంశంపై కూడా కూటమి హామీ ఇచ్చింది. ఈ మేరకు ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. అలాగే కందుకూరును కూడా ప్రకాశం జిల్లాలోనే కొనసాగించాలని.. యువగళం పాదయాత్ర సందర్భంగా జిల్లాకు వచ్చిన ప్రస్తుత మంత్రి నారా లోకేష్ ను స్థానిక ప్రజలు కోరారు. అందుకే కందుకూరును తిరిగి ప్రకాశం జిల్లాలో కలిపే కసరత్తు జరుగుతోంది.మార్కాపురం జిల్లా ఏర్పాటు విషయానికి వస్తే.. మార్కాపురంతో పాటుగా గిద్దలూరు, కనిగిరి, దర్శి, యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గాలను కలిపి కొత్త జిల్లాగా ఏర్పాటు చేయాలని డిమాండ్ ఉంది. ఈ మేరకు కొత్త జిల్లాకు సంబంధించి.. ప్రభుత్వ భూములు, అటవీశాఖ భూములు, నియోజకవర్గాలు, మండలాలు, గ్రామాల వారీ, భూపరమైన హద్దులను తెలిపే నివేదికలను పంపాలని ఆదేశించారట. కలెక్టర్లను రెండు, మూడు రోజుల్లోనే నివేదికలు ఇవ్వాలని ఉన్నతాధికారులు ఆదేశించారట. మొత్తం మీద ఉమ్మడి ప్రకాశం జిల్లాకు సంబంధించి మార్పులపై కసరత్తు జరుగుతోంది.

# మారనున్న కాకినాడ దిశ

కాకినాడ, నవంబర్ 14, కాకినాడ జిల్లాలో ఏఎం గ్రీన్ సంస్థ భారీ పెట్టుబడులు పెట్టనుంది. ఉప్పాడ సమీపంలో రూ.44 వేల కోట్లతో గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ ఏర్పాటు కానుంది. ఇది పర్యావరణ హితంగా, పునరుత్పాదక ఇంధనంతో నడుస్తుంది. ఈ ప్రాజెక్టుతో 3 వేల మందికి ఉపాధి లభించనుంది. ప్రభుత్వం భూమి, విద్యుత్, నీటి సరఫరాలో రాయితీలు మంజూరు చేసింది. పరిశ్రమకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు కొనసాగుతున్నాయి.. ఆయా జిల్లాల వారీగా పరిశ్రమలు క్యూ కడుతున్నాయి. తాజాగా కాకినాడ జిల్లాలో ఏఎం గ్రీన్ సంస్థకు చెందిన ఏఎంజీ మెటల్ అండ్ మెటీరియల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఏర్పాటు చేయబోతోంది. ఈ కొత్త పరిశ్రమ ఉప్పాడకు సమీపంలో రాబోతోంది. గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమను సుమారు వెయ్యి ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేస్తారు. దీని కోసం రూ.44 వేల కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇది గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ. అల్యూమినియంను తయారుచేసే ఈ పరిశ్రమ పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండేలా రూపొందిస్తున్నారు. ఈ పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన భూములను కొనుగోలు చేయడానికి, మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రభుత్వం రాయితీలు మంజూరు చేసింది. ఈ విషయమై ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పరిశ్రమ రెండు దశల్లో పూర్తికానుంది.. ఈ పరిశ్రమ ద్వారా 3 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.ఏఎం గ్రీన్ కంపెనీ, నెదర్లాండ్స్‌కు చెందిన ఏఎంజీ మెటల్ భాగస్వామ్యంతో, రూ.10,050 కోట్ల పెట్టుబడితో గ్రీన్ అమ్మోనియా, గ్రీన్ అల్యూమినియం తయారీ పరిశ్రమలను ఏర్పాటు చేయనుంది. ఏఎం గ్రీన్ కంపెనీ ఏడాదికి రెండు మిలియన్ టన్నుల గ్రీన్ అమ్మోనియాను ఉత్పత్తి చేయనుంది. ఈ ప్రాజెక్టుకు ఇటీవల రాయితీలు కూడా మంజూరు అయ్యాయి. గ్రీన్ అమ్మోనియా అంటే పర్యావరణానికి హాని చేయని పద్ధతుల్లో తయారుచేసే అమ్మోనియా. ఇక ఏఎంజీ మెటల్, నెదర్లాండ్స్ కంపెనీ భాగస్వామ్యంతో ఏడాదికి ఒక మిలియన్ టన్నుల గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయనున్నారు.ఈ పరిశ్రమ పూర్తిగా పునరుత్పాదక ఇంధన వనరులైన సౌర, పవన విద్యుత్‌తోనే నడుస్తుంది. దీనివల్ల పర్యావరణానికి హాని కలిగే అవకాశం లేదని తెలుస్తోంది. ఈ పరిశ్రమల ఏర్పాటు కోసం ఏఎం గ్రీన్ కంపెనీ ఇప్పటికే నేమాం వద్ద మూతపడిన స్పెక్ట్రం పవర్ జనరేషన్ కంపెనీకి చెందిన సుమారు 800 ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఇప్పుడు అందులోనే ఈ కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేయాలని యోచిస్తోంది. ఈ ప్రాజెక్టుల విస్తరణకు అదనంగా మరో 250 ఎకరాల భూమి అవసరమని భావించి, దాని కోసం ప్రభుత్వాన్ని కోరింది.గ్రీన్ అల్యూమినియం స్మెల్టర్ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం 250 ఎకరాల భూమిని మార్కెట్ ధరకు అందిస్తోంది. గ్రీన్ కారిడార్ ద్వారా 2000-2,500 మెగావాట్ల విద్యుత్ కనెక్షన్, రోజుకు 1.75 కోట్ల లీటర్ల నీటిని సరఫరా చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అన్ని సంబంధిత శాఖలు సింగిల్ డెస్క్ విధానంలో అనుమతులు మంజూరు చేయాలి. అలాగే ఈ పరిశ్రమకు విద్యుత్ డ్యూటీ, మూలధన పెట్టుబడిపై రాయితీలు ఇవ్వాలి. నీటి సరఫరా ఛార్జీలను తగ్గించాలి. స్టాంపు డ్యూటీ నుంచి మినహాయింపుతో పాటు ఇతర ప్రోత్సాహకాలను కూడా అందించాల్సి ఉంటుంది.

# పెద్దపులి సంచారం కలకలం

ఒంగోలు, నవంబర్ 14, ప్రకాశం జిల్లా దోర్నాల మండల ప్రజలను పెద్దపులి సంచారం కలకలం రేపుతోంది. గండి చెరువు వద్దకు మేతకు వెళ్లిన రెండు ఆవులను పులి చంపేసిందని స్థానికులు చెప్తున్నారు. దీంతో భయంతో వణికిపోతున్నారు. గతంలోనూ ఈ ప్రాంతంలో పెద్దపులి కదలికలు నమోదయ్యాయి. స్థానికుల సమాచారంతో అటవీ శాఖ అధికారులు అక్కడకు చేరుకున్నారు. పరిస్థితిని సమీక్షించిన అధికారులు.. అప్రమత్తంగా ఉండాలని స్థానికులకు సూచించారు.ప్రకాశం జిల్లాలో మరోసారి పెద్దపులి సంచారం కలకలం రేపింది. దోర్నాల మండలం బొమ్మలాపురం గ్రామంలో పెద్దపులి తిరుగుతోందన్న వార్తలు స్థానికులను భయపెడుతున్నాయి. గండిచెరువు సమీపంలో మేతకు వెళ్లిన రెండు ఆవులపై దాడి చేసి చంపేయటంతో స్థానికులు మరింత వణికిపోతున్నారు. వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలికి చేరుకున్న అటవీ శాఖ అధికారులు.. అక్కడి పరిస్థితిని పరిశీలించారు. పెద్దపులి సంచారం నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. మరోవైపు ఈ ప్రాంతంలో గతంలోనూ పెద్దపులి సంచరం కలకలం రేపింది. అయితే అటవీ ప్రాంతం కావటంతో ఇక్కడ పులులు సంచరిస్తూ ఉంటాయని అధికారులు చెప్తున్నారు.మరోవైపు ఏపీ విషయానికి వస్తే పులుల సంచారం ఎక్కువగా నాగార్జునసాగర్-శ్రీశైలం టైగర్ రిజర్వ్ ప్రాంతంతో పాటుగా, పాపికొండలు వంటి అటవీ ప్రాంతాలలో ఉంది. అలాగే నల్లమల అటవీ ప్రాంతంతో పాటుగా, పల్నాడు, నంద్యాల, కాకినాడ, తూర్పు గోదావరి, అనంతపురం జిల్లాలలో పులుల సంచారం వార్తలు అప్పుడప్పుడూ వస్తూ ఉంటాయి. అలాగే పొరుగు రాష్ట్రాల నుంచి కూడా అప్పుడప్పుడూ పులులు ఆంధ్రప్రదేశ్‌లోని అటవీ ప్రాంతాలకు వలస వస్తుంటాయి. పులుల సంచారం వార్తలు వచ్చినప్పుడు స్థానికులు భయాందోళనకు గురవుతూ ఉంటారు. ఈ నేపథ్యంలో పులుల సంచారం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎలా వ్యవహరించాలనే దానిపై అటవీ శాఖ అధికారులు వారికి అవగాహన కల్పిస్తుంటారు.

# ఎమ్మెల్యేల పంచాయితీలకు బాధ్యులెవరు

విజయవాడ, నవంబర్ 14, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు పదే పదే ఎమ్మెల్యేల పనితీరుపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా ఎమ్మెల్యేలు సివిల్ తగాదాల్లో తలదూర్చడాన్ని తప్పుపడుతున్నారు. ఇలా కూటమిలోని ప్రధాన పార్టీలకు చెందిన పెద్దలే పార్టీ గాడి తప్పినట్లు ఒప్పుకున్నట్లయిందన్న కామెంట్స్ వినపడుతున్నాయి. అయితే పక్కదారి పడుతున్న ఎమ్మెల్యేలను సెట్ చేయడానికే చంద్రబాబు కానీ, పవన్ కల్యాణ్ కానీ ఈ వ్యాఖ్యలు చేస్తుండ వచ్చు. ఎమ్మెల్యేలపై ప్రజల్లో వ్యతిరేకత వస్తే ప్రభుత్వం ఎన్ని మంచి పనులు చేసినప్పటికీ ఎన్నికల్లో పనిచేయదు. ఖచ్చితంగా అది ప్రభుత్వంపైనే ప్రభావం చూపుతుంది. ఈ విషయం చంద్రబాబుకు తెలియంది కాదు. ఎమ్మెల్యేలు పనితీరు ఎంత ముఖ్యమో.. ప్రభుత్వంలో ఉన్న ముఖ్యుల పనితీరు కూడా అంతే ముఖ్యమన్నది మాత్రం గుర్తుంచుకోవాలి. ఇప్పటికే ఎన్నికలు జరిగి రెండేళ్లు దాటి పోయింది. ఇప్పుడు కూడా ప్రతిదీ గత ప్రభుత్వంపై నెపాన్ని మోపి కాలం గడిపేద్దామంటే కుదరని పని. అదే సమయంలో మంచి పనులు అంటే.. ఏంటి? వంద మందిలో పది మందికి మంచి జరిగితే తొంభయి మందికి అది వ్యతిరేకమవుతుంది. గత వైసీపీ ప్రభుత్వం కూడా సంక్షేమాన్ని విస్తృతంగా చేసినా పదకొండు సీట్లకే పరిమితమవ్వడానికి ప్రధాన కారణం మెజారిటీ ప్రజలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రయోజనాలు దక్కకపోవడంతో పాటు సమస్యలు పరిష్కారం కాకుండా ఉండటమేనన్నది వేరే చెప్పాల్సిన పనిలేదు.. తాము సంక్షేమాన్ని, అభివృద్ధిని సమపాళ్లలో తీసుకెళుతున్నామని చెబుతున్నప్పటికీ రహదారులు బాగుంటేనే ఫీల్ గుడ్ కొంత వరకైనా వస్తుంది. అలాగే ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లో రైతులు సంతోషంగా ఉంటేనే వారు మళ్లీ ప్రభుత్వం వైపు మొగ్గు చూపుతారు. అలాగే నిరుద్యోగులు, మహిళల విషయంలోనూ అదే జరుగుతుంది. అందుకని సంక్షేమ పథకాలను కొందరికే ఇచ్చి తాము బాగా చేస్తున్నామని జబ్బలు చరుచుకుంటూ, ఎమ్మెల్యేల పనితీరును తప్పుపడుతూ కూర్చుంటే చివరకు పుట్టి మునిగేది ఖాయమన్నది గతంలో అనేక ఎన్నికల ఫలితాలు చాటి చెప్పాయి. ఎమ్మెల్యేలు సక్రమంగా చేసినా పక్క వాడికి అందిన పథకం తమకు దక్కకపోతే ఖచ్చితంగా వ్యతిరేకత వస్తుంది. అది ముఖ్య నేతలు గమనించాలని కిందిస్థాయి నేతలు కోరుతున్నారు. అలాగే కార్యకర్తలు కూడా పార్టీ నిలదొక్కుకోవడానికి, ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావడానికి కీలకమని గుర్తించాల్సి ఉంటుంది.

# ఆళ్లకు జగన్ షాక్..

గుంటూరు, నవంబర్ 14, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు భయం వెంటాడుతోంది. కేసులతోపాటు అరెస్టులు జరుగుతుండడంతో దూకుడు కలిగిన నేతలు అజ్ఞాతంలోకి వెళ్ళిపోతున్నారు. కనీసం మీడియా ముందుకు వచ్చి మాట్లాడేందుకు కూడా భయపడిపోతున్నారు. వైసీపీ హయాంలో రాజకీయ ప్రత్యర్థులను వెంటాడి.. ఒక ఆట ఆడేసుకున్న నేతలు సైతం ఇప్పుడు కనిపించకుండా పోతున్నారు. అటువంటి వారిలో మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఒకరు. వైసీపీ కీలక నేత, ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి సోదరుడు రామకృష్ణారెడ్డి. ఈ ఇద్దరు సోదరులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చాలా యాక్టివ్ గా పని చేసేవారు. అయితే తమను జగన్మోహన్ రెడ్డి రాజకీయంగా వాడుకున్నారే తప్ప.. తమకు ఎటువంటి ప్రయోజనాలు కల్పించలేదన్న ఆందోళన, ఆవేదన ఆ ఇద్దరు నేతల్లో ఉన్నట్లు తెలుస్తోంది. మొన్న ఆ మధ్యన అయోధ్య రామిరెడ్డి పార్టీ మారుతారని కూడా పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ అటువంటిదేమీ లేకుండా పోయింది. అయితే ఆళ్ల రామకృష్ణారెడ్డి మాత్రం ప్రస్తుతం అజ్ఞాతంలో ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. అరెస్టుల భయంతోనే ఆయన దూరంగా ఉన్నట్లు ప్రచారం సాగుతోంది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తూ వస్తున్నారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. అందుకే జగన్మోహన్ రెడ్డి 2014లో పిలిచి మంగళగిరి టిక్కెట్ ఇచ్చారు. ఎమ్మెల్యేగా గెలిచారు కూడా. అయితే మంగళగిరి ప్రాంతాన్ని రాజధానిగా ఎంపిక చేసింది చంద్రబాబు ప్రభుత్వం. కానీ ఆ సమయంలో మంగళగిరి ఎమ్మెల్యేగా ఉన్న ఆళ్ల రామకృష్ణారెడ్డి చాలా దూకుడుగా వ్యవహరించారు. అప్పటి చంద్రబాబుపై కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేసేవారు. పెద్ద ఎత్తున కేసులు వేసేవారు. 2019 వరకు అదే దూకుడు కనబరిచారు. 2019లో రెండోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసి గెలిచారు రామకృష్ణారెడ్డి. జగన్ పిలిచి మంత్రి పదవి ఇస్తారని భావించారు. కానీ జగన్ మాత్రం పట్టించుకోలేదు.దాదాపు పది సంవత్సరాలు పాటు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తే.. 2024 ఎన్నికలకు ముందు టిక్కెట్ లేదని తేల్చేశారు జగన్మోహన్ రెడ్డి. మంగళగిరి టిక్కెట్ దక్కకపోయేసరికి తీవ్ర మనస్థాపానికి గురయ్యారు రామకృష్ణారెడ్డి. వెంటనే షర్మిల పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కానీ అక్కడ ఎన్నో రోజులు ఉండలేకపోయారు. తిరిగి జగన్ గూటికి వచ్చేసారు. అయితే ఆ ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో ఫుల్ సైలెంట్ అయ్యారు ఆళ్ల రామకృష్ణారెడ్డి. అయితే చంద్రబాబుతో పాటు టిడిపి నేతలపై కేసుల విషయంలో ముందుండే వారు రామకృష్ణారెడ్డి. ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడం, కేంద్రంలో ఎన్డీఏ కీలక భాగస్వామి కావడంతో తన అరెస్ట్ ఉంటుందని అనుమానిస్తున్నారు. అందుకే అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తోంది.మరోవైపు జగన్మోహన్ రెడ్డి సైతం ఆళ్ల రామకృష్ణారెడ్డిని మోసం చేసినట్లు ప్రచారం నడుస్తోంది. మంగళగిరి నుంచి తప్పించిన రామకృష్ణారెడ్డి తనకు సత్తెనపల్లి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే ఇప్పటికే సత్తెనపల్లి టిక్కెట్ విషయంలో మాజీమంత్రి అంబటి రాంబాబుకు హామీ ఇచ్చారు జగన్. ఆ హామీ తప్పితే ఇబ్బందికర పరిస్థితులు వస్తాయని తెలుసు. అందుకే ఆళ్ల రామకృష్ణారెడ్డికి నో చెప్పినట్లు సమాచారం. అందుకే ఇక రాజకీయాల నుంచి పూర్తిగా తప్పుకునేందుకు ఆల రామకృష్ణారెడ్డి సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో చూడాలి.

## అడ్డంగా బుక్కైన పెద్దిరెడ్డి...

తిరుపతి, నవంబర్ 14, వైసీపీలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కీలకనేత. ఆయన ఒక రకంగా చెప్పాలంటే.. జగన్ తర్వాత ఆయన మాత్రమేనని అంటారంతా. ఎందుకంటే జగన్ కు అంతా తానే అయి వ్యవహరించేది కూడా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాత్రమేనంటారు. అలాంటి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబంపై ఎప్పటి నుంచో కూటమి ప్రభుత్వం ఒక కన్నేసి ఉంచింది. ఇదివరకే ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి ని స్పెషల్ ఇన్విస్టిగేషన్ అధికారులు అరెస్ట్ చేశారు. దాదాపు 70 రోజులకు పైగానే రాజమండ్రి జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న మిధున్ రెడ్డి తర్వాత బెయిల్ పై బయటకు వచ్చారు. మొన్నటి ఎన్నికల్లో చిత్తూరు జిల్లాలో అందరూ ఓడిపోయినా పెద్దిరెడ్డి కుటుంబం మాత్రం ఓటమి చవి చూడలేదు. పుంగనూరు ఎమ్మెల్యేగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, తంబళ్లపల్లి ఎమ్మెల్యేగా ఆయన సోదరుడు పెద్దిరెడ్డి ద్వారకానాథ్ రెడ్డి, రాజంపేట పార్లమెంటు సభ్యుడిగా పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి విజయం సాధించారు. చిత్తూరు జిల్లాలో ఈ రెండు మాత్రమే వైసీపీకి దక్కాయి. పార్లమెంటు నియోజకవర్గాల్లో వచ్చిన మూడు స్థానాల్లో ఒకటి కడప, మరొకటి అరకు, ఇంకొకటి రాజంపేట మాత్రమే. అలా పాతుకుపోయిన పెద్దిరెడ్డి కుటుంబాన్ని రాజకీయంగా వేళ్లతో సహా పెకిలించడానికి ప్రయత్నాలు మొదలయినట్లే కనిపిస్తుంది. అటవీ భూముల ఆక్రమణ విషయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అడ్డంగా బుక్కయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. అటవీ భూముల చట్ట ప్రకారం శిక్షలు కూడా భారీగా పడే అవకాశాలుంటాయని న్యాయనిపుణులు చెబుతున్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మధ్య వైరం ఈ నాటిది కాదు. తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఇద్దరూ చదువుకునే రోజులలో తలెత్తిన వైరం నేటికీ రాజకీయంగా కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో పెద్దిరెడ్డి కుటుంబం అటవీ భూముల విషయంలో చిక్కుల్లో పడినట్లేనని అంటున్నారు. అందులోనూ ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖను పర్యవేక్షిస్తున్న పవన్ కల్యాణ్ బయటపెట్టిన వీడియోతో దాదాపు 74 ఎకరాల అటవీ భూములను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం ఆక్రమించుకుందన్న ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఆయనకు కష్టాలు మొదలయినట్లేనని అంటున్నారు. అందుకోసమే పవన్ కల్యాణ్ ప్రత్యేకంగా చిత్తూరు జిల్లా పర్యటనకు వెళ్లినట్లు కూడా వైసీపీ నేతలు అనుమానిస్తున్నారు. హెలికాప్టర్ లో వెళ్లి వీడియోను చిత్రీకరించడం కూడా పెద్దిరెడ్డి కుటుంబాన్ని ఇరికించడానికేనన్న అభిప్రాయం వైసీపీ నేతల్లో వ్యక్తమవుతుంది. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే పెద్దాయన పెద్దిరెడ్డి రెడీ అవ్వాల్సిందే అన్నట్లుంది పరిస్థితి.

# టీడీపీకి వైసీపీ కోవర్టుల టెన్షన్

కడప, నవంబర్ 14, ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి 17 నెలలు అవుతుంది. గతంలో ఎన్నడూ లేని విధంగా తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రాష్ట్రంలో దాదాపు అన్ని ప్రాంతాల్లో ఆ పార్టీ హవా నడిచింది. జనసేనతో పాటు బిజెపితో పొత్తు చాలా రకాలుగా కలిసి వచ్చింది. రాయలసీమలోనూ తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించింది. కడప లాంటి జిల్లాలో సైతం టిడిపి హవా స్పష్టంగా కనిపించడం విశేషం. రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి ఈసారి చెక్ పెడుతూ టిడిపి సత్తా చాటింది. కానీ ఈ అరుదైన అవకాశాన్ని కొనసాగించే ఛాన్స్ చేజారిపోయినట్లు కనిపిస్తోంది. టిడిపిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోవర్టు లు అధికమైనట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు, తరువాత చేరిన వారితో ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయి. అలా చేరిన వైసీపీ నేతలపై ఎక్కువగా అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలానే కొనసాగితే మాత్రం తెలుగుదేశం పార్టీకి వచ్చే ఎన్నికల్లో ఇబ్బందికరమే. ఉమ్మడి కడప జిల్లాలో పది అసెంబ్లీ సీట్లకు గాను ఏడింట తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. అయితే రాజశేఖర్ రెడ్డి కుటుంబానికి తట్టుకుని గెలవడం ఆశామాషి కాదు. 2014లో ఇక్కడ తెలుగుదేశం పార్టీ కేవలం ఒక్క స్థానంలో మాత్రమే విజయం సాధించింది. 2019లో అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. అటువంటి చోట 2024 ఎన్నికలు వచ్చేసరికి సీన్ మారిపోయింది. 10 సీట్లకు గాను ఏడు చోట్ల విజయం సాధించింది. అయితే ఆ పట్టు నిలుపుకునేందుకు టిడిపి ప్రయత్నిస్తోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన చాలామంది నేతల తీరుతో పరిస్థితి చేయి జారిపోతోంది. చాలామంది నేతల అవినీతి రోజురోజుకు పెరుగుతోంది. దాని ప్రభావం స్పష్టంగా వచ్చే ఎన్నికలపై పడుతుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో రాయచోటి, మదనపల్లి, తంబళ్లపల్లె, రైల్వే కోడూరు నియోజకవర్గాల్లో ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. ఈ నాలుగు నియోజకవర్గాల్లో వైసిపి కోవర్టులు అధికంగా ఉన్నారు. వారు ఇప్పుడు పార్టీకి చేటు తెస్తున్నారు. ఒకవైపు టిడిపిని బలహీనపరచడం ఒక ఎత్తు అయితే.. అవినీతి పనులు చేసి పార్టీకి చెడ్డ పేరు తీసుకురావాలన్నది వీరి ముఖ్య ఉద్దేశ్యంగా తెలుస్తోంది. వ్యాపారాలు రిత్యా కొందరు, వైసీపీ హయాంలో చేసిన తప్పిదాలకు ఇబ్బందులు వస్తాయని మరికొందరు టిడిపి గూటికి చేరారు. వారికి పార్టీ సిద్ధాంతాలపై కానీ.. పార్టీపై కానీ మంచి అభిప్రాయం లేదు. అటువంటి వారితో పార్టీ సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటోంది. పార్టీ హై కమాండ్ చక్కదిద్దకపోతే మాత్రం ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉంది. చూడాలి టీడీపీ హై కమాండ్ ఎలాంటి యాక్షన్ లోకి దిగబోతుందో..

# సస్పెన్స్‌కు తెరదించిన మంత్రి లోకేశ్..

### ఏపీకి రూ.1.1 లక్షల కోట్ల మెగా ఇన్వెస్ట్‌మెంట్
### ఏపీకి రూ.1.1 లక్షల కోట్ల పెట్టుబడితో రానున్న బ్రూక్‌ఫీల్డ్
### మంత్రి నారా లోకేశ్ అధికారికంగా వెల్లడి

పునరుత్పాదక ఇంధనం, సోలార్ తయారీ రంగాల్లో ప్రధానంగా పెట్టుబడులుడేటా సెంటర్లు, పోర్టులు, రియల్ ఎస్టేట్‌లోనూ విస్తరణఈ పెట్టుబడితో ఏపీ గ్లోబల్ హబ్‌గా మారుతుందన్న లోకేశ్ఆంధ్రప్రదేశ్‌కు భారీ పెట్టుబడి రాబోతోందంటూ రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ నిన్న చేసిన ట్వీట్‌తో నెలకొన్న ఉత్కంఠకు తెరపడింది. ప్రముఖ అంతర్జాతీయ సంస్థ బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్ రాష్ట్రంలో ఏకంగా 12 బిలియన్ డాలర్ల (సుమారు రూ.1.1 లక్షల కోట్లు) పెట్టుబడి పెట్టేందుకు ముందుకొచ్చిందని ఆయన అధికారికంగా ప్రకటించారు. ఈ చరిత్రాత్మక పెట్టుబడితో ఏపీ ప్రగతి పథంలో మరో ముందడుగు వేయనుందని ఆయన స్పష్టం చేశారు.

# పాక్ వైపే చూపిస్తున్న నాలుగు వేళ్లు

శ్రీనగర్, నవంబర్ 14, (న్యూస్ పల్స్) భారత్ అంటే చాలు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటుంది పాకిస్తాన్. మన దేశ ప్రగతిని.. సాధిస్తున్న ఎదుగుదలను ఏమాత్రం ఓర్వలేదు. మనతో నిత్యం కవ్వింపులకు పాల్పడుతూనే ఉంటుంది. సరిహద్దుల్లో రక్తపుటేరులు పారిస్తూనే ఉంటుంది. అభివృద్ధిలో.. అక్షరాస్యతలో.. మిగతా విషయాలలో మన దేశంతో పోల్చి చూస్తే ఎక్కడో ఉండే పాకిస్తాన్.. ఉగ్రవాదం విషయంలో మాత్రం మొదటి స్థానంలో ఉంటుంది. పైగా ఉగ్రవాద సంస్థలను పెంచి పోషిస్తూ పాకిస్తాన్ ప్రజల టాక్స్ లను సైతం ఉగ్రవాదుల పోషణ కోసం వెచ్చిస్తూ ఉంటుందిమన దేశంలో గతంలో జరిగిన.. ప్రస్తుతం చోటు చేసుకున్న బాంబు పేలుళ్ల వెనక కచ్చితంగా పాకిస్తాన్ హస్తం ఉంటుంది. మన దేశాన్ని నాశనం చేయడానికి.. అన్ని విధాలుగా ఇబ్బంది పెట్టడానికి పాకిస్తాన్ ఇతర శక్తులతో ఖచ్చితంగా చేయి కలుపుతుంది. తను బాగుపడకపోయినా పర్వాలేదు కానీ.. భారత్ పెరుగుతుంటే మాత్రం తట్టుకోలేదు.. పైగా అత్యంత క్రూరమైన విధానాలకు పాల్పడుతూ ఉంటుంది.. పాకిస్తాన్ మనతో విడిపోయిన నాటి నుంచి ఇప్పటివరకు ఒక ఉగ్రవాదం మినహా మిగతా ఏ విషయంలోనూ అంతగా అభివృద్ధి సాధించలేదు.. ప్రజల బాగోగులు ఏమాత్రం పట్టించుకోని అక్కడి పరిపాలకులు.. ఉగ్రవాద కార్యకలాపాలలో మాత్రం ఉత్సాహంగా ఉంటారు.. తాము సంపాదించుకోవడానికి.. భారీగా వెనకేసుకోవడానికి ఏమాత్రం వెనకాడని పాకిస్తాన్ పరిపాలకులు.. ప్రజల బాగోగులను మాత్రం కనీసం పట్టించుకోరు.. భారత్ అంటే చాలు అగ్గిమీద గుగ్గిలం లాగా రెచ్చిపోతారు.. ఒకవేళ భారత్ గనుక దాడి చేస్తే విక్టిమ్ కార్డు ప్లే చేస్తారు. తాజాగా ఢిల్లీలో బాంబు పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో 12 మంది చనిపోయారు. 20 మందికి పైగా గాయపడ్డారు. వారంతా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే ఈ పేలుడుకు పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థ జై షే మహమ్మద్ కారణమని ఇప్పటికే భారత ఇంటలిజెన్స్ వర్గాలు ఒక అంచనాకు వచ్చాయి. దీనికి సంబంధించి అత్యంత లోతుగా దర్యాప్తు జరుగుతోంది. మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా ఉగ్రవాదులకు సీరియస్ వార్నింగ్ ఇచ్చారు.. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే బయటికి తీసుకొచ్చి కఠిన శిక్ష విధిస్తామని హెచ్చరించారు. ఇది ఇలా సాగుతుండగానే పాకిస్తాన్ మరో విధంగా మాట్లాడింది. ఢిల్లీలో చోటు చేసుకున్న పేలుడుకు సంబంధించి పాకిస్తాన్ మంత్రి ఖవాజా ఆసిఫ్ నెత్తి మాసిన వ్యాఖ్యలు చేశారు. " నిన్నటి వరకు అది గ్యాస్ సిలిండర్ పేలుడు. ఇప్పుడేమో విదేశాల కుట్ర దాగి ఉందని భారత్ ఆరోపిస్తోందని" ఆయన పేర్కొన్నారు. రాజకీయ ప్రయోజనాల కోసం భారత్ ఈ ఘటనను వాడుకుంటున్నదని ఓ టీవీ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.. త్వరలో పాకిస్తాన్ పై భారత్ ఆరోపణలు చేసిన ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. అంతే కాదు తమ వరకు భారత్ వస్తే పరిణామాలు వేరే విధంగా ఉంటాయని ఆయన హెచ్చరించారు. అసిఫ్ చేసిన వ్యాఖ్యల పట్ల భారతీయులు మండి పడుతున్నారు.. ఇలాంటి వ్యాఖ్యలు చేయడం పాక్ పాలకులకు అలవాటేనని.. ఆపరేషన్ సిందూర్ మొదలైనప్పుడు పాక్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించిందని.. ఆ తర్వాత ఎలా మాట్లాడిందో అందరికి తెలుసని నెటిజన్లు పేర్కొంటున్నారు.

# బ్రిటన్ లో వలస వ్యతిరేక ర్యాలీలు

లండన్, నవంబర్ 14, మా దేశంలో మేమేం ఉండాలి.. మా దేశం మాకే సొంతం కావాలి.. అన్న నినాదంతో నిన్నటి వరకు అమెరికాలో జరిగిన నిరసనలు ఇప్పుడు యునైటెడ్ కింగ్డమ్ లోనూ పెల్లుబికుతున్నాయి. గత రెండు నెలల నుంచి బండల్లో వలసవాదుల వ్యతిరేకంగా నిరసనలు హోరేత్తుతున్నాయి. బ్రిటన్ దేశంలోకి అక్రమంగా కొందరు వలసలు వచ్చారని.. వారిని వెంటనే వెనక్కి పంపాలని లండన్ ప్రధాన వీధుల్లో భారీ ప్రదర్శన చేపడుతున్నారు. విదేశీయులను దేశం నుంచి బయటకు పంపాలనే ఉద్దేశంతో యాంటీ ఇమిగ్రేషన్ కార్యకర్త, అతివాద నాయకుడు టామీ రాబిన్సన్ పిలుపుమేరకు 'యునైటెడ్ ద కింగ్డమ్ ర్యాలీ'పేరుతో చేపట్టిన ప్రదర్శన ఉద్రిక్తంగా మారిన విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత కూడా ర్యాలీలు కొనసాగుతుండడం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా ఇతర దేశాల నుంచి బ్రిటన్ లోకి వలసవాదులు వస్తున్నారని కొందరు ఆరోపిస్తున్నారు. మీరు ఎక్కువగా బోటు ద్వారా దేశంలోకి వస్తున్నట్లు చెబుతున్నారు. ఇలా విదేశీయులు ఎక్కువ కావడంతో దేశంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ కారణంగా ఒత్తిడిలో పెరుగుతున్నాయి. అంతేకాకుండా 2025 అక్టోబర్ 29న బ్రిటన్, వియత్నాం మధ్య ఒక ఒప్పందం నమోదయింది. వియత్నాం నగరంలోని వలస కారులను బ్రిటన్ తీసుకోవడమే ఈ ఒప్పందం.. ఇదే ఆగస్టులో ఫ్రాన్స్ తో మరో ఒప్పందం జరిగింది. దేశంలో వలస కారులు పెరిగిపోవడంతో ఇక్కడి వారికి ఉద్యోగ అవకాశాలు, వ్యాపార లాభాలు కోల్పోతున్నామని కొందరు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వ్యతిరేక ప్రదర్శనలు చేస్తున్నారు. యూకే ప్రధాని కీర్ స్టార్మర్ మాత్రం వలస కారుల వ్యతిరేక ప్రదర్శనలు సహించబోమ్ అని అంటున్నారు. దీంతో ఆందోళనకారులు ప్రధానిపై విమర్శలు చేస్తూ వలస కారులను తిరిగి పంపేయండి అంటూ నినాదాలు చేస్తున్నారు. అయితే ఇందులో భాగంగా సెప్టెంబర్ లో నిర్వహించిన ప్రదర్శన ఉద్రిక్తంగా మారింది. ఒకవైపు వలస కారులకు వ్యతిరేకర ప్రదర్శన జరుగుతుంటే మరోవైపు జాత్యాహంకారం అంటూ చేసిన ప్రదర్శన తో ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో కొంతమంది గాయపడ్డారు. అయితే ఈ వలసవాదుల వ్యతిరేక ప్రదర్శనలకు నిరసనగా ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకుంటుందోనని కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు విదేశాల నుంచి వచ్చి స్థిరపడిన వారు.. మరోవైపు వలసవాదులకు వ్యతిరేకంగా ప్రదర్శనలు చేసిన వారి మధ్య ఉద్రిక్తత ఏర్పడడంతో.. కొందరు సామాన్యులపై కూడా దాడులు చేస్తున్నారు. అంతేకాకుండా స్థానిక ప్రజల మధ్య విభేదాలు ఏర్పడే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ తరుణంలో వలసవాదుల విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకోవాలని అంటున్నారు. లేకుంటే పరిస్థితి చేయి దాటిపోయి దేశం అల్లకల్లోలంగా మారే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు.

# బీహార్ లో ఎన్డీయే ముందంజ

పాట్నా బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి హవా కనిపిస్తోంది. ప్రస్తుతం 159 స్థానాల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులు ఆధిక్యంలో కొనసాగుతున్నారు. మహాగర్భంధన్ కూటమి అభ్యర్థులు 71 స్థానాల్లో ముందంజలో ఉన్నారు. మరో 4 చోట్ల ఇతరులకు ఆధిక్యంలో ఉన్నారు. బిహార్ మొత్తం 243 శాసనసభ స్థానాలుండగా.. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి 122 సీట్లు కావాలి. ఇప్పటికే ఎన్డీయే కూటమి మ్యాజిక్ ఫిగర్ ని దాటేసింది.

# జైష్-ఇ ఉగ్రకుట్రను భగ్నం చేసిన తెలుగు ఐపీఎస్

శ్రీనగర్, నవంబర్ 14, ఒక చిన్న పోస్టర్ మీద రాసిన హెచ్చరిక ఒక పెద్ద ఉగ్రవాద కుట్రని బహిర్గతం చేసింది. జమ్మూ కాశ్మీర్ పోలీసు విభాగంలో సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ)గా పనిచేస్తున్న తెలుగు ఐపీఎస్ అధికారి డా. జీవీ సందీప్ చక్రవర్తి నాయకత్వంలో జైష్-ఇ-మహమ్మద్ ఉగ్రవాద మాడ్యూల్‌ను ధ్వంసం చేసిన సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఆంధ్రప్రదేశ్ కర్నూల్‌కు చెందిన ఈ తెలుగు ఐపీఎస్ అధికారి తొలుత వైద్యుడు. ఆ తర్వాత పోలీసు అధికారిగా మారిన ధీరుడు. ఆయన అప్రమత్తత, వేగంగా స్పందించే గుణం భారీ ఉగ్ర కుట్రను బయటపెట్టింది. వైట్ కోట్ (వైద్యులు) టెర్రర్‌గా వ్యవహరిస్తున్న జైష్ మాడ్యూల్ ఉగ్రవాదాన్ని వెలుగులోకి తేవడంలో డా. సందీప్ చక్రవర్తి కీలక పాత్ర పోషించారు. అక్టోబర్ 19న శ్రీనగర్‌లోని నౌగామ్-బున్పోరా ప్రాంతంలో జైష్-ఎ-మహమ్మద్ పేరిట పోస్టర్లు వెలిసాయి. ఈ పోస్టర్లలో భద్రతా దళాలను హెచ్చరిస్తూ.. "తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని రాసి ఉంది. 2019లో ఆర్టికల్ 370 రద్దు చేసినప్పటి నుంచి అలాంటి పోస్టర్లు చాలా అరుదుగా మాత్రమే కనిపించేవి. ఈ నేపథ్యంలో ఎస్పీ చక్రవర్తి దీన్ని తేలిగ్గా తీసుకోలేదు. 'కమాండర్ హంజాలా భాయ్' అనే జైష్ ఉగ్రవాది సంతకంతో ఉన్న ఈ పోస్టర్లు ఒక పెద్ద కుట్రకి సూచనగా భావించారు. వెనువెంటనే, ఎక్స్‌ప్లోసివ్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, ఆర్మ్స్ యాక్ట్‌ల కింద కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా ముగ్గురు ఓవర్‌గ్రౌండ్ వర్కర్లను (ఓజీడబ్ల్యూలు) అరెస్ట్ చేశారు. విచారణలో భాగంగా మౌల్వీ ఇర్ఫాన్ అహ్మద్‌ను ప్రశ్నించగా.. మల్టీ-స్టేట్ (జైష్) నెట్‌వర్క్‌ను బహిర్గతమైంది. ఇది జమ్మూ కాశ్మీర్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లలో వ్యాపించి ఉంది. తదుపరి దశలో పుల్వామా డాక్టర్ ముజమ్మిల్ అహ్మద్ గనై (ఫరీదాబాద్ మెడికల్ కాలేజీలో పనిచేస్తున్నవాడు), క్వాజిగుండ్‌కు చెందిన డాక్టర్ ఆదీల్ అహ్మద్ రతర్, లఖ్‌నౌకు చెందిన డాక్టర్ షాహీన్ సయీద్‌లను అరెస్ట్ చేశారు. మౌల్వీ ఇర్ఫాన్ ఇంటిపై జరిపిన దాడిలో టెలిగ్రాం ఛానల్ ద్వారా పాకిస్తాన్‌లోని జైష్ ఉగ్రవాది ఉమర్ బిన్ ఖత్తాబ్‌తో సంబంధాలను గుర్తించారు. మొత్తం 9 మంది అరెస్టులతో పాటు, 2,900 కేజీలకు పైగా పేలుడు పదార్థాలు, బాంబ్ తయారీ సామగ్రి, రెండు ఏకే సిరీస్ రైఫిల్స్ పట్టుకున్నారు. ఇది రెడ్ ఫోర్ట్ సమీపంలో జరిగిన బ్లాస్ట్‌కు, దీని వెనుక ఉన్న సీరియల్ బ్లాస్ట్ ప్లాన్‌కు కీలక ఆధారంగా మారింది. ఈ కుట్ర రెండు సంవత్సరాల నుంచి రూపొందిందని, ఆపరేషన్ సిందూర్ తర్వాత ఢిల్లీలో బహుళ బ్లాస్ట్‌లు జరపాలని జైష్ ప్లాన్ చేసిందని పోలీసులు తెలిపారు. పుల్వామా డాక్టర్ ఉమర్ మొహమ్మద్ రెడ్ ఫోర్ట్ బ్లాస్ట్‌లో ఉపయోగించిన కారును నడిపినట్లు సీసీటీవీ ద్వారా గుర్తించారు. మృతదేహానికి తల్లిదండ్రులతో నిర్వహించిన టెస్టు కూడా ఈ విషయాన్ని ధృవీకరించింది.

ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్‌లో జన్మించిన డా. జీవీ సందీప్ చక్రవర్తి తండ్రి డా. జీవీ రామగోపాల్ రావు (ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్‌ఎంఓ), తల్లి పీసీ రంగమ్మ (ఆరోగ్య శాఖ అధికారి)లు పబ్లిక్ సర్వీస్‌లో ఉన్నారు. 2010లో కర్నూల్ మెడికల్ కాలేజీ నుంచి ఎంబీబీఎస్ పూర్తి చేసి, ఒక సంవత్సరం ప్రాక్టీస్ చేసిన తర్వాత 2014లో ఐపీఎస్‌లో చేరాడు. జమ్ము-కాశ్మీర్‌లో పూంచ్‌లో ఏఎస్‌పీ, కూప్వారాలో ఎస్పీ, కుల్గామ్, అనంతనాగ్, శ్రీనగర్‌లో ఎస్పీలుగా పనిచేశాడు. ఆపరేషన్ మహాదేవ్‌లో పహల్గామ్ దాడి చేసిన ముగ్గురు ఉగ్రవాదులను ఎదుర్కొని హతమార్చిన జమ్ము-కాశ్మీర్ పోలీసు టీమ్‌కు నాయకత్వం వహించారు. ఆరు ప్రెసిడెంట్స్ పోలీస్ మెడల్స్ (గాలెంట్రీ కోసం), నాలుగు జెకే పోలీస్ మెడల్స్ (మెరిటోరియస్ సర్వీస్ కోసం) పొందాడు. 2025 ఆగస్టు 14న ఆరో గాలెంట్రీ మెడల్ అందుకున్నాడు. ఏఐఏ పోలీసులలో 'ఆపరేషన్స్ స్పెషలిస్ట్'గా పిలుస్తారు. అతని వ్యూహాత్మక మేధస్సు, వెనువెంటనే స్పందించే తత్వం ఈ ఆపరేషన్‌లో కీలకం.

# వేములవాడలో దర్శనాలు బంద్

కరీంనగర్, నవంబర్ 14, దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన క్షేత్రం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయం. నిత్యం వేల మంది స్వామివారి దర్శనానికి వస్తుంటారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా భక్తులు భారీగా వస్తారు. అయితే ఇటీవలే ఆలయ విస్తరణ పనులు చేపట్టారు. దీంతో భీమేశ్వరాలయంలో దర్శనాలు కల్పిస్తున్నారు. అయితే తెల్లవారుజాము నుంచి అధికారులు భక్తులకు దర్శనాలు నిలిపవేశారు. దేవస్థానం విస్తరణ, అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. భక్తుల ప్రవేశం నిలిపివేసినా ఆలయంలో ప్రతిరోజు జరుగే వైదిక కార్యక్రమాలు, కైంకర్యాలు అర్చకులు మార్పు లేకుండా నిర్వహిస్తున్నారు. పవిత్రత కాపాడేందుకు ఆలయ పరిసరాల్లో భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. విస్తరణ పనుల భద్రత దృష్ట్యా ఆలయ ప్రాంగణం చుట్టూ ఇనుప రేకులతో రక్షణ వలయాన్ని ఏర్పాటు చేశారు. ప్రధాన ద్వారం సహా అన్ని మార్గాల గేట్లు మూసివేయబడగా, పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాట్లు చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ దేవస్థానంలో గత కొన్ని రోజులుగా ఆలయ అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయి. ఆలయ విస్తీర్ణాన్ని పెంచనున్నారు. ప్రస్తుత ఆలయం 20 గుంటల్లో ఉన్నది. అయితే విస్తరణలో భాగంగా 4 ఎకరాల 2 గుంటలు పెరగనుంది. ఆలయ మూసివేత విషయంలో చాలా రోజులుగా తీవ్ర అయోమయాన్ని సృష్టిస్తున్నారు. గతంలోనే ఆలయాన్ని మూసివేసినప్పుడు భక్తుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తం అయింది. ఈ నేపథ్యంలో బీజేపీతోపాటు హిందూ సంస్థలు కూడా అభ్యంతరం వ్యక్తం చేశాయి. తర్వాత యథావిధిగా భక్తులకు దర్శనానికి అనుమతించారు. ఇదిలావుంటే ఆలయం మూసివేస్తే స్పష్టమైన ప్రకటన ఇవ్వాలని భక్తులతో పాటు హిందూ సంస్థ డిమాండ్ చేస్తున్నాయి. కానీ అలా చేయకుండానే మళ్లీ బుధవారం రోజు అకస్మాత్తుగా ఆలయాన్ని మూసివేశారు. దీంతో భక్తుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. కనీసం ఎన్ని రోజులపాటు ఆలయాన్ని మూసివేస్తామని విషయాన్ని ప్రకటించడం లేదు. రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులు సమాచారం లేకపోవడంతో భీమేశ్వరాలయంలో స్వామి వారిని దర్శించుకుంటున్నారు. అందుకోసం ఏర్పాట్లు కూడా చేశారు. దర్శనం తో పాటు కోడె మొక్కులు, కుంకుమ పూజలు, ఇతర అభిషేకాలు అక్కడే నిర్వహిస్తున్నారు. ప్రధాన ఆలయ పరిసర ప్రాంతంలో కూల్చివేతలు మొదలయ్యాయి. అయితే ఎన్ని రోజులపాటు భక్తుల దర్శనానికి అనుమతి ఇచ్చే విషయంలో స్పష్టత కరువైంది. ఈ దర్శన విషయంలో భక్తులు తీవ్ర అయోమయానికి గురవుతున్నారు. గతంలో కూడా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సరైన క్లారిటీ ఇవ్వలేదు బుధవారం నుంచి దర్శనాన్ని నిలిపివేసిన అధికారులు ఎన్ని రోజులపాటు నిలిపివేస్తామని విషయాన్ని ప్రశ్నిస్తే సమాధానాన్ని దాటవేస్తున్నారు. భక్తులందరూ కూడా అభివృద్ధి పనులను స్వాగతిస్తున్నారు కానీ ఎన్ని రోజుల పాటు పనులు కొనసాగుతాయి. ఎప్పటి వరకు మూసివేస్తారో అనే అంశాన్ని తేల్చలేకపోతున్నారు. ప్రస్తుతానికి ప్రధాన ఆలయంలో స్వామివారి రథాన్ని ప్రదర్శించారు. అందులో స్వామివారితో పాటు అమ్మవారు వినాయకుడి నమూనా విగ్రహాలు ఉన్నాయి పక్కనే ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేశారు. గర్భగుడిలో జరుగుతున్న పూజలను లైవ్ టెలికాస్ట్ చేస్తున్నారు. ప్రధాన ఆలయానికి వచ్చిన భక్తులు ఈ రథంతోపాటు భీమేశ్వర ఆలయాన్ని దర్శించుకుంటున్నారు. ప్రధాన ఆలయంలో ఉన్న గేట్లన్నింటిని కూడా క్లోజ్ చేశారు. అభివృద్ధి పనులు జరుగుతున్న కారణంగా ఆలయాన్ని మూసివేసినట్లు ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు. అయితే గర్భగుడి పరిసర ప్రాంతంలో ఎన్ని రోజులపాటు అభివృద్ధి కార్యక్రమాలు సాగుతాయి ఎప్పుడూ ఓపెన్ చేస్తారని అంశంపైనే చర్చ సాగుతుంది. హఠాత్తుగా ఆలయం మూసివేసిన తర్వాతనే భక్తులతో పాటు బీజేపీ నేతలు అభ్యంతర వ్యక్తం చేశారు. ఇప్పుడు కార్తీకమాసం తో పాటు వచ్చే నెలలో సమ్మక్క సారక్క దర్శనం కోసం పెద్ద సంఖ్యలో భక్తులు వేములవాడకు రానున్నారు. భక్తులు ఈ క్రమంలో శివరాత్రి వరకు ప్రధాన ఆలయంలో దర్శనానికి అనుమతి ఇవ్వాలని డిమాండ్ పెరిగింది. అయితే మేము ఎక్కడ ఆలయాన్ని మూసి వేయలేదని స్వామి వారికి పూజలు జరుగుతున్నాయని, అత్యవసరం ఉన్నప్పుడు మాత్రమే దర్శనాలు నిలిపివేస్తున్నామని అధికారులు ప్రకటించారు. కానీ ప్రభుత్వ ప్రకటన రాక భక్తులు ఇంకా అయోమయానికి గురవుతున్నారు. దర్శనాలు ఎన్ని రోజులు నిలిపివేస్తారో అనే విషయాన్ని స్పష్టం చేయాలని భక్తుల నుంచి వస్తున్న ప్రధాన డిమాండ్ప్రధాన ఆలయం మూసివేసినట్లు తమకు తెలియదని భక్తులు చెబుతున్నారు. సడన్ గా ఇక్కడికి వచ్చేవరకు ఆలయం మూసివేసినట్లు ఉందని చెబుతున్నారు దీంతో భీమేశ్వర ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నామని అంటున్నారు. ముందుగానే ఆలయ మూసివేత ప్రకటన ఇస్తే బాగుండేదని అంటున్నారు. దర్శనాలు నిలిపిన నేపథ్యంలో, ఆలయం ముందు ప్రచార రథం, ఎలక్ట్రానిక్ తెర(ఎల్ఈడీ)ఏర్పాటు చేశారు. వీటి ద్వారా భక్తులు స్వామివారి ప్రత్యక్ష రూపాన్ని వీక్షించే అవకాశం కల్పించారు. శ్రీ రాజరాజేశ్వర స్వామివారి సేవలు, కోడె మొక్కులు, విరాళాల స్వీకరణ కోసం సమీపంలోని శ్రీ భీమేశ్వర స్వామివారి ఆలయంలో అన్ని సదుపాయాలు కల్పించారు. భక్తులు అక్కడి ద్వారానే సేవలకు నమోదు చేసుకోవచ్చు. అభివృద్ధి పనులు, భద్రతా అంశాలను ఆలయ ఈవో రమాదేవి, అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షిస్తున్నారు. వారితోపాటు సీఐలు, ఆర్డీవో రాధాబాయి, తహసీల్దార్ విజయప్రకాశ్ తదితర అధికారులు సదరు ప్రాంతంలో సమీక్ష నిర్వహించారు.

## రిలయన్స్ పై ఓఎన్జీసీ ఆరోపణలు

హైదరాబాద్, నవంబర్ 14, రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆయిల్ అండ్ నేచరల్ గ్యాస్ కార్పొరేషన్ బావుల నుండి సుమారు 1.55 బిలియన్ డాలర్ల విలువైన గ్యాస్‌ను దొంగిలించిందని ఆరోపణలు ఎదుర్కొంటోంది. ఈ కేసు నవంబర్ 18న విచారణకు రానుంది. నివేదిక ప్రకారం.. బాంబే హైకోర్టు నవంబర్ 4న సీబీఐ కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, దాని చైర్మన్ ముఖేష్ అంబానీపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేసింది. 2004, 2014 మధ్య కృష్ణ గోదావరి బేసిన్‌లోని యాజమాన్యంలోని బ్లాకులలో రిలయన్స్ ఇండస్ట్రీస్ సైడ్‌వే బావులను తవ్వడం ద్వారా భారీ మోసానికి పాల్పడిందని పిటిషన్ ఆరోపించింది. దీని వలన క్షేత్రాల నుండి గ్యాస్ దొంగిలించబడి రిలయన్స్ బ్లాకులకు బదిలీ చేయబడింది. దొంగతనం, దుర్వినియోగం, నమ్మక ద్రోహం కింద రిలయన్స్, దాని డైరెక్టర్లపై కేసులు నమోదు చేయాలని అఃఎ, ప్రభుత్వాన్ని ఆదేశించాలని పిటిషన్ కోర్టును కోరింది. కుట్ర ముంబైలో జరిగిందని, అందువల్ల దర్యాప్తు చేసే అధికార పరిధి ఉందని పిటిషనర్ వాదించారు. దొంగిలించబడిన గ్యాస్ విలువ 1.55 బిలియన్ డాలర్లకు పైగా ఉందని, దానితో పాటు 174.9 మిలియన్ డాలర్ల వడ్డీ కూడా ఉందని పేర్కొన్న కాంట్రాక్టులు, దర్యాప్తు నివేదికలు, ం.ఖ.షా కమిటీ నివేదికతో సహా కేసుకు సంబంధించిన అన్ని పత్రాలను స్వాధీనం చేసుకోవాలని పిటిషనర్ కోర్టును కోరినట్లు నివేదిక పేర్కొంది. ఈ సమస్య కొత్తది కాదు. 2013లోనే గ్యాస్ దొంగతనాన్ని అనుమానించి ప్రభుత్వానికి నివేదించింది. అయితే రిలయన్స్ ఈ గ్యాస్ స్వభావరీత్యా వలస వెళ్తుందని, అంటే ఇది సహజంగా ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి ప్రవహిస్తుంది, కాబట్టి దానిని తీయడం తప్పు కాదని వాదించింది. ఈ సంవత్సరం ప్రారంభంలో రిలయన్స్ ఇండస్ట్రీస్ ఈ వివాదంలో మధ్యవర్తిత్వంలో గెలిచింది. అయితే ఫిబ్రవరి 14న ఢిల్లీ హైకోర్టు జారీ చేసిన ఒక ఉత్తర్వులో ఇది ప్రజా విధానానికి, భారతదేశ ప్రయోజనాలకు విరుద్ధమని పేర్కొంటూ ఈ నిర్ణయాన్ని రద్దు చేసింది. అమెరికన్ కన్సల్టెన్సీ సంస్థ డెగోలియర్ అండ్ మాక్‌నాటన్ నివేదిక రిలయన్స్ అనుమతి లేకుండా క్షేత్రాల నుండి గ్యాస్‌ను వెలికితీసిందని నిర్ధారించడం కూడా గమనించదగ్గ విషయం.

# ట్రెండింగ్ లో బాయి లోన బల్లి పలికే

హైదరాబాద్, నవంబర్ 14, ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తున్న వాటిలో ఫోక్ సాంగ్స్ మొదటి స్థానంలో ఉన్నాయి. సినిమా ఇండస్ట్రీలో ఎలాంటి ఆల్బమ్స్ అయితే వస్తాయో ఫోక్ ఇండస్ట్రీ లో సైతం గొప్ప పాటలు వస్తున్నాయి. ఒక పాటను మించి మరొక పాట రావడంతో సోషల్ మీడియాలో వైరల్ గా మారి చాలామంది ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఇక ఇలాంటి క్రమంలోనే సూపర్ సక్సెస్ అయిన ఫోక్ సాంగ్స్ ను సినిమాల్లో వాడుకుంటున్న సందర్భాలు చాలానే ఉన్నాయి. ఫోక్ సాంగ్స్ పడటంలో తనకంటూ ఒక సపరేట్ క్రేజ్ ను సంపాదించుకున్న మంగ్లీ తన వాయిస్ తోనే కాకుండా తన స్టెప్పులతో కూడా ప్రేక్షకులను అలరిస్తోంది. ఇక ఫోక్ ఇండస్ట్రీలో తన పాటతో ఆటతో ఆకట్టుకుంటున్న మంగ్లీ నుంచి మరొక కొత్త పాట వచ్చింది. 'బాయి లోన బల్లి పలికే' అనే సాంగ్ కు సంబంధించిన మేకింగ్ వీడియో ఇప్పుడు సోషల్ మీడియా విపరీతంగా వైరల్ అవుతోందిఈ వీడియో సాంగ్ కనుక వచ్చినట్లయితే మాత్రం యూట్యూబ్ మొత్తం షేక్ అవుతుందని చెప్పడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు. ఆ ట్యూన్ కు తగ్గట్టుగా లిరిక్స్ అందించినట్టుగా తెలుస్తోంది? ప్రతి లిరిక్ లో కూడా తెలంగాణ భావాలు కనిపిస్తున్నాయి. ఫోక్ హిస్టరీ లోనే ఇలాంటి ఒక సాంగ్ రాలేదంటూ చాలామంది కామెంట్స్ చేస్తున్నారు.ఇక ఈ వీడియో సాంగ్ కి కనుక గొప్ప గుర్తింపు లభిస్తే మాత్రం ఇంకా చాలా గొప్ప ఫోక్ సాంగ్స్ పుట్టుకొచ్చే అవకాశం ఉంది. ఇంకా మంగ్లీ నుంచి ప్రతి సంవత్సరం ఒకటి రెండు ఫోక్ సాంగ్స్ వస్తున్నాయి. ఇక ఇలాంటి క్రమంలోనే ఆమె చేస్తున్న సాంగ్స్ కి ప్రేక్షకుల నుంచి విశేషమైన స్పందన వస్తోంది. ఇటు ఫోక్ సాంగ్స్ చేస్తూనే దేవుళ్ళ పాటలను కూడా పాడుతూ ప్రేక్షకులను అలరిస్తోంది. మంగ్లీ అంటే ప్రేక్షకుల్లో ఫోక్ సింగర్ గా ఒక ప్రత్యేకమైన గుర్తింపు పడిపోయింది. అప్పుడప్పుడు సినిమాల్లో పాటలు పాడుతున్నప్పటికి ఆమెకు ఫోక్ సింగర్ గానే మంచి ఐడెంటిటి దక్కుతోంది. ఇక దీన్ని కాపాడుకుంటూ ముందుకు వెళితే ఆమె ఫోక్ సింగర్ గా టాప్ రేంజ్ లో ముందుకు దూసుకెళ్లడం పక్కా అనేది కన్ఫామ్ గా తెలిసిపోతోంది? ఇక ఇలాంటి సాంగ్స్ రావడం వల్లే ఫోక్ ఇండస్ట్రీ కూడా ముందుకు వెళ్తోంది. అలాగే వీటి వల్ల మన పల్లె పాటలని, మట్టి వాసనని వెలికి తీసి చూసినా భావం కలుగుతోంది?

# ట్రాఫిక్ కష్టాలకు చెక్...

హైదరాబాద్, నవంబర్ 14, తెలంగాణ రాజధాని, విశ్వనగరం హైదరాబాద్‌లో రోజు రోజుకూ ట్రాఫిక్ రద్ద పెరుగుతోంది. ఇక వర్షాకాలంలో సమస్య మరింత తీవ్రంగా ఉంటోంది. ఈ నేపథ్యంలో కొత్త కంపెనీలు రావడానికి కాస్త ఆలోచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్లు, రైల్ కనెక్టివిటీ పెంచడంతోపాటు, ఎయిర్ కనెక్టివిటీ కోసం ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేస్తోంది.

ఐటీ కారిడార్లలో ఆధునిక రవాణా పరిష్కారాల వైపు అడుగేస్తోంది. ప్రత్యేకంగా, లాస్ట్ మైల్ కనెక్టివిటీని సులభతరం చేసేందుకు స్కైవాక్‌లు, మోనోరైలు సమన్వయ ప్రణాళిక సిద్ధమవుతోంది. సైబరాబాద్, గచ్చిబౌలి, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాలు ప్రస్తుతం ఉద్యోగులు, పర్యాటకులు ఎక్కువగా సందర్శించే కేంద్రాలుగా ఉన్నాయి. మెట్రో లేదా పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ స్టేషన్‌ల నుంచి ఆఫీసు సముదాయాల వరకు సులభ చలనం అందించేందుకు స్కైవాక్‌లను ప్రతిపాదిస్తున్నారు. ఇవి పాదచారులకు మాత్రమే కాకుండా సైక్లింగ్ మార్గాలుగా కూడా ఉపయోగపడేలా రూపకల్పన చేయనున్నారు.ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న మోనో రైలు ప్రాజెక్టు, పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో అమలు కానుంది. ఈ రైలు ఐటీ కారిడార్లతో పాటు సమీప నివాస సముదాయాలను అనుసంధానం చేస్తుంది. దీంతో భారీ రాకపోకల ఒత్తిడి తగ్గే అవకాశం ఉంది. మోనో రైలు నెట్‌వర్క్ ద్వారా మెట్రోకు అనుసంధానం సులభమవుతుంది.స్కైవాక్‌లు నిర్మాణానికి సంబంధించి ప్రభుత్వ యత్నాలకు ప్రధాన సవాలు భవన యాజమాన్యాల అనుమతులు, ప్రైవేట్ కమర్షియల్ బిల్డింగ్ ఓనర్లు అనుకూలిస్తే నిర్మాణం వేగంగా సాగుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రాజెక్టులను కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్) ఫండ్స్ ద్వారా అమలు చేసే అవకాశం ఉంది. ఉన్నతాధికారుల సమాచారం ప్రకారం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ప్రణాళికలను త్వరలో ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రం ఆధునిక పట్టణ మౌలిక సదుపాయాల దిశగా దూసుకుపోవాలనే లక్ష్యంతో, ఈ ప్రాజెక్టులను ప్రాధాన్యంగా చూడాలని ప్రభుత్వం నిర్ణయించింది.

స్కైవాక్‌లు, మోనోరైలు ప్రాజెక్టులు పూర్తి స్థాయిలో అమలైతే హైదరాబాద్ అంతర్జాతీయ ప్రమాణాల నగర రవాణా మోడల్ వైపు అడుగేస్తుంది. ఉద్యోగులకు సమయ, భద్రత, సౌలభ్యం కలిపిన ఆధునిక ప్రయాణ పద్ధతులు అందుబాటులోకి వస్తాయి. ఈ ప్రణాళిక ఐటీ హబ్‌లను సదుపాయాలతో మాత్రమే కాక, సమర్థమైన రవాణా అందుబాటులోకి వస్తుంది.

సిటీలో కొత్త పేర్లు

అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులు, పరిశ్రమలకు అనువైన వాతావరణం, పటిష్టమైన భద్రతతో కూడిన భౌగోళికంగా కేంద్ర స్థానంలో ఉన్న హైదరాబాద్ ప్రపంచవ్యాప్త పెట్టుబడిదారులకు ఉత్తమ గమ్యస్థానమని సీఎం వివరించారు. దేశంలోనే పెద్ద సంఖ్యలో యువత, వేగవంతమైన వృద్ధి రేటు తెలంగాణలో ఉన్నాయని పేర్కొన్నారు. జీసీసీలకు (గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్స్) హైదరాబాద్ ముఖ ద్వారంగా నిలిచిందని తెలిపారు.సదస్సులో ప్రదర్శించిన 'తెలంగాణ రైజింగ్ 2047 విజన్' అంతర్జాతీయ వ్యాపార వర్గాలను, ముఖ్యంగా సిస్కో మాజీ సీఈవో జాన్ ఛాంబర్స్ను ఆకట్టుకుంది. తెలంగాణను ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యాన్ని అధ్యక్షుడు ముఖేష్ ఆఘి ప్రశంసించారు. ఆయన డిసెంబరు 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు హాజరుకానున్నట్లు ప్రకటించడం ఈ విజన్‌కు లభిస్తున్న అంతర్జాతీయ మద్దతుకు నిదర్శనం.అత్యున్నత జీవన ప్రమాణాలతో కూడిన అంతర్జాతీయ స్థాయి నగరంగా హైదరాబాద్‌ను నిలపడమే తన ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని సీఎం పునరుద్ఘాటించారు. 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మించడం ద్వారా హైదరాబాద్ దేశంలోనే నూతన నగరంగా మారుతుందని తెలిపారు. మూసీ నదీ పునరుజ్జీవనం పూర్తయితే.. లండన్ తరహా రివర్‌ఫ్రంట్‌ల మాదిరే హైదరాబాద్ నైట్ ఎకానమీ కొత్త దశలోకి ప్రవేశిస్తుందని వివరించారు. డ్రై పోర్ట్, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్ (ఆర్ఆర్ఆర్), రేడియల్ రోడ్లు, మాన్యుఫ్యాక్చరింగ్ జోన్ వంటి కీలక ప్రాజెక్టుల పురోగతిని సీఎం వివరించారు.

# టెట్ నోటిఫికేషన్ రిలీజ్

హైదరాబాద్, నవంబర్ 14, లంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయ వృత్తిలో చేరాలని చదువుతున్న అభ్యర్థులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. డీఎస్సీ రాయడానికి అర్హత సాధించే టెట్ నోటిఫికేషన్ మరోసారి విడుదల చేసింది. ఇప్పటికే జూన్‌లో ఒకసారి టెట్ నిర్వహించింది. ఇప్పుడు మరోసారి ఈ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ పరీక్ష రాబోయే ఉపాధ్యాయ నియామకాలకు కీలకంగా మారనుంది. ఈసారి కూడా టెట్‌ను పూర్తిగా ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్ష విధానంలో నిర్వహిస్తున్నారు. ఇది ఒకసారి అర్హత సాధిస్తే ఈ సర్టిఫికెట్‌కు జీవితకాలం చెల్లుబాటు కానుంది. రాష్ట్రంలో ప్రభుత్వ, మండల పరిషత్, జిల్లా పరిషత్, ప్రైవేట్ ఎయిడెడ్, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1 నుంచి 8వ తరగతి వరకు ఉపాధ్యాయులుగా పనిచేయడానికి టెట్ అర్హత తప్పనిసరి. విద్యారంగాన్ని ప్రక్షాళన చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం, అధునాతన సాంకేతిక పద్ధతులను ఉపయోగిస్తూ, పారదర్శకంగా టెట్ నిర్వహణకు సిద్ధమైంది. అప్లికేషన్ ప్రక్రియ నవంబర్ 15, 2025 నుంచి ప్రారంభమవుతుంది.సాంప్రదాయక ఓఎంఆర్ (ఫాఓఫ్) విధానానికి స్వస్తి చెప్పి, ఈసారి టీజీ-టెట్ పూర్తిగా ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్ష జూన్‌లో టెట్ నిర్వహించింది. ఇప్పుడు కూడా అదే విధానంలో టెట్ జరగనుంది.

ముఖ్యమైన తేదీలు మరియు సమయాలు:

? ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు ప్రారంభం: 15.11.2025.

? దరఖాస్తు సమర్పణ, ఫీజు చెల్లింపు తుది గడువు: 29.11.2025.

? పరీక్ష సమయాలు: ఉదయం 9.00 ఒఓ నుంచి 11.30 ఒఓ వరకు, మధ్యాహ్నం 2.00 ఖఓ నుంచి 4.30 ఖఓ వరకు (ప్రతి సెషన్ 2 గంటల 30 నిమిషాలు).

×పరీక్ష తేదీలు:- జనవరి 2026

పరీక్ష సమయాల్లో మార్పు లేదు; ప్రతి పేపర్‌కు 2 గంటల 30 నిమిషాల సమయం కేటాయిస్తారు. అభ్యర్థులు తమకు నచ్చిన పరీక్షా కేంద్రం (జిల్లా) ప్రాధాన్యతను ఆన్‌లైన్ దరఖాస్తులో సమర్పించవచ్చు, అయితే సామర్థ్యాన్ని బట్టి కేంద్రాలను కేటాయించే అధికారం కన్వీనర్‌కు ఉంటుంది.టెట్ స్కోర్ జీవితకాలం చెల్లుబాటు అవుతుంది. ఉద్యోగంలో 20% వెయిటేజీ ఉంటుంది. టీచర్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ లో ఈ టెట్ స్కోర్‌కు 20 శాతం వెయిటేజీ ఇస్తారు. అంటే, టెట్ పరీక్షలో అధిక మార్కులు సాధించడం ద్వారా అభ్యర్థులు ప్రభుత్వ ఉపాధ్యాయ కొలువు సాధించడంలో 20 శాతం విజయాన్ని ఇప్పటికే దక్కించుకున్నట్లే. అందుకే, ఇది కేవలం అర్హత పరీక్ష మాత్రమే కాదు, ఉద్యోగాన్ని నిర్ణయించే కీలకమైన మెట్టుగా అభ్యర్థులు భావించాలి.

ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?

టీజీ-టెట్ 2025లో రెండు పేపర్లు ఉంటాయి:

1. పేపర్-ఎ: 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు బోధించాలనుకునే వారికి.
2. పేపర్-ఎఎ: 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు బోధించాలనుకునే వారికి. 1 నుంచి 8 తరగతుల వరకు బోధించాలనుకునే వారు రెండు పేపర్లూ రాయాల్సి ఉంటుంది.

అర్హతలు: అభ్యర్థులు తప్పనిసరిగా డి.ఎల్.ఎడ్ (ఆ.ఇశ్రీ ఇట.)/ డి.ఎడ్ (ఆ.ఇట.) / బి.ఎడ్ (ఃఇట.) / లాంగ్వేజ్ పండిట్ లేదా తత్సమాన అర్హతలను కలిగి ఉండాలి. అంతేకాకుండా, ప్రస్తుతం ఈ కోర్సుల ఫైనల్ ఇయర్ చదువుతున్న అభ్యర్థులు కూడా ఈ పరీక్షకు హాజరు కావడానికి అర్హులే.మునుపటి టెట్‌లలో క్వాలిఫై అయిన అభ్యర్థులు కూడా తమ స్కోర్‌ను మెరుగుపరుచుకోవడానికి ఈ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. అయితే, కేవలం టెట్‌లో ఉత్తీర్ణత సాధించినంత మాత్రాన ఉద్యోగానికి ఎటువంటి హక్కు లభించదు.

# సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభం

విశాఖపట్నం ఏయూ ఇంజినీరింగ్ కళాశాల గ్రౌండ్స్లో 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ఘనంగా ప్రారంభమైంది. ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సదస్సును ప్రారంభించారు. భాగస్వామ్య సదస్సుకు కేంద్ర మంత్రులు పీయూష్ గోయెల్, రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు హజరయ్యారు. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, సీఎస్ విజయానంద్, సీఐఐ అధ్యక్షుడు రాజీవ్ మెమానీ, సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ పాల్గొన్నారు.

విశిష్ట అతిథులుగా కరణ్ అదానీ, యూసఫ్ అలీ, బాబా కల్యాణి తదితర దిగ్గజ పారిశ్రామిక వేత్తలు, దేశవిదేశాలకు చెందిన ప్రతినిధులు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు , పెట్టుబడిదారులు వచ్చారు.

# 13 కోట్ల రామప్ప ఐలాండ్ కు కొత్త సొబగులు

వరంగల్, నవంబర్ 14, తెలంగాణ ప్రభుత్వం యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దీని కోసం సుమారు 62 కోట్ల రూపాయలు కేటాయించగా.. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రామప్ప కోసం భారీగా నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. సాస్కీ పథకం ద్వారా.. ఇక్కడ సరస్సులో ఉన్న ఐలాండ్ సుందరీకరణకు ఏకంగా రూ.13 కోట్లు కేటాయిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణ ప్రభుత్వం పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలకు కొదవలేదు. అయితే గతంలో వాటిని పెద్దగా పట్టించుకోక అభివృద్ధికి ఆమడ దూరంలో ఆగిపోయాయి. ఈక్రమంలో తెలంగాణలో అధికారంలో ఉన్న రేవంత్ సర్కార్.. పర్యాటక రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తోంది. అలానే తెలంగాణలోని కొన్ని పర్యాటక ప్రాంతాలు యునెస్కో గుర్తింపు పొందాయి. అలాంటి వాటి సుందరీకరణకు ప్రభుత్వం భారీగా నిధులు ఖర్చు చేసేందుకు ముందుకు వస్తోంది. దీనిలో భాగంగానే తాజాగా యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయ అభివృద్ధిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి సారించాయి. ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం రామప్ప ఆలయ అభివృద్ధి కోసం భారీగా నిధులు కేటాయించగా.. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం కూడా రామప్ప కోసం పెద్ద మొత్తంలో నిధులు కేటాయించింది.యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప ఆలయ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక ప్రాధాన్యతనిస్తున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దీని కోసం భారీగా నిధులు కేటాయించింది. ప్రసాద్ పథకం కింద రూ.62 కోట్లతో ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ పనులు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా.. తాజాగా తెలంగాణ ప్రభుత్వం.. సాస్కీ పథకం ద్వారా రామప్ప సరస్సులోని దీవి సుందరీకరణ కోసం రూ.13 కోట్లు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రి సీతక్క ఈ పనులను ప్రారంభించారు. వచ్చే సంవత్సరం అనగా 2026, మార్చి చివరి నాటికి దీవి సుందరీకరణ పనులు పూర్తి చేయాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. రామప్ప సరస్సు మధ్యలో ఏడు ఎకరాల విస్తీర్ణంలో ఈ దీవి విస్తరించి ఉంది. దీన్ని అభివృద్ధి చేసి.. పర్యాటకుల కోసం ఆకర్షణీయంగా తీర్చిదిద్దనున్నారు. బోటింగ్ పాయింట్ నుంచి సుమారు 2 కిలోమీటర్ల దూరంలో ఈ దీవి ఉంది. ఇక్కడకి పర్యాటకులను ఆకర్షించడం కోసం ఈ దీవిలో అనేక సౌకర్యాలు కల్పించనున్నారు.సుందరీకరణ పనుల్లో భాగంగా.. ఈ దీవిలో సుమారు 30 అడుగుల ఎత్తైన శివపార్వతుల విగ్రహాలు ఏర్పాటు చేయనున్నారు. అత్యాధునిక సదుపాయాలతో కూడిన రెస్టారెంట్, సీతాకోక చిలుకల గార్డెన్ కూడా నిర్మిస్తున్నారు. బోటింగ్ పాయింట్ నుంచి ఐలాండ్ వరకు నిర్మాణ సామగ్రిని తరలించడానికి ఆంధ్రప్రదేశ్ నుంచి రెండు ప్రత్యేక బోట్లు, లారీలను తెప్పించారు.ఈ దీవిలో పిల్లలు ఆడుకోవడానికి ఆట వస్తువులు, నీటిలో ఆడుకునేందుకు పరికరాలు, ఆహ్లాదకరమైన వాతావరణం కోసం పది పగోడాలు, పచ్చదనంతో కూడిన నడక మార్గాలు, విశ్రాంతి గదులు, క్యాంటీన్, తాగునీటి సదుపాయాలు కల్పించబోతున్నారు. ఈ పనులను క్షేత్రా కన్సల్టెంట్ అనే ప్రైవేట్ సంస్థ చేపట్టింది. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఈ పనులు జరుగుతున్నాయి. వచ్చే ఏడాది మార్చి నాటికి ఇవి పూర్తి కానున్నాయి.

# కల్లు డిపోల బాగోతాలు

నిజామాబాద్, నవంబర్ 14, అందరూ ఉన్నా అల్లుడి నోట్లో శని అన్న చందంగా తయారైన మూడవ కల్లు డిపో సభ్యుల పరిస్థితి. ఎలాగంటే.. రాష్ట్ర రాజకీయాల్లో నిజామాబాద్ జిల్లా నేతల హవా నడుస్తోంది. కీలకమైన పదవులన్నీ జిల్లా నేతలకే దక్కాయి.కానీ, 'అందరూ ఉన్నా అల్లుడి నోట్లో శని' అన్నట్లుగా, సొంత జిల్లా కేంద్రంలోని మూడవ కల్లు డిపో సభ్యులకు, కార్మికులకు, గౌడ కుటుంబాలకు మాత్రం న్యాయం జరగడం లేదనే ఆవేదన సర్వత్రా వ్యక్తమవుతోంది. సొంత సామాజిక వర్గానికి (గౌడ) చెందిన వ్యక్తే పీసీసీ పగ్గాలు చేపట్టినా, తమ గోడును పట్టించుకోవడం లేదని బాధితులు వాపోతున్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన నేతలు అత్యంత కీలక స్థానాల్లో ఉన్నారు. వీరి జాబితా చూస్తే: బొమ్మ మహేష్ కుమార్ గౌడ్: సాక్షాత్తూ రాష్ట్ర కాంగ్రెస్ సారథి (టీపీసీసీ అధ్యక్షులు) మరియు గౌడ సామాజిక వర్గానికి చెందిన వారు. పీ. సుదర్శన్ రెడ్డి: మాజీ మంత్రి మరియు ప్రస్తుతం ఆరు హామీలు, సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వ సలహాదారుగా ఉన్నారు.షబ్బీర్ అలీ: మాజీ మంత్రి మరియు ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. ఇతర నేతలు: వీరితో పాటు జిల్లాకు చెందిన మరో ఐదుగురు వివిధ కార్పొరేషన్లకు రాష్ట్ర చైర్మన్లుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. జిల్లా మేజిస్ట్రేట్: ఇక, జిల్లా పరిపాలనా అధినేతగా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ఉన్నారు. ఇంత మంది 'పెద్దలు' జిల్లాకు చెందిన వారే అయినా, నిజామాబాద్ నడిబొడ్డున ఉన్న మూడవ కల్లు డిపో సమస్యను పరిష్కరించడంలో మాత్రం విఫలమవుతున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి.కొంతకాలంగా నిజామాబాద్ మూడవ కల్లు డిపో నిర్వహణ, సభ్యుల హక్కులు మరియు కార్మికుల సంక్షేమం విషయంలో అనేక వివాదాలు నడుస్తున్నాయి. డిపో నిర్వహణలో పారదర్శకత లోపించిందని, కొందరికే లబ్ధి చేకూర్చేలా వ్యవహారాలు నడుస్తున్నాయని, అర్హులైన గౌడ కుటుంబాలకు, కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని సభ్యులు ఆరోపిస్తున్నారు. గతంలో కూడా ఈ డిపో అనేకసార్లు వార్తల్లో నిలిచింది. తమకు న్యాయం చేయాలని బాధితులు జిల్లా స్థాయి అధికారుల నుండి రాష్ట్ర స్థాయి నేతల వరకు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యంగా ఉందని అంటున్నారు.సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు, నేతలున్న ఈ తరుణంలో జరుగుతున్న కొన్ని పరిణామాలు బాధితులలో మరిన్ని సందేహాలను, ఆందోళనను రేకెత్తిస్తున్నాయి.ఇటీవలే, జిల్లాకు చెందిన ఓ ఉన్నతాధికారి, డిపో విషయాల్లో 'విజ్ఞానవంతుడు' అని చెప్పుకునే ఒక్క వ్యక్తిని మాత్రమే పిలిచి రహస్యంగా మంతనాలు జరపడం తీవ్ర చర్చనీయాంశం అయింది. సమస్యను అందరితో చర్చించి పరిష్కరించకుండా, ఏకపక్షంగా ఒక్కరితోనే మాట్లాడటం వెనుక ఆంతర్యం ఏమిటని మిగతా సభ్యులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా, రాష్ట్ర స్థాయిలో చక్రం తిప్పుతున్న జిల్లా నేతలు, ప్రభుత్వ సలహాదారులు, మరియు జిల్లా కలెక్టర్ ఈ విషయంలో తక్షణం స్పందించాలని, మూడవ కల్లు డిపో వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపి, నష్టపోయిన గౌడ కుటుంబాలకు, కార్మికులకు న్యాయం చేయాలని జిల్లా ప్రజానీకం కోరుకుంటోంది. లేనిపక్షంలో, ఇంత మంది పెద్దలు అధికారంలో ఉండి ఏం లాభం అనే నిందను వారు మోయక తప్పదు.

# మంచిర్యాల కాంగ్రెస్ లో గలాటలు

అదిలాబాద్, నవంబర్ 14, మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి కాంగ్రెస్ లో ఇటీవల వరుసగా చోటుచేసుకున్న పరిణామాలు తీవ్ర చర్చనీయాశంగా మారాయి. ఈ నేపథ్యంలో పార్టీ ప్రతిష్టను బజారుకీడ్చాయి. ఇలాంటి సంఘటలు పార్టీ శ్రేణుల్లో తీవ్ర గందరగోళం రేపాయి. తల నొప్పిగా మారిన అసమ్మతిపై ఎమ్మెల్యే ప్రధానంగా దృష్టి పెట్టారని సమాచారం. బెల్లంపల్లిలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అమ్మకం కోసం ఓ కాం గ్రెస్ యువ నేత మహిళా నేత (కొమురక్క) తో మంతనాల వ్యవహారంపై ఎమ్మెల్యే గడ్డం వినోద్ సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది.వారి సంభాషణ వీడియో బెడిసికొట్టి కాంగ్రె స్ పార్టీ, ముఖ్యంగా ఎమ్మెల్యే, అతని పీఏల పరువు ప్రతిష్టకి భంగం చేసిన యువ నేతపై చర్యలు తీసుకోవాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇటీవల ఈ విషయంపై స్వయంగా ఎమ్మెల్యే పీఏ కొమురక్కతో మాట్లాడిన ఆడియో కూడా వైరల్ అయ్యింది. ఇప్పుడి ఇదే పట్టణంలో సంచలనమైంది. రూ. 3 లక్ష లు ఇస్తే డబుల్ బెడ్రూం ఇళ్లు రెండు ఇప్పి ద్దాం.., ఎవరైనా మీ వార్డులో ఉంటే చెప్పు అని కొమురక్కతో అన్న మాటల ఆడియో బయటకు ఎలా వెళ్ళిందనే దానిపై ఆరా తీయడం ఆసక్తిగా మారింది...ఈవిషయంపై ఎమ్మెల్యే గడ్డం వినోద్ చాలా కోపంగా ఉన్న ట్టు కూడా అర్థమవుతుంది. అందుకే పీఏ రంగంలోకి దిగారు. కొమురక్కకు కాల్ చేసి జరిగిన విషయం తెలుసు కున్నారు. సదరు యువనేతను సార్ (ఎమ్మెల్యే), మీతో(పీఏ) టచ్‌లోనే ఉంటారు కదా..? మీ బలంతోనే కదా ఆయన అలా చేశారు... ఇందులో నా నా పాత్రేమి లేదు. అతని మాటలు నమ్మితే మోసపోయేదాన్ని అని కూడా ఆమె వాపోయారు...మీకు దగ్గరనే భావంతోనే ఆయన అలా వ్యవహరించాడనీ మొఖం పట్టుకుని పీఏను నిలదీసింది. అంతే కాకుండా పార్టీ కోసం, ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలుపు కోసం ఎంత పని చేశా మో... మా హస్బెండ్ ఎంత కష్టపడ్డాడో మీకు బాగా తెలుసు కదా..? పార్టీలో కష్టపడే కార్యకర్తలకు మీరేమీ విలువ ఇవ్వడం లేదు కూడా అని విరుచుకుపడ్డారు. మీరు ఎవరికీ ప్రాధాన్యత ఇస్తున్నారో బాధ గా ఉందని ఆవేదనను పీఏతో కొమురక్క వెళ్లబోసుకున్నారు. సరే.. వీడియో బయటకు ఎలా వెళ్ళిందని మళ్లీ వీడియో లీక్ పై సదరు పీఏ దృష్టి మళ్లించారు. ఈ వీడియో ఎలా బయటకు వచ్చిందో, ఈ విషయం నాకు ఎందుకు చెప్పలేదూ.. పోనీ సారుకు కూడా మీరు చెప్పవచ్చు కదా.. ఎందుకని చెప్పలేదు... సార్‌నూ నేరుగా కలిసే చనువు ఉంది కదా.. అని మాట్లాడగా సదరు మహిళా నేత కొమురక్క మీరు మమ్ములను అస్సలు పట్టించుకోవడమే లేదాయే..ఎలా చెప్పేద నీ.. గట్టిగానే సమాధానం ఇవ్వడంతో అలా కాదు మీ ప్రాధాన్యత మీకు ఉంది, మీకో సిస్టర్‌గా చెబుతున్నా, మా వైపు మిస్టిక్ లు ఏమైనా ఉంటే.. పరిశీలించుకొంటామని మళ్ళీ కలుద్దామని సంభాషణ ముగించారు. ఏదేమైనా డబుల్ బెడ్ రూమ్‌ల వ్యవహారం కాంగ్రెస్‌లో ఎవరి పుత్తెలు తెంపుతుందోనని ఆ పార్టీ శ్రేణుల్లో ఒకింత ఉత్కంఠత, ఆందోళన రేకెత్తిస్తుంది.ఇదిలా ఉంటే ఇదే వ్యవహారాన్ని ఆసరా చేసుకుని మాజీ మున్సిపల్ చైర్మె న్ మత్తమారి సూరిబాబు బహిరంగంగా నే కాంగ్రెస్ పార్టీ, ముఖ్యంగా ఎమ్మెల్యేను ఇరకాటంలో పడే విధంగా చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది. సూరిబాబు వ్యాఖ్యలు అధికార పార్టీ శ్రేణుల్లో తీవ్ర కలకలం రేపాయి. అటు కొమురక్క ఆడి యో, ఇటు సూరిబాబు సొంత పార్టీ లీడర్ల ధిక్కార వ్యవహారం అప్రతిష్ట పాలు చేస్తున్నట్టు భావిస్తున్నారు. ఈ రెండూ సన్నివే శాలను క్రమశిక్షణ ఉల్లంఘన దృష్టితోనే చూస్తున్నారని తెలుస్తోంది.ఈ కోణంలోనే చర్యలు ఉంటాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ పరిణామాలపై ఎమ్మె ల్యే స్పందించడం తప్పనిసరిగా కనిపిస్తున్నది. చర్యలు ఎలా ఉంటాయో.. అసలు ఉండవో అనే అభిప్రాయాలు లేకపోలేదు. కాంగ్రెస్ లో చెలరేగిన అసమ్మతికి ఫుల్ స్టాప్ ఈ మేరకు ఉంటుందో చూడాలి మరి. తన పరంగా ఎమ్మెల్యే ఆత్మావలోకనం చేసుకుంటారా..? లేదా మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతుందా..? ఏమి డిసైడ్ చేస్తారో.. కాంగ్రెస్ శ్రేణుల్లో టెన్షన్ నెలకొంది.

## విశాఖ చేరుకున్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

విశాఖపట్నం ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ శుక్రవారం విశాఖపట్నం చేరుకున్నారు. అయనకు గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఘనస్వాగతం పలికారు. రెండు రోజులపాటు జరిగే సీఐఐ భాగస్వామ్య సదస్సు ను అయన ప్రారంభించారు.

## నెహ్రూకు టీపీసీసీ నివాళులు

నిజామాబాద్ భారత తొలి ప్రధానమంత్రి జవహర్లాల్ నెహ్రు జయంతి సందర్భంగా నెహ్రూ పార్క్ వద్ద గల ఆ మహనీయుని విగ్రహానికి టీపిసిసిఅధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి, షబ్బీర్ అలీ, ఉర్దూ అకాడమి చైర్మెన్ తాహెర్బిన్, తదితరులు భారీ గజ మాలతో నివాళులు అర్పించారు.

# అభివృద్ధిని కోరుకున్న జూబ్లీ హిల్స్ ఓటర్లు

## ఢిల్లీ లో దోస్తీ ఇప్పుడు గల్లీలో కూడా దోస్తీ

## మంత్రి పొన్నం ప్రభాకర్



హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజా పాలన ప్రభుత్వ కార్యక్రమాల ఆలోచన సరళి ,ఆ నియోజకవర్గ అభివృద్ధి కి ఆకాంక్షించి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తున్నారు. కంటోన్మెంట్ మాదిరి ఇక్కడ అభివృద్ధి కోసం ప్రజలు ఆలోచించారని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు.

సానుభూతి, బీఆర్ఎస్ డైవర్షన్ పాలిటిక్స్ చేయడం ద్వారా మహిళలను సెంటిమెంట్ వాడుకోవడానికి అన్ని రకాల ప్రయత్నం చేశారు. అయినా కాంగ్రెస్ పార్టీ సన్న బియ్యం,రేషన్ కార్డులు పంపిణీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీలేని రుణాలు,ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇళ్లు ,ఉద్యోగ నియామకాలు గ్రామీణ ప్రాంతాల్లో రైతాంగానికి తీసుకున్న నిర్ణయాలు ఆర్థిక సంక్షోభం ఉన్నప్పటికీ ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు ప్రజలు మాకు అండగా ఉన్నారు. మా ప్రభుత్వం అన్ని అంశాలు క్షేత్ర స్థాయిలో చేరేలా పని చేస్తున్నాం.. ఈ పలితం ప్రభుత్వ కార్యక్రమాలకు నిదర్శనం. బీఆర్ఎస్ బ చేసిన దుష్ప్రచారం పరిగణనలోకి తీసుకొని మా ప్రభుత్వం మరింత బలంగా పని చేస్తుంది. ఓడిపోతున్నామని అసహనంతో ప్రతిపక్ష పార్టీ రిగ్గింగ్ ఆరోపణలు చేసింది.. వాళ్ళే మా పార్టీ కార్యాలయం పై దాడి కి ప్రయత్నం చేశారు. మీ సంగతి చూస్తా అనే మాటలు ఆశ్చర్యం కలిగించింది. పోలీసులు మా నాయకులు అక్కడ ఉండవద్దు అని కేసులు పెట్టారు.. వాళ్ళు అనేక మంది బయట వాళ్ళు ఉన్నారు.. సికింద్రాబాద్ కార్పొరేటర్ అక్కడే ఉండి టీవీ లకు బైట్ ఇచ్చారని అన్నారు. వాళ్ళే అన్ని రకాల ప్రయత్నాలు చేశారు.. అసహనంతో ఇలా మాట్లాడుతున్నారు. కంటోన్మెంట్ ప్రజలు అభివృద్ధి ఆకాంక్షించి గెలిపించారు.. ఇక్కడ జూబ్లీహిల్స్ ప్రజలు అభివృద్ధి ఆకాంక్షించి గెలిపిస్తున్నారు. ఓవరాల్ గా కాంగ్రెస్ పార్టీ మంచి మెజారిటీ తో గెలుస్తుంది. ముందు నుండి చెప్తున్నట్టు బీజేపీ కి 10 వేల ఓట్లు కూడా రావు అని చెప్పాం.. కిషన్ రెడ్డి ఎంపీ కేంద్ర మంత్రి బీఆర్ఎస్ తో కుమ్మక్కయ్యారు.. పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి సహకరించినందుకు కిషన్ రెడ్డి గురు దక్షిణ కింద బీఆర్ఎస్ కి సహకరించారు.. దీనికి కిషన్ రెడ్డి జవాబు చెప్పాలి. ఢిల్లీ లో దోస్తీ గల్లీలో కుస్తీ ఉండే ఇప్పుడు గల్లీలో కూడా దోస్తీ గా మారింది. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కొరకు సహకస్తే మంచిది.. లేకపోతే తెలంగాణ ప్రజలు మీ ఆఫీస్ కి తాళాలు వేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.

# శ్రీవారి అభిషేక సేవలో పలువురు ప్రముఖులు

తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం శ్రీవారి అభిషేక సేవలో రాష్ట్ర మంత్రి నారాయణ., సింగపూర్ మంత్రి కె. షణ్ముగం., మలేషియా ఎంపీ గణపతి రావు.,శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి లు వేర్వేరుగా కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

# రోడ్డుపై చెత్త వేస్తే ఫైన్

హైదరాబాద్, నవంబర్ 14, హైదరాబాద్‌లో చెత్త నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు జాతీయ హరిత ట్రైబ్యునల్ జీహెచ్ఎంసీకి పెద్ద షాక్ ఇచ్చింది. వ్యర్థాల యాజమాన్యంలో పర్యావరణ నిబంధనలు పాటించకపోవడంతో నగర బల్దియాపై లక్ష రూపాయల ఫైన్ విధించింది. ప్రజలకు చెత్త వేయడంపై జరిమానాలు విధించే అదే బల్దియాపై ఇప్పుడు ఎన్జీటీ శిక్షా దండనకు గురవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఈ వివాదానికి జవహర్‌నగర్ డంపింగ్ యార్డు కేంద్ర బిందువు అయింది. హైదరాబాద్ నగరంలో ప్రతి రోజూ ఉత్పత్తయ్యే వేల టన్నుల చెత్తను శాస్త్రీయంగా వేరు చేయకుండానే, నేరుగా అక్కడికి తరలిస్తున్నారని స్థానికులు ఆరోపించారు. చెత్త కారణంగా గాలి, నీరు, నేల కలుషితమవుతున్నాయని, ఆరోగ్య సమస్యలు పెరుగుతున్నాయని వారు ఎన్జీటీకి కంప్లైంట్ చేశారు ఎన్జీటీ తాజాగా విచారణ జరిపి జీహెచ్ఎంసీపై జరిమానా విధించడమే కాకుండా, జవహర్‌నగర్ యార్డుకు చెత్త తరలింపును తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించింది. అయితే నగరంలో చెత్త సేకరణ పూర్తిగా ఆగిపోతే ప్రజా ఆరోగ్యానికి ప్రమాదం ఏర్పడుతుందని జీహెచ్ఎంసీ విన్నవించుకుంది. దాంతో ట్రైబ్యునల్ కఠినమైన షరతులతో తాత్కాలిక ఉపశమనం ఇచ్చింది. ఇకపై చెత్తను యార్డులో యథేచ్ఛగా వేయకూడదని? ఇప్పటికే పేరుకుపోయిన చెత్తపై క్యాపింగ్ ప్రక్రియ (చెత్తను కప్పి, శాస్త్రీయంగా మూసివేయడం) తక్షణమే చేపట్టాలని ఆదేశించింది. అలాగే వ్యర్థాలను వేర్వేరు విభాగాలుగా సేకరించి, 'వేస్ట్ టు ఎనర్జీ' ప్రాజెక్టులు వేగవంతం చేయాలని కూడా సూచించింది. ఈ తీర్పుతో బల్దియా అధికారులు తాత్కాలిక ఊరట పొందినా, సమస్య మాత్రం ఇంకా పూర్తి స్థాయిలో పరిష్కారమవలేదు. ప్రతిరోజూ ఉత్పత్తి అయ్యే వేల టన్నుల వ్యర్థాలను శాస్త్రీయంగా నిర్వహించడం నగర పాలక సంస్థకు సవాలుగా మారింది. భవిష్యత్తులో ఈ వ్యవస్థను మరింత పటిష్టంగా మార్చకపోతే, పర్యావరణ సమస్యలు తీవ్రమవుతాయనే హెచ్చరికగా ఎన్జీటీ తీర్పు నిలిచింది

# సీఎం నితీష్ కాదా...

పాట్నా, నవంబర్ 14, (న్యూస్ పల్స్) 20 ఏళ్లుగా బిహార్ సీఎం పీఠంపై కూర్చున్న నితీష్ కుమార్.. ఇక ఆ స్థానం నుంచి తప్పుకోనున్నారా. బీజేపీ, జేడీయూలతో కూడిన ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో జేడీయూ పార్టీ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్, వెంటనే డిలీట్ చేయడం ఇప్పుడు బిహార్ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశం అయింది. ఇంతకీ జేడీయూ ఏం ట్వీట్ చేసింది. తర్వాత ఎందుకు డిలీట్ చేసింది. బిహార్ సీఎం కుర్చీ.. ఇక నితీష్ కుమార్‌కు దూరమైనట్లేనా అనేది ఈ స్టోరీలో చూద్దాంబిహార్‌లో ఎన్డీఏ కూటమి ప్రభంజనం సృష్టిస్తోంది. ఏకంగా 200 స్థానాలకు పైగా ఆధిక్యంలో దూసుకెళ్తూ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. ఈ క్రమంలోనే ఇప్పుడు బిహార్ ముఖ్యమంత్రి ఎవరు అనే ప్రశ్న తలెత్తుతోంది. అయితే అంతా మళ్లీ నితీష్ కుమార్‌కే ముఖ్యమంత్రి పదవి అని పేర్కొంటున్నప్పటికీ.. ఎన్డీఏ కూటమి మాత్రం ఎన్నికల ప్రచారంలో ఎక్కడా తమ సీఎం అభ్యర్థి ఎవరు అనేది వెల్లడించలేదు. ఈ నేపథ్యంలోనే ఇప్పుడు సీఎం కుర్చీ ఎవరికి ఇస్తారు అనేది తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మొత్తానికి ఎన్నికల్లో చెరో 101 స్థానాలు తీసుకుని పోటీ చేసి.. ఘన విజయం సాధించిన ఎన్డీఏ కూటమి.. బిహార్ ముఖ్యమంత్రి కుర్చీపై ఎవరు కూర్చోబెడుతుందని ఆ రాష్ట్ర ప్రజలకు మాత్రమే కాకుండా.. మొత్తం దేశ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ, జేడీయూ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమి అత్యధిక స్థానాలు కైవసం చేసుకుని విజయాన్ని దాదాపు ఖరారు చేసింది. ఇక ముఖ్యమంత్రి, మంత్రివర్గం ప్రమాణ స్వీకారం ఎప్పుడు అనే చర్చ ఇప్పుడు మొదలైంది. మొత్తం 243 స్థానాల్లో బీజేపీ, జేడీయూ చెరో 101 స్థానాల్లో పోటీ చేశాయి. ఇందులో బీజేపీకి 91 సీట్లు, జేడీయూ 79 స్థానాలు ఇప్పటివరకు గెలుచుకుంది. ఈ నేపథ్యంలోనే బిహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి గెలుపును పేర్కొంటూ జేడీయూ (జనతాదళ్ యునైటెడ్ ) పార్టీ ఒక ట్వీట్ చేసింది. అయితే ఆ వెంటనే దాన్ని డిలీట్ చేయడంతో.. బిహార్ రాజకీయాలు రసవత్తరంగా మారాయి.బిహార్‌లో ఎన్డీఏ కూటమి సాధించిన రికార్డు స్థాయి విజయంతో కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే నితీష్ కుమార్ ముఖ్యమంత్రి అని.. ఇప్పుడు ఎప్పుడూ అంటూ జేడీయూ ఎక్స్‌లో ఒక పోస్ట్ పెట్టింది. దానికి నితీష్ కుమార్‌తో ఉన్న ఒక ఫోటోను కూడా షేర్ చేసింది. అయితే కొన్ని నిమిషాల వ్యవధిలోనే ఆ ట్వీట్‌ను జేడీయూ డిలీట్ చేసింది. ఇదే ఇప్పుడు సరికొత్తకు చర్చకు దారితీసింది.ఇప్పుడే కాదు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమిలో కీలకంగా ఉన్న జేడీయూ అధినేత నితీష్ కుమార్‌కే ముఖ్యమంత్రి పదవి అని అంతా భావించారు. కానీ బిహార్ ఎన్నికల ప్రచారంలో బీజేపీ హైకమాండ్ గానీ, జేడీయూ గానీ.. ముఖ్యమంత్రి అభ్యర్థి నితీష్ కుమార్ అని ఎక్కడా ప్రకటించలేదు. దీనికితోడు 74 ఏళ్ల నితీష్ కుమార్ ఆరోగ్యం కూడా ఒక సమస్యగా మారింది. ఈ నేపథ్యంలోనే ఈ ఎన్నికల్లో ఎన్డీఏ గెలిచినా.. సీఎం నితీష్ కుమార్ ఉండరు అనే ప్రచారం కూడా అంతకుముందు జరిగింది. అందుకే సీఎం అభ్యర్థిని ముందుగా ప్రకటించలేదనే ఊహాగానాలు వెలువడుతున్నాయి.అయితే ఈ ప్రచారాన్ని మాత్రం జేడీయూ నేతలు కొట్టిపారేస్తున్నారు. బిహార్ సీఎం ఎప్పటికీ నితీష్ కుమార్ అంటూ స్పష్టం చేస్తున్నారు. 2005 నుంచి ఇప్పటివరకు బిహార్ ముఖ్యమంత్రిగా నితీష్ కుమార్ ఉన్నారని.. ఇప్పుడు కూడా ఆయనే ఈ పదవిని అలంకరిస్తారని పేర్కొంటున్నారు. మరోవైపు.. బీజేపీ నేతలు మాత్రం బిహార్ సీఎం ఎవరు అనే దానిపై ఇంకా స్పందించడం లేదు.

# పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాలకు ఎస్క్రో ఖాతా

### వేగంగా అనుమతులిస్తాం... అవసరమైన మేరకు భూములిస్తాం
### ఎర్త్ మినరల్స్ నుంచి ఎరో స్పేస్ వరకు ఏపీలో అపార అవకాశాలుఒప్పందాలు చేసుకుందాం...
### భవిష్యత్ అవసరాలపై ప్రణాళికలు రూపొందిద్దాం
### బిజినెస్ ఎక్స్‌పోల నిర్వహణ కోసం విశాఖలో ఆంధ్రా మండపం
### అరకు అందాలు చూడండి... కాఫీ రుచిని ఆస్వాదించండి
### బీహార్ రాష్ట్రంలో మళ్లీ ఎన్డీఏ గెలిచింది... అభినందనలు
### రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

విశాఖపట్నం, నవంబర్ 14: రాష్ట్రంలో వివిధ పరిశ్రమలు ఏర్పాటు చేసే సంస్థలకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎస్క్రో ఖాతాలు ఓపెన్ చేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ ప్రోత్సాహకాలకు సావరీన్ గ్యారెంటీ ఇస్తామని వెల్లడించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి జరగనున్న రెండు రోజుల సీఐఐ భాగస్వామ్య సదస్సును భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఈ వేదికగా సీఎం చంద్రబాబు ఈ కీలక ప్రకటనలు చేశారు. 30వ సీఐఐ భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."522 మంది విదేశీ ప్రతినిధులు, 72 దేశాల నుంచి ప్రతినిధులు వచ్చారు. 2,500 మంది పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాల ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. భారత్‌లో విశాఖ అత్యంత సుందరమైన నగరం. సుందరమైన బీచ్‌లు, కొండలు, ప్రకృతి వనరులు ఉన్న ప్రాంతం. అత్యంత సురక్షిత నగరంగా ఇటీవలే రేటింగ్ కూడా విశాఖకు వచ్చింది. భారత్‌లో పెట్టుబడులకు గేట్ వేగా ఆంధ్రప్రదేశ్ నిలుస్తోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడులను ఆకర్షించటంలో భారత్ ఇప్పుడు అగ్రగామిగా ఉంది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానంలో ఏపీలో పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. రియల్ టైమ్‌లో అనుమతులు ఇవ్వటంతో పాటు వేగంగా పరిశ్రమలు నిర్మించేలా చూస్తున్నాం. పది సూత్రాల ఆధారంగా పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నాం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు.డ్రోన్ ట్యాక్సీలను అందుబాటులోకి తెచ్చేలా ప్రణాళికలు"ప్రపంచవ్యాప్తంగా ఐటీ కంపెనీలను భారతీయులే నడిపిస్తున్నారు. ఏపీలో త్వరలోనే క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నాం. వచ్చే రెండేళ్లలో క్వాంటం కంప్యూటర్లకు అవసరమైన పరికరాలను కూడా ఉత్పత్తి చేసేలా ప్రయత్నం చేస్తున్నాం. డ్రోన్, ఎలక్ట్రానిక్, ఏరోస్పేస్, స్పేస్, సెమీ కండక్టర్స్, డిఫెన్స్ కారిడార్లను ఏర్పాటు చేసి రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షిస్తున్నాం. అలాగే గ్రీన్ ఎనర్జీ రంగంలో 160 గిగావాట్ల విద్యుత్ ఉత్పాదన లక్ష్యంగా పని చేస్తున్నాం. సౌర, పవన, పంప్డ్ ఎనర్జీలతో పాటు బ్యాటరీ ఎనర్జీ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నాం. ఆర్థిక వ్యవస్థలను నిర్మించటంతో పాటు సంపద సృష్టించటంలో కలసి పని చేద్దాం. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఆర్గానిక్ ఉత్పత్తులు, పర్యాటకం ఇలా వేర్వేరు రంగాల్లో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని పారిశ్రామికవేత్తలను కోరుతున్నాను. గూగుల్ అతిపెద్ద డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేస్తోంది. డీప్ టెక్నాలజీ రంగంలోనూ విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయి. ఏరో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రత్యేకంగా క్లస్టర్లను ఏర్పాటు చేసి ప్రోత్సాహం అందిస్తున్నాం. త్వరలోనే భారత్‌లో అది కూడా ఏపీ నుంచి డ్రోన్ ట్యాక్సీలను ప్రారంభిస్తాం. ఏపీలో రేర్ ఎర్త్ మినరల్స్ అపారంగా ఉన్నాయి. ఈ రంగంలో పెట్టుబడులకు ఆస్కారం ఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటకం, లాజిస్టిక్స్ రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులకు అవకాశాలు. పోర్టులు, డ్రైపోర్టులు, అంతర్గత జలరవాణా, హెల్త్ కేర్ తదితర రంగాల్లో ప్రాజెక్టులు ఏర్పాటు చేసుకోవచ్చు. అగ్రిటెక్, ఈవీ టెక్ లాంటి రంగాల్లో పెట్టుబడులకు కూడా విస్తృతమైన అవకాశాలను వినియోగించుకోవాలని కోరుతున్నాను."అని సీఎం చెప్పారు.

# పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయి

### రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్
### ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్

విశాఖపట్నం ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోంది. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుంది. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోందని ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అన్నారు.

శుక్రవారం అయన 30వ సిఐఐ భాగస్వామ్మ సదస్సులో ప్రసంగించారు.

ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ అభివృద్ధికి - సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు హైదరాబాద్ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామి ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయి. ఇ-గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయి. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇదే సరైన సమయం అని అందరికీ పిలుపునిస్తున్నాను. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుంది. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తాం. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుంది. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదమనిఅ అన్నారు.

# జాతీయ బాలల దినోత్సవ శుభాకాంక్షలు

## ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విజయవాడ చిన్నారులందరికీ జాతీయ బాల దినోత్సవ శుభాకాంక్షలు. కల్మషం లేని మనసులు చిన్నారులకే సొంతమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. . మంచి ఆలోచనలు పెంపొందేలా బాలల చుట్టూ ఆరోగ్యకర వాతావరణం ఉండాలి. పాఠశాల స్థాయి నుంచి వారికి మనో వికాసం కలిగేలా స్వేచ్ఛాయుతమైన, ఆహ్లాదకరమైన పరిస్థితులు తీసుకురావాలి. నైతిక విలువలతో కూడిన విద్యను అందించడం తప్పనిసరి. మన దేశ సంస్కృతి సంప్రదాయాల విలువలు తెలియచెప్పాలి. అప్పుడే భవిష్యత్ పౌరులు సామాజిక బాధ్యత కలిగినవారై, దేశ భక్తిపూరితంగా మనో నిబ్బరంగా ఉంటారు. ఈ బాధ్యతను కూటమి ప్రభుత్వం చేపడుతుందని అన్నారు.

# జూబ్లీహిల్స్ ఫలితంపై మంత్రి సీతక్క వ్యాఖ్యలు



హైదరాబాద్ జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్లో కాంగ్రెస్ అఖండ విజయం సాధించటంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. 10 ఏళ్లు రాష్ట్రానికి ఏమి చేయని బీఆర్ఎస్.. కాంగ్రెస్ పై తప్పుడు ప్రచారం చేసినా ప్రజలు విశ్వసించలేదన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి బీసీ బిడ్డ అని అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి అన్నారు. కాంగ్రెస్ బుల్డోజింగ్ పార్టీ అని కేటీఆర్ ప్రచారం చేసినా ప్రజలు పట్టించుకోకుండా కాంగ్రెస్ కు పట్టం కట్టారని తెలిపారు.

## ప్రకాశం పోలీసులు, బీడీ ఉ డాగ్ స్క్వాడ్ ప్రత్యేక చెకింగ్లు



ఒంగోలు ప్రకాశం జిల్లా పోలీసులు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని మార్కాపురం పట్టణంలో బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ సహకారంతో విస్తృతంగా చెకింగ్లు నిర్వహించారు. మార్కాపురం రైల్వే స్టేషన్, చెన్నకేశవ స్వామి దేవాలయ పరిసర ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు, లగేజ్ బ్యాగులు, పార్సిళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టి తనిఖీలు చేపట్టారు. ప్రతి ప్రాంతాన్ని డాగ్ స్క్వాడ్ సిబ్బంది సూక్ష్మంగా పరిశీలించగా, బీడీ టీమ్ బాంబు నిర్వీర్య పరికరాలతో అన్ని ప్రాంగణాలను సురక్షితంగా పరిశీలించింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నిరంతర విజిబుల్ పోలీసింగ్ కొనసాగిస్తున్నాము. ప్రజలు ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లేదా వ్యక్తులు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలి. ప్రజల భద్రత మా ప్రాధాన్యం అన్నారు. ఈ చెకింగ్ కార్యక్రమంలో మార్కాపురం పోలీస్ అధికారులు, బీడీ టీమ్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

## అపోలోలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం



చిత్తూరు, నవంబర్ 14: అపోలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (ఏఐఎంఎస్ఆర్) పాథాలజీ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అపోలో నాలెడ్జ్ సిటీ క్యాంపస్‌లోని ఏఐఎంఎస్ఆర్ క్లినిక్‌లో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించారు. అంతర్జాతీయ పాథాలజీ వారోత్సవాలను పురస్కరించుకుని శిబిరాన్ని నిర్వహించగా, వైద్య విద్యార్థులు, నర్సింగ్, బిఎస్సి-ఎంఎల్‌టి, బిపిటి విభాగాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. ఉదయం 9 గంటలనుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు శిబిరం కొనసాగింది. ఈ సమయంలో పెద్ద సంఖ్యలో రక్తదాతలు ముందుకు వచ్చి రక్తదానం చేశారు. రక్తదానం మనుషుల ప్రాణాలను కాపాడే అత్యంత విలువైన సేవ అని పాథాలజీ విభాగం హెచ్‌ఓడీ ప్రొఫెసర్ డాక్టర్ పి. విజయ్‌కుమార్ తెలిపారు. రక్తం అవసరమైనప్పుడు దొరక్క ప్రాణాలు కోల్పోయే ఘటనలు ఇటువంటి కార్యక్రమాల ద్వారా తగ్గుతాయని పేర్కొన్నారు. సమాజంలో రక్తదానంపై అవగాహన పెరగాల్సిన అవసరం ఉందని, యువత ముందుకు వస్తుండటం హర్షణీయమని ఆయన అన్నారు. శిబిరానికి వచ్చిన రక్తదాతలందరికీ అపోలో వైద్య బృందం అవసరమైన రక్తపరీక్షలు నిర్వహించి, సురక్షిత ప్రమాణాలతో రక్త సేకరణ చేపట్టింది. ఆరోగ్యపరంగా వారు ఫిట్‌గా ఉన్నారో లేదో సిబ్బంది నిర్ధారించిన అనంతరం రక్తదానం చేయించారు. పాల్గొన్న రక్తదాతలకు ధృవపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాథాలజీ విభాగానికి చెందిన ప్రొఫెసర్లు డాక్టర్ సీ. ఆర్. సిరాజున్నీసా బేగమ్, డాక్టర్ ఎస్. భావదీప్ కుమార్‌రెడ్డి, ఫ్యాకల్టీ సభ్యులు, వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏపీలో పెట్టుబడులకు ఇదే సరైన సమయం

### అభివృద్ధి-సంక్షేమానికి సీఎం చంద్రబాబు రోల్ మోడల్
### విభజన తర్వాత ఏపీ అభివృద్ధికి చంద్రబాబు పూర్తి ఫోకస్ పెట్టారు
### భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలి... పెట్టుబడులు రావాలి
### రెండో రోజుల భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి
### రెండో రోజుల భాగస్వామ్య సదస్సును ప్రారంభించిన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్



విశాఖపట్నం, నవంబర్ 14: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందకు ఇదే సరైన సమయమని భారత ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ప్రకటించారు. భాగస్వామ్య సదస్సు విజయవంతం కావాలని... పెట్టుబడులు రావాలని ఆకాంక్షించారు. విశాఖపట్నంలో శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు జరగనున్న 30 సీఐఐ భాగస్వామ్య సదస్సును ఉపరాష్ట్రపతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు విశాఖకు చేరుకున్న ఉపరాష్ట్రపతికి, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, మంత్రి నారా లోకేష్ సహా వివిధ మంత్రులు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అలాగే ఆంధ్రా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో నిర్వహిస్తున్న ఈ సదస్సు ప్రాగంణానికి చేరుకున్న ఉపరాష్ట్రపతికి ముఖ్యమంత్రి సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు.. ఉప రాష్ట్రపతిని అల్పాహార విందుకు ఆహ్వానించారు. ఈవిందులో కేంద్రమంత్రులు పీయూష్ గోయల్, రామ్మోహన్నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ మంత్రులు నారా లోకేష్‌తో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు పాల్గొన్నారు. అనంతరం సభా ప్రాంగణంలోని ప్లీనరీ హాల్లో నిర్వహించిన భాగస్వామ్య సదస్సు ప్రారంభోత్సవ సభలో రాష్ట్రపతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్ మాట్లాడుతూ..."ప్రధాని మోదీ నేతృత్వంలో ఆర్థికంగా సుసంపన్నమైన దేశంగా భారత్ ఎదుగుతోంది. సంపద సృష్టిస్తేనే ప్రపంచంలో పేదరిక నిర్మూలన సాధ్యం అవుతుంది. ఏపీలో సుపరిపాలన, అత్యుత్తమ విధానాలనే సీఎం చంద్రబాబు ప్రభుత్వం ఆచరిస్తోంది. అభివృద్ధికి - సంక్షేమానికి సీఎం చంద్రబాబు నాయుడు రోల్ మోడల్. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చంద్రబాబు హైదరాబాద్‌ను గ్లోబల్ ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా ఏపీని అభివృద్ధి చేయడానికి అంతే శ్రద్ధ చూపిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులు సాధించడానికి చంద్రబాబు పారిశ్రామిక వేత్తలు, పెట్టుబడిదారులను ఒప్పిస్తున్నారు. విశాఖలో నిర్వహిస్తున్న పెట్టుబడుల సదస్సు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నాను. దేశం, రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలసి పనిచేస్తున్నాయి. జీఎస్టీ సంస్కరణలు, మౌలిక సదుపాయాల కల్పన వంటివి దేశాభివృద్ధి దోహదం చేస్తున్నాయి. ఫుడ్ ప్రాసెసింగ్, బ్లూ, అగ్రి ఎకనామీ ఇలా వేర్వేరు రంగాల్లో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఏపీలో ఉన్నాయి. ఈ-గవర్నెన్సు, డిజిటల్ ఇన్ ఫ్రా ద్వారా వేగంగా సేవలు అందుతున్నాయి. టెక్నాలజీ నాలెడ్జి డ్రివెన్ ఎకానమీ సాధించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయి. దేశంలోనూ, ఏపీలో పెట్టుబడులు పెట్టడానికి ఇప్పుడు అనుకూల సమయం ఉంది. దీన్ని పారిశ్రామిక వేత్తలు సద్వినియోగం చేసుకోవాలి. వచ్చే రెండు మూడేళ్లలో 3వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుంది. అలాగే అతిపెద్ద స్టార్టప్ ఎకో సిస్టంగానూ భారత్ ఎదుగుతుంది. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పాదనతో ఇంధన రంగంలో స్వయం సమృద్ధి సాధిస్తాం. ప్రతీ దేశంతోనూ భారత్ మైత్రినే కోరుకుంటుంది. అంతా కలిసి ఎదుగుదాం అనే భావన భారతదేశానిది. ఇతరులకు నష్టం కలిగించటం కాదు, ప్రయోజనం కల్పించటం ద్వారా అభివృద్ధి సాధించాలనేది భారత్ నినాదం."అని ఉప రాష్ట్రపతి అన్నారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తూ..."30వ సీఐఐ భాగస్వామ్య సదస్సుకు 8వ సారి ఆంధ్రప్రదేశ్ ఆతిథ్యం ఇస్తోంది. దేశ విదేశాలకు చెందిన ప్రతినిధులు హాజరైన ఈ సదస్సు ప్రపంచ వాణిజ్యాన్ని ప్రతిబింబిస్తోంది. ఫ్యూచర్ రెడీ ఇన్నోవేషన్ రాష్ట్రంగా ఏపీని ముఖ్యమంత్రి చంద్రబాబు తీర్చిదిద్దుతున్నారు. ఈ సదస్సు ద్వారా ప్రతీ ఆలోచనా, ప్రతీ పెట్టుబడి భవిష్యత్ తరాలకు సంపదగా మారాలని కోరుతున్నాను."అని ఏపీ గవర్నర్ అన్నారు.

## అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతాం
## సీఐఐ సదస్సులో పారిశ్రామిక వేత్తలు

విశాఖపట్టణం, నవంబర్ 14, విశాఖలో ప్రారంభమైన రెండు రోజుల భాగస్వామ్య సదస్సులో పాల్గొన్న వివిధ ప్రముఖ సంస్థలకు చెందిన పారిశ్రామిక వేత్తలు ఏపీలో జరుగుతున్న అభివృద్ధి గురించి... పారిశ్రామికాభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం తెచ్చిన పాలసీల గురించి మాట్లాడారు. అదానీ పోర్ట్స్, సెజ్ ఎండీ కరణ్ అదానీ మాట్లాడుతూ... స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌తో ఆంధ్రప్రదేశ్ ఆధునికంగా మారుతోందన్నారు. భారత దేశంలో వేగంగా ఎదుగుతున్న స్టార్టప్ స్టేట్‌గా ఆంధ్రప్రదేశ్ నిలిచిందని కరణ్ అదానీ అభిప్రాయపడ్డారు. దీనికి మార్గదర్శిగా ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యవహరిస్తున్నారని వెల్లడించారు. ఏపీలో డేటా సెంటర్లు, ఓడరేవులు, సిమెంట్ ఉత్పత్తి తదితర రంగాల్లో అదానీ సంస్థ పనిచేస్తోందని వివరించారు. ఏపీ వృద్ధిలో అదానీ సంస్థ కూడా భాగస్వామి అవుతోందని స్పష్టం చేశారు. నైపుణ్యం ఉన్న యువత, మానవ వనరులు, పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా ఏపీని మంత్రి నారా లోకేష్ తీర్చిదిద్దుతున్నారని కరణ్ అదానీ కితాబిచ్చారు.

ఇక జీఎంఆర్ సంస్థ అధినేత గ్రంధి మల్లిఖార్జున రావు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఏపీలో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయాలు వస్తున్నాయన్నారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణంలో భాగస్వామి అయినందుకు సంతోషంగా ఉందని జీఎమ్మార్ అధినేత చెప్పారు. ఇంటిగ్రేటెడ్ ఏరో స్పేస్ ఎకో సిస్టంను ఆంధ్రప్రదేశ్‌లో సిద్ధం చేస్తున్నామని... మెయింటెనెన్స్, రిపేర్స్, ఓవర్ హాలింగ్ సెంటర్ కూడా భోగాపురం ఎయిర్ పోర్టులో వస్తుందని జీఎమ్మార్ సంస్థ అధినేత ప్రకటించారు. ఈ సదస్సులో పాల్గొన్న భారత్ బయోటెక్ ఎండీ, సీఐఐ ఉపాధ్యక్షురాలు సుచిత్రా కె.ఎల్లా మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యంలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమిస్తూ భారత్ ముందుకువెళ్తోందని... గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో స్వయం ప్రతిపత్తి సాధించేలా దేశం ముందడుగు వేస్తోందని చెప్పారు. భాగస్వామ్యం, ఆవిష్కరణలు, విలువ ఆధారిత ఉత్పత్తులతోనే ఆత్మనిర్భర్ భారత్ ఆవిష్కృతం అవుతుందని అభిప్రాయపడ్డారు. కోవిడ్ లాంటి విపత్తు వచ్చినప్పుడు ప్రపంచానికి వాక్సిన్ అందించగలిగిన దేశంగా భారత్ అవతరించిందని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు జీనోమ్ వ్యాలీ లాంటి ఎకోసిస్టమ్‌ను తయారు చేశారని... అదే జీనోమ్ వ్యాలీలో భారత్ బయోటెక్ కోవిడ్‌కు వ్యాక్సిన్ తయారు చేసి అందించిందని సుచిత్రా ఎల్లా వివరించారు. బజాజ్ ఫిన్ సర్వ్ చైర్మన్, ఎండీ సంజీవ్ బజాజ్ ప్రసంగిస్తూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారతదేశానికి గ్రోత్ ఇంజిన్‌లా ముందుందని అన్నారు.

వెయ్యి కిలోమీటర్ల తీరం కలిగిన ఏపీ... ట్రేడ్, టెక్నాలజీ, ఇన్నోవేషన్‌కు గేట్ వే గా ఉంటోందన్నారు. యువతకు అండగా ఉండేలా రాహుల్ బజాజ్ స్కిల్లింగ్ సెంటర్లు... విజయవాడ, విశాఖ, రాజమండ్రి, శ్రీసిటీ, తిరుపతిలో ఏర్పాటు చేస్తామని సంజీవ్ బజాజ్ ప్రకటించారు. భారత్ ఫోర్జ్ జాయింట్ ఎండీ అమిత్ కల్యాణి ప్రసంగిస్తూ... ప్రపంచవ్యాప్తంగా ఏఐ, డేటా యుగం నడుస్తోందని... ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ఏపీ కూడా ఈ రంగాల్లో ముందడుగు వేస్తోందని అన్నారు. ఏపీ వృద్ధిలో భారత్ ఫోర్జ్ కూడా భాగస్వామి అవుతోందని వెల్లడించారు. నౌకా నిర్మాణం, పర్యాటకం లాంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని భారత్ ఫోర్జ్ నిర్ణయించిందని చెప్పారు. ఇప్పటికే డిఫెన్స్ ఉత్పత్తుల తయారీలో ఏపీలో పనిచేస్తున్నామని... రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతకు నైపుణ్యాలు కల్పించే అంశంలోనూ భారత్ ఫోర్జ్ సంస్థ భాగస్వామి అయ్యిందని అమిత్ కల్యాణి వివరించారు. లులూ గ్రూప్ చైర్మన్ యూసఫ్ అలీ మాట్లాడుతూ... ఏపీ ప్రజలు, ముఖ్యమంత్రి చంద్రబాబు కలలకు అనుగుణంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని... రాష్ట్రంలోని వేర్వేరు ప్రాంతాల్లో లులూ గ్రూప్ అత్యాధునిక మాల్స్‌తో పాటు ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేస్తోందని అలీ చెప్పారు. సీఐఐ భాగస్వామ్య సదస్సు సందర్భంగా వివిధ సంస్థలకు చెందిన ప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశాలు నిర్వహించారు. రిలయెన్స్ ఇండస్ట్రీ సంస్థ ఈడీ ఎంఎస్ ప్రసాద్, ఆర్ఐఎల్ సౌతిండియా మెంటార్ మాధవరావుతో చర్చించారు.

౦ఎ డేటా సెంటర్, సోలార్ పవర్ ప్లాంట్, గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటేడ్ ఫుడ్ పార్క్ ఏర్పాటు చేస్తామని రిలయన్? ప్రకటించారు. 1 ఉచి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన రిలయెన్స్..ప్రపంచంలో అత్యంత అధునాతనమైన ఉఖజలు, ౧ఖజలు, ౦ఎ ప్రాసెసర్‌లను హోస్ట్ చేసేలా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఏపీలో ఏర్పాటు చేయబోతున్న ౦ఎ డేటా సెంటర్ కోసం 6 ఉచిజూ సౌర విద్యుత్ ప్రాజెక్టును ఏర్పాటు చేస్తుంది. కర్నూలులో 170 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్క్‌ను ప్రపంచ స్థాయి ఆటోమేటెడ్ సౌకర్యంతో నిర్మించనుంది.

## ఏపీలో పుట్టిన ప్రతి బిడ్డా అదృష్టవంతుడే:
## కేంద్రమంత్రి పీయూష్ గోయల్



విశాఖపట్నం, నవంబర్ 14: భాగస్వామ్య సదస్సు సదస్సులో పాల్గొన్న కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ..."ఏపీ అభివృద్ధి గురించి మాత్రమే కాదు యావత్ భారత దేశం అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు ఆలోచిస్తారు. విజనరీ సీఎం చంద్రబాబు ఉన్న ఏపీలో పుట్టిన ప్రతీ బిడ్డా అదృష్టవంతుడే... వారి భవిష్యత్ అంతా ఉజ్వలమైందే. గ్లోబల్ ట్రేడ్ గేట్ వేగా విశాఖ నిలుస్తోంది. స్టీల్ ఉత్పత్తి, ఆక్వా రంగాల్లో ఈ ప్రాంతం ప్రసిద్ధి చెందింది. 2047 స్వర్ణాంధ్ర విజన్‌తో ఏపీ సాంకేతికంగా, ఆర్థికంగా బలోపేతం అవుతుంది. 2047 నాటికి సుసంపన్నమైన దేశంగా భారత్ అవతరిస్తుంది. టెక్నాలజీ ద్వారా ఈ సుసంపన్నతను సాధిస్తాం. టెక్నాలజీ డెమొక్రటైజేషన్ అనే విధానాన్ని పాటిస్తూ అందరికీ దానిని చేరువ చేస్తున్నాం. భారత్ తెచ్చిన డిజిటల్ పేమెంట్ విధానం ఇప్పుడు చాలా దేశాలు అనుసరిస్తున్నాయి. 30 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులతో సెమీ కండక్టర్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నాం. 104 శాటిలైట్లను ఒకేసారి అంతరిక్షంలోకి పంపిన దేశంగా సాంకేతికతను ప్రజలకు దగ్గర చేస్తున్నాం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ఆ దిశగా పనిచేస్తున్నాం. ఇంజినీరింగ్ నైపుణ్యాలు ఉన్న భారత యువత ప్రపంచ వ్యాప్తంగా సేవలు అందిస్తున్నారు. కోవిడ్ సమయంలో 110 దేశాలకు వ్యాక్సిన్ సరఫరా చేసి భారతీయ భావన వసుధైక కుటుంబం అనే విషయాన్ని నిరూపించాం. స్వేచ్ఛా వాణిజ్యం కోసం వివిధ దేశాలతో ఒప్పందాలు చేసుకుని దానికి అనుగుణంగా వాణిజ్య బంధాలను బలోపేతం చేస్తున్నాం. డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ దిశగా, జీఎస్టీ సంస్కరణలతో ప్రజలందరికీ ఆర్థిక అభివృద్ధి దిశగా పయనిస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా భిన్నమైన పరిస్థితులు ఉన్నా విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను పెద్దఎత్తున భారత్ ఆకర్షిస్తూనే ఉంది. అత్యంత పారదర్శకమైన విధానంలో వాణిజ్యం ఉండాలని మేం కోరుకుంటున్నాం. సీఐఐ సదస్సులతో సరికొత్త పెట్టుబడులు, ఆలోచనలు, ఆవిష్కరణలు రావటం అభినందనీయం. వాణిజ్య ప్రదర్శనలకు, ఎగ్జిబిషన్లు, సదస్సులకు వీలుగా ఢిల్లీలో భారత్ మండపం ఉన్నట్టే ఆంధ్రా మండపం నిర్మించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. బీహార్ ఎన్నికల ఫలితాలు కూడా వచ్చాయి. ప్రధాని మోదీపై ప్రజలు విశ్వాసం ఉంచారు అనడానికి ఈ ఫలితాలే నిదర్శనం. ప్రధాని మోదీపై నమ్మకం ఉంచి, ఎన్డీఏకు పట్టం కడుతున్న బీహార్ ప్రజలకు ధన్యవాదాలు తెలియచేస్తున్నా."అని కేంద్ర మంత్రి పీయూష్ అన్నారు.

## సింగిల్ డిజిట్ కు
## పరిమితమైన కాంగ్రెస్

పాట్నా, నవంబర్ 14, (న్యూస్ పల్స్) దేశంలో కాంగ్రెస్ పార్టీ క్రమంగా కనుమరుగయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఢిల్లీ స్థాయిలోనూ, క్షేత్ర స్థాయిలోనూ ఆ పార్టీ క్రమంగా పట్టు కోల్పోతుంది. ప్రతి రాష్ట్రంలో ప్రాంతీయ పార్టీలపైన ఆధారపడి ఉండటంతో హస్తం పార్టీకి ఈ దుస్థితి పట్టింది. అదే కర్ణాటక, తెలంగాణలో జాతీయ పార్టీగానే కాంగ్రెస్ పోటీ చేసి అధికారంలోకి వచ్చింది. కానీ మిగిలిన చోట్ల ప్రాంతీయ పార్టీలు ఇచ్చే సీట్లపైనే ఆధారపడి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. 2004కు ముందు పరిస్థితులు ఏంటి? 2014 తర్వాత ఏంటి? అన్నది కాంగ్రెస్ పార్టీ పరిస్థితిని చూస్తేనే అర్థమవుతుంది. పదేళ్లు దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ క్షేత్ర స్థాయిలో బలాన్ని పెంచుకోలేకపోయింది నెహ్రూ కాలం నుంచి ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ హయాంలోనూ ఉత్తర్ ప్రదేశ్ లో కాంగ్రెస్ కు మంచి పట్టు ఉండేది. పటిష్టమైన ఓటు బ్యాంకు ఉండేది. కానీ రాను రాను రాహుల్ గాంధీ జమానాకు వచ్చే సరికి ఉత్తర్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఢిల్లీ, మహారాష్ట్ర, ఒడిశా వంటి రాష్ట్రాల్లో తమ పట్టును కోల్పోయింది. ఒకప్పుడు ఈ ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్ పిడికిలి బిగించి గెలిచేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. బీజేపీని తట్టుకోవాలంటే ప్రాంతీయ పార్టీలతో కలసి వెళ్లాలని అనుకోవడమే ఆ పార్టీ తనకు తానే ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి వచ్చింది. కేవలం రాజస్థాన్, మధ్య ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల్లో మాత్రమే ఒంటరిగా పోటీ చేస్తున్న కాంగ్రెస్ మిగిలిన రాష్ట్రాల్లో మాత్రం ప్రాంతీయ పార్టీల మద్దతు కోసం అర్రులు చాస్తుంది. బీహార్ లోనూ కాంగ్రెస్ పార్టీ ఆర్జేడీ బలపడటానికి పరోక్షంగా కారణమయింది. బలమైన కాంగ్రెస్ నేతలు విడిపోయి ప్రాంతీయ పార్టీలు పెట్టుకున్నారు. అది కూడా పార్టీకి ఇబ్బందిగా మారింది. మహారాష్ట్రలోనూ పొత్తులతోనే బరిలోకి దిగింది. ఒకప్పుడు బలమైన నాయకత్వం రాష్ట్రాల్లో ఉండేది. కానీ రానురాను రాష్ట్రాల్లో లీడర్ షిప్ బలహీనంగా మారింది. బీహార్ లోనూ అదే జరిగింది. మహా ఘట్ బంధన్ పేరుతో కూటమి ఏర్పాటు చేసుకున్నప్పటికీ, రాహుల్ కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకూ పాదయాత్ర చేపట్టినప్పటికీ రాష్ట్రాల్లో బలహీనమవుతుంది. కాంగ్రెస్ బీహార్ లో సింగిల్ డిజిట్ కు పడిపోయినా ఆశ్చర్యం లేదు. ఎంఐఎం కంటే తక్కువ స్థానాల్లో లీడ్ లో ఉంది. అదీ నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లోనే అది మెజారిటీలో కనిపిస్తుంది. దీన్ని బట్టి చూస్తే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ క్రమంగా పట్టు కోల్పోతుంది. అందుకే రాహుల్ గాంధీ డైలాగ్ లాగానే కాంగ్రెస్ ఖేల్...ఖతం... బైబై... టాటా... గుడ్ బై... గయా అన్న డైలాగు గుర్తుకొస్తుంది.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కొత్త ఉత్సాహం బలాన్నిచ్చింది

# బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్




నవంబర్ 14 జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తమకు కొత్త ఉత్సాహం, బలాన్నిచ్చిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రజలు స్పష్టంగా తీర్పునిచ్చారని తెలిపారు. ఇది నిజంగా తమకు సానుకూలమైన అంశమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా .. నియోజకవర్గ స్థానిక నాయకత్వం అద్భుతంగా కష్టపడిందని అన్నారు. వారందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత రాజకీయాలకు కొత్త అయినప్పటికీ అద్భుతంగా పనిచేశారని.. పోరాటం చేశారని అన్నారు. ఆమెకు అభినందనలు చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.బీఆర్ఎస్ గత రెండేళ్లుగా ప్రధాన ప్రతిపక్షంగా తన పాత్రను అద్భుతంగా పోషించిందని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం ముందు పెట్టడంలో బలంగా బీఆర్ఎస్ పనిచేస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇది కొనసాగుతుందని చెప్పారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నిజాయతీగా కొట్లాడమని స్పష్టం చేశారు. ఎన్నికలు ఎలా జరిగాయో అందరికీ తెలుసని అన్నారు. ప్రతి సర్వేలో బీఆర్ఎస్ గెలుస్తుందని ఎలా చెప్పింది.. ఆఖరి మూడు రోజుల్లో ఏం జరిగిందో ప్రజలు చూశారని అన్నారు. అయినప్పటికీ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ప్రత్యామ్నయం బీఆర్ఎస్‌నే అని ప్రజలు స్పష్టం చేశారని తెలిపారు. 2014 నుంచి 2023 వరకు దాదాపు ఏడు ఉప ఎన్నికలు జరిగాయని కేటీఆర్ తెలిపారు. ఈ ఉప ఎన్నికల్లో అప్పటి ప్రధాన ప్రతిపక్ష పార్టీ అయిన కాంగ్రెస్ ఒక్క ఉప ఎన్నికల్లో కూడా గెలవలేదని గుర్తుచేశారు. దాదాపు ఐదింటిలో తాము గెలిచామని అన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికలో కూడా ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఒకటి రెండు సీట్లు మాత్రమే వచ్చాయని తెలిపారు. ఈ ఎన్నికల్లో ప్రజల తరఫున వాదనను బలంగా వినిపించామని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలను, ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వ వైఫల్యాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లామని పేర్కొన్నారు. హామీల ఎగవేతను బాకీ కార్డుల రూపంలో ప్రధాన చర్చనీయాంశంగా చేయగలిగామని అన్నారు. ఇది బీఆర్ఎస్ సాధించిన విజయమని స్పష్టం చేశారు.

డైవర్షన్ రాజకీయాలు చేయలేదు

ఎన్నికల్లో లబ్ధి కోసం కులం, మతం పేరుతో డైవర్షన్ రాజకీయాలు చేయలేదని కేటీఆర్ తెలిపారు. బూతులు అస్సలు మాట్లాడలేదని పేర్కొన్నారు. హుందాగా కేవలం ప్రజాసమస్యలపై మాత్రమే కొట్లాడామని తెలిపారు. జనాలకు అవసరమైన పాయింట్లను మాత్రమే చర్చకు పెట్టామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఎంత కవ్వించేందుకు యత్నించినా కూడా సమన్వయం పాటించామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఏం చేశామో కూడా తెలిపామని అన్నారు. 5328 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లెక్కలతో సహా ప్రజల ముందు పెట్టామని అన్నారు. కాంగ్రెస్ ఎగ్గొట్టిన వాటిని కూడా లెక్కలతో సహా ఇంటింటికీ తీసుకెళ్లామని తెలిపారు. బస్సు చార్జీల పెంపుపై నిరసన, బస్తీ దవాఖానాల్లో పర్యటించి ప్రభుత్వ యంత్రాంగంలో చలనం తీసుకొచ్చాం.. హైడ్రా విధ్వంసంపై ప్రభుత్వాన్ని ఎండగట్టాం.. ఆటో అన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చాం. హైదరాబాద్‌లో రోడ్ల దుస్థితి విషయంలో కూడా ప్రభుత్వాన్ని కదిలించాం. శాంతి భద్రతల విషయంలో కూడా మా నిరసనను తెలిపాం.' అని కేటీఆర్ తెలిపారు. ప్రజా సమస్యలనే కేంద్ర బిందువుగా బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని హుందాగా నిర్వహించిందని అన్నారు. తద్వారా ప్రభుత్వం కూడా మాట్లాడకతప్పని అనివార్యత కల్పించామని తెలిపారు. రెండేళ్లలో ఒక్కసారి కూడా సమీక్ష చేయని ముఖ్యమంత్రి.. ఆఖరి రోజు ఆరు గ్యారంటీల మీద సమీక్ష చేయని పరిస్థితి వచ్చిందంటే అది బీఆర్ఎస్ విజయమే అని స్పష్టం చేశారు. రెండేళ్లలో మైనార్టీలకు స్థానం లేదు.. దీనిపై బీఆర్ఎస్ గట్టిగా మాట్లాడి.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇవ్వాల్సిన అనివార్యతను కల్పించామని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రిగ్గింగ్, రౌడీయిజం గెలిచాయి

## కాంగ్రెస్‌ది గెలుపే కాదని.. నైతిక విజయం తనదే: మాగంటి సునీతా



హైదరాబాద్ నవంబర్ 14 జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రిగ్గింగ్, రౌడీయిజం గెలిచాయని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతా గోపీనాథ్ అన్నారు. ప్రతిచోట రిగ్గింగ్ చేయడం వల్లనే కాంగ్రెస్ గెలిచిందని తెలిపారు. కాంగ్రెస్‌ది గెలుపే కాదని.. నైతిక విజయం తనది, బీఆర్ఎస్‌దే అని ఆమె స్పష్టం చేశారు.జూబ్లీహిల్స్ ఎన్నికల కౌంటింగ్ అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో అప్రజాస్వామికంగా ఎన్నికలు జరిగాయని అన్నారు. పోలింగ్ రోజున ఎంతో అరాచకం సృష్టించారని తెలిపారు. ఒక మహిళపై అంతమంది రౌడీయిజం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని అన్నారు. నేను ఏం మాట్లాడినా.. కార్యకర్తలను పరామర్శించినా తప్పుగా ప్రచారం చేశారని మండిపడ్డారు. ఇవాళ ఉదయం నుంచే కౌంటింగ్ హాలులో ఆడవాళ్లపై కాంగ్రెస్ ర్యాగింగ్ మొదలుపెట్టిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిచోట రిగ్గింగ్ చేయడం వల్లనే కాంగ్రెస్ గెలిచిందని అన్నారు. ఒక మహిళపై కాంగ్రెస్ నేతలు రౌడీ రాజకీయం చేశారని అన్నారు. ప్రజలను కాంగ్రెస్ భయభ్రాంతులకు గురిచేసిందని తెలిపారు. గత ఎన్నికలు, ప్రస్తుత ఎన్నికలకు మధ్య తేడా ఏంటో ప్రజలు గమనించారని అన్నారు. తనకు మద్దతుగా నిలిచిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## మేడ్చల్ మల్కాజిగిరి వైద్య ఆరోగ్య శాఖలో సపోర్టింగ్ స్టాఫ్ నియామకాలు

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖలో జాతీయ ఆరోగ్య మిషన్%-%టిడి కార్యక్రమం కింద సపోర్టింగ్ స్టాఫ్ (ఔట్‌సోర్సింగ్) కోసం మూడు పోస్టులు ఖాళీగా ఉన్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి తెలిపారు. అర్హతగా పదోతరగతి ఉత్తీర్ణత అవసరం. నెల వేతనం రూపాయలు 10400/-.

దరఖాస్తులు నవంబర్ పదిహేను, పదిహేడు, పద్దెనిమిది తేదీలలో ఉదయం పదకొండు గంటల నుండి సాయంత్రం అయిదు గంటల వరకు అతాయిపల్లి లోని జిల్లా వైద్య%-%ఆరోగ్య అధికారి కార్యాలయంలో స్వీకరించబడతాయి.

మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా స్థానిక అభ్యర్థుల మాత్రమే అర్హులు.దరఖాస్తు పత్రం ఇతర వివరాలు జిల్లా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి అని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఉమా గౌరీ తెలిపారు.



పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గోషామహల్ నియోజక వర్గంలోని అబిడ్స్‌లో పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహనికి పూలమాలవేసి నివాళులర్పించిన ఎఐసీసీ ఓబీసీ కోఆర్డినేటర్ నిర్మల్ కూమార్ యాదవ్ పీసీసీ నాయకులు సంజయ్‌యాదవ్ దిల్వార్‌మియా ,మల్లేష్ , ముత్తయ్య తదితరులు పాల్గోన్నారు.

## మాంట్ ఫోర్ట్ హై స్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాబలం)** స్థానిక గుట్టల బజార్ మాంట్ ఫోర్ట్ హై స్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి . ప్రతి సంవత్సరం లాగానే నవంబర్ 14న భారత దేశపు ప్రథమ ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని దేశమంతటా బాలల దినోత్సవంగా ఘనంగా నిర్వహిస్తారు . అలానే నెహ్రూ పిల్లలను ఎంతో ప్రేమగా చూడడం వల్ల, పిల్లల మధ్య "చాచా నెహ్రూ"గా ఆదరించబడారు . ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మాంట్ ఫోర్ట్ హై స్కూల్ లో నేడు బాలల దినోత్సవ వేడుకలను ఉత్సాహపూర్వకంగా ఆనందభరితంగా నిర్వహించారు . కార్యక్రమం ప్రారంభంలో నెహ్రూ చిత్రపటానికి పుష్పమాల అర్పణ చేసి ఆయన సేవలను స్మరించుకున్నారు విద్యార్థులు తమ ప్రతిభను ప్రతిబింబిస్తూ సాంస్కృతిక ప్రదర్శనలు నృత్యాలు పాటలు క్విజ్ పోటీలు వక్తృత్వ పోటీలు చిత్రలేఖనం క్రీడా కార్యక్రమాలు వంటి వివిధ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నగారు , గెలుపొందిన వారికీ బహుమతులు ప్రదానం చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ హాజరయ్యారు చిన్నారుల ఉత్సాహం నవ్వులు చప్పట్లు పాఠశాల ప్రాంగణాన్ని కళకళలాడించాయి . పాఠశాల ప్రిన్సిపాల్ బ్రదర్ జాన్ పాల్ మాట్లాడుతూ "పిల్లలే దేశం యొక్క ఆత్మ, వారు రేపటి సమాజ నిర్మాతలు , ప్రతి బాలుడిలో ఒక మహత్తరమైన స్వప్నం దాగి ఉంటుంది వారికి స్ఫూర్తి , విద్య , విలువలతో కూడిన మార్గదర్శనం అందించడమే మన ఉపాధ్యాయుల ప్రధాన కర్తవ్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బ్రదర్ జోష్ బ్రదర్ థామస్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు హాజరై అందరూ నెహ్రూ ఆలోచనలను స్మరించుకుంటూ పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేయాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు వేడుకలు స్ఫూర్తిదాయకంగా విజయవంతంగా ముగిసాయి






# బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలులో జరుగుతున్న జాప్యానికి నిరసనగా జేఏసీ ఆధ్వర్యంలో బీసీల ధర్మ పోరాట దీక్షలు.

**రాజ్యాంగ సవరణ చేసి 9 వ షెడ్యూల్లో చేర్చితేనే బీసీలకు కల్పించిన 42% రిజర్వేషన్లకు రక్షణ లభిస్తుంది.**

**రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ గౌరవాధ్యక్షులు కొండ దేవయ్య.**



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** బీసీ రిజర్వేషన్ల బిల్లుల అమలులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ శుక్రవారం రోజున వేములవాడ పట్టణంలోని బీసీ సాధికారిత సంఘం కార్యాలయం ముందున రాష్ట్ర బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ ఆర్. కృష్ణయ్య పిలుపుమేరకు భారతరత్న, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, మహాత్మ జ్యోతిబాపూలే గార్లకు ముందుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు బీసీల ధర్మ పోరాట దీక్షలను చేపట్టడం జరిగింది.

ధర్మ పోరాట దీక్షలో పాల్గొన్న బీసీ సంఘాల రాష్ట్ర జేఏసీ కన్వీనర్ కొండ దేవయ్య మాట్లాడుతూ తమిళనాడు తరహాలో రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా, చట్టబద్ధంగా, శాస్త్రీయంగా అమలు చేయాలని రిజర్వేషన్లు అమలు అయ్యాకే స్థానిక ఎన్నికలను నిర్వహించాలని, పార్టీ పర రిజర్వేషన్లు స్థానిక ఎన్నికలు జరపాలని ఆలోచన విరమించుకోవాలని, కోర్టులో న్యాయపోరాటం, కేంద్రంలో రాజకీయ పోరాటం చేసి రిజర్వేషన్లు చట్టబద్ధంగా సాధించాలని కొండ దేవయ్య అన్నారు. ఉభయ సభలో స్థానిక ఎన్నికలకు సంబంధించిన విద్య, ఉపాధి, ఉద్యోగాలలో రిజర్వేషన్లకు చెందిన రెండు బీసీ బిల్లులు బిల్లు నెంబర్ 3 మరియు బిల్లు నెంబర్ 4 లను మార్చి 27న అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసిన బిల్లులు సుమారు 8 మాసాలు గడుస్తున్నప్పటికీ బిల్లులు ఆమోదించక పెండింగ్ ఉంచడం చాలా బాధాకరమని దేవయ్య అన్నారు ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ మాట్లాడుతూ డిసెంబరు ఒకటవ తేదీన ప్రారంభం కానున్న పార్లమెంటు సమావేశాలలో రాష్ట్రానికి చెందిన హీరో పార్టీల జాతీయ ఎంపీలు 16 మంది, ఇతర రాజ్యసభ సభ్యులు ఉభయ సభల్లో ప్రశ్నించాలని, ఉభయ సభలను స్తంభింప చేయాలని, అవసరమైతే బీసీ జేఏసీ నేతలతో, అఖిలపక్షంతో ఢిల్లీని దిగ్బంధించైనా రిజర్వేషన్లు సాధించాలని నరేందర్ ఎంపీలకు విజ్ఞప్తి చేశారు. బీసీ రిజర్వేషన్ల పోరాటం ఏ వర్గానికి, ఏ పార్టీలకు, ఏ మతానికి వ్యతిరేకం కాదని జనాభా దామాషా ప్రకారం బీసీ హక్కులకై, బీసీల వాటా, కోట కొరకు, బీసీల ఆత్మగౌరవం కొరకు చేస్తున్న పోరాటమని, రిజర్వేషన్లు సాధించేంతవరకు తెలంగాణ రాష్ట్ర సాధనల ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ స్ఫూర్తితో ఉద్యమం కొనసాగిస్తూనే ఉంటామని నరేందర్ పేర్కొన్నారు.

బీసీ రిజర్వేషన్ల సాధనకై నేడు చేపట్టిన బీసీల ధర్మ పోరాట దీక్షలో బీసీ సంఘాల నేతలు, జేఏసీ నేతలు , అఖిలపక్ష నేతలు తూపుకారి సత్తయ్య, ఇల్లందుల వెంకటేష్, రంగు రామ గౌడ్, నేరెళ్ల అనిల్ గౌడ్, కూరగాయల మల్లేశం, కూరగాయల కొమురయ్య, మారం కుమార్, కొండ కనకయ్య, లింగంపల్లి దేవయ్య, నేరెళ్ల నరసయ్య, వాసం మల్లేశం యాదవ్, ఉయ్యాల భూమయ్య గౌడ్, నామాల పోశెట్టి, కనపర్తి సుధాకర్, జాప ప్రసంగి, చేను, హేమలత, బుర్ర దశ గౌడ్, ముద్రకోల నరసయ్య, గణేష్, నగేష్, లింబాద్రి, మ్యాన రాజేష్, శ్రీధర్, కుంభం రవీందర్, కనపర్తి హనుమాన్లు, ఉన్నారపు దేవయ్య, దండ్ల జంపయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.





గాంధీభవన్‌లో పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్ర పటానికి పూలమాళవేసి నివాళర్పించిన గోషామహల్ కాంగ్రెస్ నాయకులు

# జాతీయ బాలల దినోత్సవ వేడుకల్లో పలు మెడల్స్ గెలుచుకున్న కారంగ రిత్విక్



హైదరాబాద్ నవంబర్ 14 జాతీయ బాలల దినోత్సవ వేడుకలు నల్లకుంట డివిజన్లోని సెంట్ గాబ్రియల్ స్కూల్లో ఘనంగా నిర్వహించారు స్కూల్ హెడ్మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో జవహర్లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి స్కూలు సిబ్బంది అందరూ కలిసి ఘనంగా నివాళులర్పించారు. బాలల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలలో వివిధ రకాల ఆటల పోటీలు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ఈ పోటీలలో ఆరవ తరగతి చదువుతున్న కారంగ రిత్విక్ పలు పోటీల్లో మెడల్స్ గెలుచుకుని మొదటి స్థానం లో నిలిచారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదువుతోపాటు ఆటల్లో దీటుగా నిలువాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీవిద్య, రాధా స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు







పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా గోషామహల్ నియోజక వర్గంలోని అబిడ్స్‌లో పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గోషామహల్ కాంగ్రెస్ నాయకులు

# బాలల దినోత్సవం సందర్భంగా గిరిజన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

## తిరుపతి జిల్లా విద్యాశాఖ రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ సంయుక్త కార్యక్రమం

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో తిరుపతి కలెక్టరేట్ కార్యాలయం లో రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో చదువుతున్న షెడ్యూల్డ్ ట్రైబ్ (గిరిజన) బాలబాలికల్లో రోజూ 3 కిలోమీటర్లకుపైగా నడిచి పాఠశాలకు హాజరవుతున్న 30 మంది విద్యార్థులకు, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల గారి సౌజన్యంతో సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి జిల్లా డీఈఓ శ్రీ కె.వి.ఎన్. కుమార్ గారు మాట్లాడుతూ విద్య కు గిరిజన బాలబాలికలు ఎప్పుడూ దూరం కాకూడదని అందరూ చదవాలి అందరూ ఎదగాలనే జాతీయ విద్యావిధాన లక్ష్యాన్ని చేరుకోవాలని ఇలాంటి కార్యక్రమాల ద్వారా గిరిజన పిల్లలు బడికి దగ్గరవుతారని సైకిళ్లు అందడంతో వారు ప్రతిరోజూ పాఠశాలకు సులభంగా, సమయానికి చేరుకోగలుగుతారని. భావితరాల పురోగతికి ఇలాంటి సేవా కార్యక్రమాలు అనివార్యం, దాత డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల గారికి విద్యాశాఖ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాముదాత రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రమేష్ నాథ్ లింగుట్ల గారు మాట్లాడుతూ విద్య ప్రతి చిన్నారి హక్కు అని దూర గ్రామాల నుంచి నడిచి పాఠశాలకు వచ్చే గిరిజన విద్యార్థులకు సైకిల్ ఒక సాధనం మాత్రమే కాదు అవకాశాల కొత్త ద్వారమని పిల్లలు చదువులో రాణించి, కుటుంబాలకూ సమాజానికీ ఆదర్శంగా ఎదగాలని కోరుకుంటున్నాను. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని అన్నారు. జిల్లా సమగ్ర శిక్ష సెక్టోరిల్ ఆఫీసర్ గౌరీ శంకర్ రావు గారు మాట్లాడుతూ బాలల దినోత్సవం రోజున గిరిజన పిల్లలకు సైకిల్ పంపిణీ చేస్తున్న రమేష్ నాథ్ లింగుట్ల గారికి ధన్యవాదాలు తెలియజేశారు..కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష అధికారులు శివశంకర్,సురేష్, డాక్టర్ సుధాకర్ నాయుడు,మీనాక్షి, పుష్ప భువనేశ్వరి,ధనంజయ నాయుడు, రీచ్ గ్లోబల్ ఫౌండేషన్ ప్రతినిధి డాక్టర్ మొర్రిమేకల దేవరాజులు, స్వచ్ఛంద సేవా సంస్థ ల ప్రతినిధులు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ రాజేంద్ర చెట్టి, వేమన విజ్ఞాన కేంద్రం మల్లారపు నాగార్జున, దివ్యాంగ్ సంస్థ మునిలక్ష్మి,జన విజ్ఞాన వేదిక రెడ్డప్ప, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.. తల్లిదండ్రులు దాతల సేవాభావాన్ని హర్షిస్తూ, ఈ కార్యక్రమం పిల్లల విద్యాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని అభినందించారు.

# ఐ సి టి అకాడమీ తో శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందం




**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాబలం)** హైదరాబాద్ లో జరిగిన ఐ సి టి అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన బ్రిడ్జ్2025 కార్యక్రమంలో తమిళనాడు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి ఫలినేవెల్ త్యాగరాజన్ చేతుల మీదుగా అకడమిక్ అలయన్స్ ప్రోగ్రామ్ పై శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్ అవగాహన ఒప్పందం చేసుకున్నారు ఈ అవగాహన ఒప్పంద కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె లక్ష్మి నారాయణ, డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ ఐ సి టి అకాడమీ సి ఈ ఓ శ్రీకాంత్ ద్వారా అవగహన ఒప్పందం కుదుర్చుకున్నారు

ఈ అవగహన ఒప్పందం ద్వారా విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (IoT) కృత్రిమ మేధస్సు (AI) రంగాలలో వారి సామర్థ్యాలను పెంచడానికి కావాల్సిన శిక్షణా కార్యక్రమాలనురూపొందించడం వంటి అంశాలతో పాటు విద్యార్థుల మరియు అధ్యాపకులకు నూతన ఆవిష్కరణల కోసం వర్క్‌షాప్‌లు, హ్యాకథాన్‌లు మరియు నెట్‌వర్కింగ్ ఈవెంట్‌లను నిర్వహించడంలో మార్గనిర్దేశం చేయడంలో ఈఅవగాహన ఒప్పందం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది.

కళాశాల చైర్మన్ శ్రీ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ ఈ అవగాహనఒప్పందం ద్వారా మా విద్యార్థులు నూతన సాంకేతిక రంగాలలో ముందంజలో ఉండే అవకాశం కలుగుతుంది. తాజా టెక్నాలజీలు, పరిశ్రమ అవసరాలు వారికి చేరువ కావడంలో ఇది ఎంతో దోహదం చేస్తుంది అని అన్నారు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె లక్ష్మి నారాయణ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి ప్రదర్శింప చేయడానికి వారికి దాని పైన పూర్తి అవగాహన కల్పించడానికి ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గితిక మాట్లాడుతూ ఇలాంటి అవగాహన ఒప్పందం ద్వారా విద్యార్థులు అధ్యాపకులు పరిశోధన చేయడంలో ఎంతో తోడ్పాటున అందిస్తుందని ఉన్నత విద్యా అభ్యసించడంలో ఇది సహకారంగా ఉంటుందని తెలిపారు కళాశాల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థులు అధ్యాపకులు ఈ అవగాహన ఒప్పందం ద్వారా పరిశోధన పై మక్కువ పెంచుకొని నూతన ఆవిష్కరణల తో ఉపయోగపడే మంచి ఆవిష్కరణలు చేయాలని కోరారు ఈ సందర్భంగా అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి డిప్లొమా ఇన్‌ఛార్జి కృష్ణ ప్రసాద్ విభాగాధిపతులు డా. ప్రణతి డా. జ్యోతి, డా. చార్యులు తదితరులు హర్షం వ్యక్తం చేసారు

# నవీన్ యాదవ్ గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు

## మల్లిబాబు యాదవ్ సింహాద్రి యాదవ్



**ఉమ్మడి ఖమ్మం ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాబలం)** నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం చేసిన వారికి ఓట్లు వేసి గెలిపించిన ఓటర్లకు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ ధన్యవాదములు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉపఎన్నిక లో భారీ మెజారిటీ తో నవీన్ యాదవ్ గెలవడం పట్ల జిల్లా యాదవులు హర్షం ప్రకటించి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ యాదవులకు శాసనసభలో ప్రాతినిధ్యం లేకపోవడం వలన ఇప్పటివరకు యాదవుల సమస్యలు చట్ట సభలో ప్రస్తావనకు రాలేదని, ఇప్పుడు నవీన్ యాదవ్ గెలవడం వలన సమస్యలను పరిష్కరించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల లో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి, నవీన్ యాదవ్ నవ యువ ఫౌండేషన్ ద్వారా చేసిన సామాజిక సేవా కార్యక్రమాలు, వారి తండ్రిగారైన చిన్న శ్రీశైలం యాదవ్ కు చిరకాలంగా ఉన్న సత్సంబంధాలు నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించడం జరిగిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యాదవులు నవీన్ యాదవ్ గెలుపును



ఆకాంక్షించారని, అదేవిధంగా ఖమ్మం జిల్లా నుండి అనేకమంది యాదవ సోదరులు హైదరాబాదు వెళ్లి ప్రచారంలో పాల్గొనడం జరిగిందని, వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నట్లు తెలిపారు. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీపై ఇంకా నమ్మకం ఎక్కువైందని, కొంతమంది కావాలని ప్రభుత్వ వ్యతిరేకత వచ్చిందని దుష్ప్రచారం చేయడం జరిగిందని, ఈ ఓటర్ల తీర్పుతో ఆ నెగిటివ్ వాదనను తోసిపుచ్చినట్లు అయిందని, ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో యాదవులు రాజకీయాలు వర్గాలకతీతంగా యాదవులు పోటీ చేసిన చోట గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు బమ్మిడి శ్రీనివాస్, కనక బండి విజయలక్ష్మి సత్తి వెంకన్న, పొదిలి భూపతి, రేఖ మురళి మెరిగల తిరుపతిరావు,జోనేబోయిన పాపయ్య, చంద్రకాని లింగయ్య, తుప్పాతి రవి, తెల్లబోయిన వెంకటేశం, తొ డే టి లింగరాజు, తెల్లబోయిన తిరుపతిరావు మరియు తదితరులు పాల్గొన్నారు

# పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

## మాదకద్రవ్యాల నివారణ, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



**కూకట్పల్లి (ప్రజాబలం) నవంబర్ 13:**దివంగత మాజీ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలానగర్ మండలం గిరీనగర్‌లోని శ్రీ సాయి విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ సీఐ నర్సింహా రాజు ముఖ్య అతిథిగా హాజరై, చిన్నారుల ప్రియతముడు 'చాచా నెహ్రూ' చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ.. భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం నవంబర్ 14న బాలల దినోత్సవాన్ని జరుపుకుంటామని గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు, వారు భావి భారతావనికి స్వప్నాలని అన్నారు. చెడు మార్గాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఆయన వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు తమను చెడు వైపు ఉసిగొలిపే మొబైల్ ఫోన్‌లకు దూరంగా ఉండాలని సూచించారు.

సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అప్రమత్తత అవసరం:

మాదకద్రవ్యాలు, సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సీఐ నర్సింహా రాజు పేర్కొన్నారు. దాదాపు 80 శాతం సైబర్ నేరాలు మొబైల్ ద్వారానే జరుగుతున్నాయని, ఈజీ మనీ అనేది మోసం అని తెలిపారు. గొప్పవాళ్లు కావాలని తల్లిదండ్రులు ఆశిస్తుంటే, కొంతమంది యువత మాదకద్రవ్యాల వినియోగం వల్ల తమ భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ సరఫరా చేసేవారిని అరికట్టడానికి పోలీస్ సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, అటువంటి సమాచారం తెలిస్తే తక్షణమే డయల్ 100కు లేదా సమీపంలోని పోలీసులకు తెలియజేయాలని సీఐ నర్సింహా రాజు ప్రజలకు సూచించారు.

# భారీ వరదలకు కొట్టుకుపోయిన రోడ్డుకు మరమ్మత్తులు సమస్యపై స్పందించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** టేక్మాల్ మండల పరిధిలోని, గొల్లగూడెం గ్రామ శివారులో, ప్రజలు రాకపోకలు సాగించే రోడ్డు, ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు, కొట్టుకుపోయింది, దీంతో ప్రజలు వాహనదారులు, రోడ్డుపై వెళ్లలేని పరిస్థితి నెలకొంది, దీంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్, పార్టీ ముఖ్య నాయకులు స్పందించారు, రోడ్డు సమస్యను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లారు, సమస్యపై స్పందించిన మంత్రి, మండల కాంగ్రెస్ నాయకులకు, రోడ్డుకు మరమ్మతులు చేయించాలని, ఆదేశాలు జారీ చేశారు, మంత్రి ఆదేశాలతో, కాంగ్రెస్ నాయకులు, వరదలకు కొట్టుకుపోయిన రోడ్డుపై, ట్రాక్టర్లతో మొరం పోయించి చదును చేయిస్తున్నారు.....

# 18న నాయి బ్రాహ్మణుల వనమహోత్సవం

**నాయి బ్రాహ్మణ కుల బంధువులారా వేలాదిగా తరలిరండి**
**నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక**
**ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి**
**ఆత్మీయత, అనురాగాలకు వేదికగా నాయి బ్రాహ్మణల కార్తీకమాస వనసమారాధన**
**ఆధ్యాత్మిక, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా కుటుంబ సమేతంగా తరలిరావాలి**
**ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు**




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 14 (ప్రజాబలం)** ఆత్మీయత అనురాగాలకు వేదికగా ఈనెల 18న మంగళవారం ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులో గల చెరుకూరి వారి మామిడితోటలో నాయి బ్రాహ్మణుల కార్తీకమాసవనసమారాధన కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు నాయి, మాజి మార్కెట్ వైస్ చైర్మన్ కొలిపాక బాబురావు పిలుపునిచ్చారు ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా నవంబర్ 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒక దగ్గరకు రావడం గొప్ప ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి అన్నారు ఇది భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ సంవత్సరం మొదలుకొని ప్రతి సంవత్సరం జరిగే వనమహోత్సవాలు నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి వేదిక అవ్వాలని పిలుపునిచ్చారు ఈ వనమహోత్సవంలో పిల్లలు మహిళలు యువత పాటలు ఆటలు కేరింతలతో మంగళవారం సరదాగా గడిచిపోయి వచ్చే ఐదు వేల మంది నాయి బ్రాహ్మణులకు శాశ్వతంగా గుర్తుండాలన్నారు. నాయి బ్రాహ్మణులు ప్రతి ఒక్కరూ ఇది నా కుటుంబ వనమహోత్సవం అనుకొని ప్రతి ఒక్కరిని తరలించేందుకు మన బలం మన ఐక్యతను చాటి



చెప్పాలన్నారు ఈ విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు జిడుగు వెంకటరామకృష్ణ, జిల్లా నాయకులు నంద్యాల నరసింహారావు, రావులపాటి శ్రీనివాస్, సంఘం గౌరవ సలహాదారులు సూత్రాల శ్రీనివాసరావు నాయి, దోమకొండ నాగేశ్వరరావు నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు తుపాకుల కృష్ణ నాయి, శ్రీరాముల సైదులు నాయి, శ్రీపతి రామనాథం నాయి, కొలిపాక రాఘవేంద్రరావు నాయి, సహాయ కార్యదర్శి సురభి సందీప్ నాయి, కోశాధికారి అద్దంకి పాపారావు నాయి, ప్రచార కార్యదర్శి చిట్యాల సైదాబాబు నాయి, స్టీరింగ్ కమిటీ సభ్యులు గరిడేపల్లి నవీన్ నాయి, సభ్యులు మాదారపు భిక్షం నాయి తదితరులు పాల్గొన్నారు.

# దోబీ ఘాట్ స్థలం పరిశీలన





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 14:**మల్కాజ్గిరి మండలంలో దోబీ ఘాట్ నిర్మాణం కొరకు ఎలినేషన్ ప్రపోజల్స్ లో భాగంగా సర్వేనెంబర్ 22 మరియు 223లలో 10 గుంటల భూమిని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి శుక్రవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీలో ఆర్డీవో శ్యాంప్రకాష్, మల్కాజిగిరి తాసిల్దారు సీతారాం తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి పై ప్రత్యేక చర్యలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 14 :** గిరిజనుల సంక్షేమం,అభివృద్ధి కొరకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని హాజీపూర్ మండలం పెద్దంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని కొలాంగూడ గ్రామంలో మండల ప్రభుత్వ ఉద్యోగులచే సేకరించిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమానికి హాజరై గిరిజన కుటుంబాలకు దుప్పట్లు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ సంవత్సరం చలి తీవ్రత మరింత అధికంగా ఉన్నందున చలి ప్రభావిత ప్రాంతాలలో ప్రజల సంరక్షణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హాజీపూర్ మండలం ప్రభుత్వ ఉద్యోగులు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని తెలిపారు.గ్రామంలోని 40 కుటుంబాల వారికి దుప్పట్లు అందజేయడం జరిగిందని,చలి తీవ్రత అధికంగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. జిల్లాలో పి.వి.టి.జి. లకు 200కు పైగా ఇండ్లు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ఇంటి స్థలం కలిగి ఉన్నవారికి ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు.ఇంటి నిర్మాణానికి ఇసుకను ఉచితంగా అందిస్తున్నామని, లబ్ధిదారులు వినియోగించుకోవాలని తెలిపారు.గిరిజన పిల్లలు చదువుకునేందుకు పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.గిరిజన ప్రాంతాలలో అంతర్గత రహదారులు, త్రాగునీటి సమస్య లేకుండా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 14** : ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలను పూర్తి స్థాయిలో కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శుక్రవారం జిల్లాలోని కాసిపేట మండలం పెద్దనపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి బాలల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి శాంతి కపోతాలు ఎగురవేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... అన్ని ప్రభుత్వ పాఠశాలలను సకల సదుపాయాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను త్రాగునీరు,విద్యుత్, మూత్రశాలలు,ప్రహరీ గోడలు ఇతర అన్ని సదుపాయాలు కల్పించడం జరుగుతుందని, నిష్ణాతులైన ఉపాధ్యాయులను నియమించి విద్యార్థులకు విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని, తదనుగుణంగా అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఉన్నత చదువులకు పాఠశాల విద్య పునాది వంటిదని, పాఠశాలలలో విద్యార్థులకు ఏకాగ్రత, క్రమశిక్షణ అలవాటు చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారి ప్రవర్తనను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఉపాధ్యాయుల సమన్వయంతో పిల్లల భవిష్యత్తుకు మంచి బాటలు వేయాలని తెలిపారు.పాఠశాలలో విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు పాఠశాల అభివృద్ధికి దోహదపడటంతో పాటు ఖాళీ సమయంలో విద్యార్థులకు చదువు ఆవశ్యకతపై అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి గుర్రం రాజేష్ గౌడ్ తన సొంత ఖర్చుతో పాఠశాలలో బోర్, పింఛన్ తో కూడిన ప్రహరీతో పాటు విద్యార్థులకు సౌకర్యవంతంగా త్రాగునీటి సదుపాయాన్ని కల్పించడం అభినందనీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 17 . 18 తేదీల్లో కవిత పర్యటన విజయవంతం చేయండి

### జాగృతి జనంబాట పేరుతో ప్రజల వద్దకు..

### తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నవీన్

### జాగృతి జనంబాట పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం ప్రతినిధి నవంబర్ 14 (ప్రజాబలం)**ఈ నెల 17, 18 తేదీల్లో ఖమ్మం జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటన ఉంటుందని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత పర్యటన వివరాలు వెల్లడించారు ఈ నెల 16న రాత్రికి మధిరకు కవిత చేరుకుంటారని తెలిపారు 17న మధిరలో జనంబాట ప్రారంభమై సత్తుపల్లి, వైరాలో ముగుస్తుందన్నారు 18న ఖమ్మం పాలేరులో ఉంటుందన్నారు ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. 18న ఖమ్మంలో మేధావులతో, తెలంగాణ ఉద్యమ కారులతో కవిత సమావేశమవుతారని తెలిపారు. అనంతరం కళాకారులతోనూ మమేకమవుతారన్నారు అదే సందర్భగా తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో వివరిస్తారన్నారు. కవిత పర్యటనను







విజయవంతం చేయాలని జిల్లాలోని తెలంగాణ విద్యావంతులు, ఉద్యమకారులు మహిళలను కోరుతున్నామన్నారు అనంతరం జనంబాట పోస్టర్‌ను ఆవిష్కరించారు ఈ మీడియా సమావేశంలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు గట్టు కరుణ, ఐటి విభాగం కార్యదర్శి శశిధర్ రాష్ట్ర కార్యదర్శి కిషన్ నాయక్, అనితా చౌదరి, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మాధవి తదితరులు పాల్గొన్నారు

## ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చు

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి చంద్రయ్య





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 14** : ఆరోగ్యకరమైన అలవాట్ల ద్వారా మధుమేహం,రక్తపోటు లనునియంత్రించవచ్చని జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ) పి.చంద్రయ్య అన్నారు. ప్రపంచ మధుమేహ దినం సందర్భంగా శుక్రవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన మధుమేహం,రక్తపోటు పరీక్షల కార్యక్రమానికి జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అనిత, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, వైద్యాధికారులతో కలిసి హాజరై మొదటగా పరీక్షలు చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ "ఆరోగ్యసిరికి సరైన జీవనశైలి"అనే నినాదంతో ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు,స్వచ్ఛంద సంస్థలు,రాష్ట్ర-కేంద్ర ప్రభుత్వాలు వైద్య-ఆరోగ్యశాఖ తరుపున మధుమేహ నివారణ చికిత్సల గురించి ప్రజలలో అవగాహన పెంపొందించడం జరుగుతుందనని తెలిపారు.పరీక్షలు చేయడం,చికిత్స అందించడం, డయాబెటిస్ వెల్ బీయింగ్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.మధుమేహ వ్యాధి శరీర భాగాలను దెబ్బతీస్తుందని, దేశంలో డయాబెటిస్ ఆందోళనకర స్థాయిలో విస్తరిస్తుందని,మధుమేహం అంటే రక్తంలో గ్లూకోజ్ శాతం సాధారణం కంటే అధికంగా ఉండటం, మధుమేహాన్ని నిర్లక్ష్యం చేస్తే కీలకమైన అవయవాలు దెబ్బతింటాయని, చికిత్సతో పాటు నివారించడం ముఖ్యమని తెలిపారు. శరీరంలో ఇన్సులిన్ ఉత్పత్తి తగ్గడం, ఉత్పత్తి అయిన ఇన్సులిన్ నిరుపయోగంగా మారడం వలన మధుమేహ వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు.వయోజనులలో ఎక్కువగా కనిపిస్తుందని, అనారోగ్యకర ఆహార అలవాట్లు,ఆధునిక జీవనశైలి,అధిక స్థాయిలో కొవ్వు, ఆమ్లాలు,పిండి పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, మద్యపానం తీసుకోవడం వలన కాలేయం,ప్లీహం ప్రభావితమై పని తీరు మందగిస్తుందని, తద్వారా మధుమేహం పెరుగుతుందని తెలిపారు.జిల్లాలో ఇప్పటి వరకు 24 వేల 430 మందిలో మధుమేహాన్ని గుర్తించి చికిత్స అందించడం జరుగుతుందని, జిల్లాలో 30 సంవత్సరాల పైబడిన వారందరికీ అసంక్రమణ వ్యాధుల నివారణ కార్యక్రమంలో భాగంగా పరీక్షలు చేయడం జరుగుతుందని తెలిపారు.అవగాహన కార్యక్రమాల ద్వారా మధుమేహాన్ని నియంత్రించవచ్చుని, లక్షణాలు కనిపిస్తే వెంటనే పరీక్ష చేసుకొని మందులు వాడటం వలన నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో 92 మంది అధికారులు, సిబ్బంది మధుమేహం, రక్తపోటు పరీక్షలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ అప్పాల ప్రసాద్,ప్రోగ్రాం ఇన్చార్జ్ లింగారెడ్డి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిహార్ ఫలితాలు భవిష్యత్ లో దేశమంతా వచ్చే ఫలితాలకు నిదర్శనం

### జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కాకుండా.. ఎంఐఎం గెలిచింది

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు



హైదరాబాద్ నవంబర్ 14 బిహార్ ఫలితాలు భవిష్యత్ లో దేశమంతా వచ్చే ఫలితాలకు నిదర్శనం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. బిహార్ లో ఎన్డిఎ ఘన విజయం సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బిహార్ లో కాంగ్రెస్ కంటే ఎంఐఎం పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చాయని, డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటే బాగుంటుందని.. అన్ని రాష్ట్రాలు భావిస్తున్నాయని రామచందర్ రావు తెలియజేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తుందని భావిస్తున్నామని, జూబ్లీహిల్స్ లో బిజెపి ఎప్పుడూ గెలవలేదని ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కాకుండా.. ఎంఐఎం గెలిచినట్లుగా భావిస్తున్నామని చెప్పారు. జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అధికారం దుర్వినియోగం చేసి గెలిచిందని, నవీన్ యాదవ్ గతంలో ఎంఐఎం నుంచే పోటీ చేశారని అన్నారు. చాలా రాష్ట్రాల్లో ఓటమి తర్వాత బిజెపి మంచి విజయాలు సాధించిందని రామచందర్ రావు పేర్కొన్నారు.

## సెయింట్ గాబ్రియేల్ స్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



హైదరాబాద్ నవంబరు 14 సెయింట్ గాబ్రియేల్ ఎడ్యుకేషనల్ హై స్కూల్ వారం రోజుల పాటు జరిగిన పోటీలతో బాలల దినోత్సవాన్ని జరుపుకుంది, వాటిలో వ్యాస రచన, కథ చెప్పడం, చెస్, క్యారమ్ మరియు మ్యూజికల్ చైర్ ఉన్నాయి. నృత్యం మరియు నాటక ప్రదర్శనలతో కూడిన ఉత్సాహభరితమైన సాంస్కృతిక కార్యక్రమంతో వేడుకలు ముగిశాయి. హెడ్ మాస్టర్ రమేష్ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు మరియు విద్యార్థులు వారి సమగ్ర అభివృద్ధికి క్రీడలు, యోగా మరియు పాఠ్యేతర కార్యకలాపాలతో చదువును సమతుల్యం చేసుకోవాలని ప్రోత్సహించారు. పాల్గొన్న వారందరినీ ఆయన అభినందించారు మరియు వారి నిరంతర మద్దతు కోసం ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. గత సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఆశ్చర్యకరమైన సందర్శన చేశారు, ఈ సమయంలో ప్రధానోపాధ్యాయుడు 100% ఫలితాలు సాధించినందుకు వారిని అభినందించారు. 1977 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థి వెంకట్ రమణ ఊహించని సందర్శనతో పాఠశాల కూడా ఆనందంగా ఉంది, ఇది ఈ కార్యక్రమానికి ఒక జ్ఞాపకాన్ని జోడించింది. బహుమతుల పంపిణీతో కార్యక్రమం ముగిసింది, తరువాత ధన్యవాదాల ఓటుతో కార్యక్రమం ముగిసింది.

## ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ కాన్ఫరెన్స్ హాల్‌లో నెగోషియేషన్ & మీడియేషన్ కాంపిటీషన్ 2025ను ఘనంగా ప్రారంభించింది.




హైదరాబాద్, నవంబర్ 14, 2025: ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, ఐఎఫ్‌హెఈ, హైదరాబాద్ ం ఫ్రైడెన్ ఏడీఆర్ క్లబ్ ఆధ్యక్షతలో, సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఏడీఆర్‌తో సంయుక్తంగా గురువారంనాడు ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ కాన్ఫరెన్స్ హాల్‌లో నెగోషియేషన్ & మీడియేషన్ కాంపిటిషన్ 2025ను ఘనంగా ప్రారంభించింది.

ఉపన్యాస కార్యక్రమం సాయంత్రం 3:45 గంటలకు ప్రారంభమై, అధ్యాపకులు, విద్యార్థులు మరియు ప్రత్యేక ఆహ్వానితులను కలిపి, భవిష్యత్ న్యాయవాదుల్లో ప్రత్యామ్నాయ వివాద పరిష్కార (ADR) నైపుణ్యాల ప్రాముఖ్యతను ప్రోత్సహించడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. న్యాయమూర్తి బి. శేషసాయన రెడ్డి , మాజీ న్యాయమూర్తి, ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు విచ్చేసి శు భాకాంక్షలు తెలిపారు. తమ ప్రసంగంలో నేటి న్యాయరంగంలో నెగోషియేషన్ మరియు మీడియేషన్ యొక్క పెరుగుతున్న ప్రాధాన్యతను వివరించి, విద్యార్థులు బలమైన కమ్యూనికేషన్ మరియు వివాద పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని ప్రేరేపించారు.

ప్రొ. (డా.) ఎం.డి. అక్బర్ ఖాన్, అసోసియేట్ డీన్, ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, స్వాగతోపన్యాసంలో ప్రాక్టికల్ లీగల్ ట్రైనింగ్‌కి సంస్థ ఇచ్చే ప్రాధాన్యతను వివరించారు.

ప్రొ. (డా.) వై. ప్రతాప్ రెడ్డి, డీన్, ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, ప్రారంభ వ్యాఖ్యలను అందిస్తూ, అనుభవాత్మక శిక్షణా వేదికలను అందించడంలో ఫ్రైడెన్ ఏడీఆర్ క్లబ్ మరియు సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఏడీఆర్ చేస్తున్న కృషిని అభినందించారు.

తరువాత శ్రీమతి హిమాంశి సేన్, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, పోటీ యొక్క అవలోకనం, రౌండ్లు, మూల్యాంకన ప్రమాణాలు వంటి అంశాలను వివరంగా చెప్పి, ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఎంతగా దోహదపడతాయో వివరించారు.

ప్రొ. (డా.) నారాయణరావు బట్టు, ప్రొఫెసర్, ఐసీఎఫ్ఏఐ లా స్కూల్, వోటు ఆఫ్ థ్యాంక్స్ తెలుపుతూ, ఆహ్వానితులు, అధ్యాపకులు, పాల్గొనేవారు మరియు నిర్వాహకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమం ప్రొ. (డా.) రవిశేఖర్ రాజు, డైరెక్టర్, ఐసీఎఫ్ఏఐ లా స్కూల్ పర్యవేక్షణలో విజయవంతంగా నిర్వహించబడింది.

నెగోషియేషన్ & మీడియేషన్ కాంపిటిషన్ 2025 విద్యార్థులకు నెగోషియేషన్ మరియు మీడియేషన్ ప్రక్రియల్లో అనుభవాత్మక, రియల్-టైమ్ శిక్షణను అందిస్తూ, భవిష్యత్ వివాద పరిష్కార నిపుణులను తీర్చిదిద్దడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది.

## గ్రామపంచాయతీ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన డివిజనల్ పంచాయతీ అధికారి డివిజనల్ పంచాయతీ అధికారి శ్రీమతి అనిత



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి నవంబర్ 14 ( ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** : వట్టిపల్లి మండల పరిధిలోని, గౌౖరెకల్ గ్రామపంచాయతీని, డివిజనల్ పంచాయతీ అధికారి, శ్రీమతి అనిత, గ్రామపంచాయతీ, కార్యాలయమునకు విచ్చేసి, రికార్డులను పరిశీలించడం జరిగింది, మరియు పంచాయతీ కార్యదర్శి పై వచ్చిన, ఆరోపణ, పారిశుద్ధ కార్మికుల వేతనాల కోత విధించడం, రూ,9500, నెలకు ఇవ్వాల్సిన జీతం డబ్బులు, కేవలం,8600, రూపాయలు మాత్రమే ఇస్తున్నాడని, కాబట్టి వారిపై చర్య తీసుకుంటామని, హామీ ఇవ్వడం జరిగింది, మరియు సంవత్సరం నుంచి కోత విధించిన, జీతం డబ్బులు, వెంటనే వారికి చెల్లించాలని, పంచాయతీ కార్యదర్శిని, ఆదేశించడం జరిగింది, వారం రోజుల్లో ఇవ్వని యెడల, పంచాయతీ కార్యదర్శి పుల్లయ్య పై, తగిన చర్యలు తీసుకుంటామని, తెలియజేయడం తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి, ఖాజ నసీరుద్దీన్, మరియు పంచాయతీ పారిశుద్ధ కార్మికులు పాల్గొనడం జరిగింది......

## మేడ్చల్ మల్కాజిగిరిలో "మీ డబ్బు - మీ హక్కు" ప్రత్యేక ప్రచారం ప్రారంభం



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం నవంబర్ 14:భారత ప్రభుత్వ ఆర్థిక సేవల విభాగం మార్గదర్శకాల మేరకు నాల్గో విడత అన్‌క్లెయిమ్డ్ ఫండ్స్ ప్రత్యేక శిబిరాన్ని లీడ్ బ్యాంక్ కార్యాలయం ఆధ్వర్యంలో మేడ్చల్%-%మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి రాధిక గుప్తా, ప్రారంభించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ,31-12-2025 లోపు పెండింగ్‌లో ఉన్న అన్ని క్లెయిమ్‌లను త్వరితగతిన పరిష్కరించాలని అన్ని బ్యాంకులు, బీమా సంస్థలు మరియు ఇతర ఆర్థిక సంస్థలకు ఆదేశాలు జారీ చేశారు.



ప్రభుత్వ కార్యాలయాలకు సంబంధించిన క్లెయిమ్ చేయబడని నిధుల వివరాలను వెంటనే అందించాలని కూడా సూచించారు. అలాగే, క్లెయిమ్ చేసుకోవడానికి అవసరమైన రుజువులు, పత్రాలు గురించి ప్రజలకు స్పష్టమైన సమాచారాన్ని అందించాలని సంబంధిత అధికారులను ఆమె కోరారు.

రిజర్వ్ బ్యాంక్ అధికారులు, లీడ్ బ్యాంక్ మేనేజర్లు, కెనరా బ్యాంక్ అధికారులు, నాబార్డ్ ప్రతినిధులు కూడా ఇదే విషయాన్ని పేర్కొన్నారు మరియు అన్ని ఆర్థిక సంస్థలు 31-12-2025 లోపు ప్రక్రియను పూర్తిచేయాలని విజ్ఞప్తి చేశారు.

కొంతమంది చట్టబద్ధమైన హక్కుదారులకు వారి క్లెయిమ్‌లు పరిష్కారమై, ఆయా బ్యాంకు అధికారుల సమక్షంలో రిజర్వ్ బ్యాంక్ ప్రతినిధులు ఆమోద పత్రాలు అందజేశారు. పది సంవత్సరాలుగా క్లెయిమ్ చేయబడకుండా ఉన్న నిధులు రిజర్వ్ బ్యాంక్‌కు బదిలీ అయ్యేలోపు ప్రజలు తమ హక్కులను వినియోగించుకోవాలని సూచించారు.

మరచిపోయిన హక్కుదారులను గుర్తించి సహాయం చేయాలని కూడా సంబంధిత శాఖలకు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో రిజర్వ్ బ్యాంక్ అధికారులు, కెనరా బ్యాంక్ మేడ్చల్ జిల్లా సమన్వయ అధికారి, నాబార్డ్ ప్రతినిధులు, లీడ్ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కు ప్రజల పట్టాభిషేకం.

### ప్రజా పాలనకే ప్రజలు మొగ్గు.

### బిజెపి, బిఆర్ఎస్ కు దిమ్మతిరిగే షాక్ ఇచ్చిన ఓటర్ మహాశయులు.

### వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు.





**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను దాదాపు 25 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించారని, ప్రజా పాలనకే ప్రజలు మొగ్గు చూపారని వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం రోజున జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపొందడం పట్ల వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ లో బాణాసంచా కాల్చి సంబరాలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని ఎన్నికల సమయంలో కేటీఆర్ హైడ్రా పేరుతో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మాటలను ప్రజలు పట్టించుకోలేదని, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు విశ్వసించారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడానికి జూబ్లీహిల్స్ ఎన్నిక శుభ సూచకమని అన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రోడ్డి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల కొమరయ్య, వస్తాది కృష్ణ, అన్నారం శ్రీనివాస్, ఇప్ప పూల అజయ్, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, నాగుల రాము, ముంజ ఉపేందర్, కోయల్ కార్ మస్తాన్, కోలకాని రాజు, అబ్దుల్ రజాక్, కట్కూరి శ్రీనివాస్, నాగుల విష్ణు, నాగుల రవీందర్, కొక్కుల బాలు, అంబటి చందు, సయ్యద్ సాబీర్, మర్రిపల్లి రాజు, జగదంబ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ హనుమాజీపేటలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు.




**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** శుక్రవారం రోజున వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఆనందోత్సవాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా మల్లీ వెంకటేష్, డీఈవోగా పున్నం ప్రసాద్, బాధ్యతలు స్వీకరించి నిర్వహణను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా పాఠశాల పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులు శుక్రవారం రోజున ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తూ తరగతులను స్వయంగా నడిపించడం విశేషం, విద్యార్థులు పాటలు బోధించడం ద్వారా ఉపాధ్యాయ బాధ్యతల అనుభవాన్ని వారు అనుభవించారు.

చిల్డ్రన్స్ డే సందర్భంగా ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన పదవ తరగతి విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు అభినందించి, విద్యార్థుల నాయకత్వం, ధైర్యం, బాధ్యతాయుతమైన వ్యవహార శైలి పట్ల ఆయన ప్రశంసలు కురిపించారు.

బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల మొత్తం పండుగ వాతావరణంతో కలకలలాడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులుగా పనిచేసిన ఈ అనుభవం వారికి ప్రత్యేకమైన ఆత్మవిశ్వాసాన్ని కలిగించింది. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది ఈ కార్యక్రమాన్ని ఎంతో పురస్కరించదగినదిగా అభినందించారు.

పిల్లల ప్రతిభ, న్యాయకత్వ లక్షణాలను వెలికితీయం లో ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఉపాధ్యాయ బృందం తెలిపారు.

## కలివి వనం సినిమా పోస్టర్ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్.

### సోషల్ మెసేజ్ ఉన్న సినిమాలను ప్రజలు ఆదరించాలి.



**వేములవాడ టౌన్, (ప్రజాబలం),** సామాజిక సందేశం తో రూపొందుతున్న కలివివనం సినిమా పోస్టర్ను వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శుక్రవారం రోజున వేములవాడ లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన చిత్ర యూనిట్ సభ్యులు ప్రభుత్వ విప్ ను అభివృద్ధి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజానికి అవసరమైన సామాజిక అవగాహనను చేరవేసే సినిమాలు రూపొందించడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా చెట్ల ప్రాధాన్యతను ప్రధాన అంశంగా తీసుకొని ఈ సినిమా రూపొందించడం ఎంతో గొప్ప విషయమని ఆయన ప్రసంశించారు. ఇటువంటి మంచి సందేశం తో కూడిన చిత్రాలు మరిన్ని రావాలని ఆయన ఆకాంక్షించారు.

సినిమా దర్శకుడు రాజ నరేంద్ర మాట్లాడుతూ ఈ రోజులలో ఒక మంచి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం పెద్ద సవాలు అయిందని ఆయన తెలిపారు. కుటుంబంతో కలిసి చూసే సినిమాలు తగ్గిపోయిన ఈ సమయంలో కలివివనం మాత్రం పూర్తిగా ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా, వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించే చిత్రంగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తప్పకుండా పిల్లలతో కలిసి ఈ చిత్రాన్ని వీక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీ, పప్పీ, రంగు అనిల్, నాగ మురళి, శ్రీకాంత్ మాస్టర్, బాల శేఖర్, ప్రశాంత్ గౌడ్, డిజైనర్ జక్కని శేఖర్ తో పాటు సినిమా యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com